ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. H. 543

ఉదయం ★★★ Telephones : 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా.నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 13 :: సంచిక 116 | విజయవాడ, అక్టోబరు 27, 1972 శుక్రవారం | 8 పేజీలు :: 18 పైసలు Inclusive of Excise Duty

122580

అపూర్వమైన నక్షత్ర రాశి

వనవెనా, అక్టోబరు 26— అంతరంగా వేగంగా ప్రయాణంచేసే వస్తువు లేదన్న వైజ్ఞానిక శాస్త్ర సూత్రాన్ని దుర్బలపరిచే కొత్త నక్షత్ర రాశి కనుగొన్న మిషిగన్ ఇన్కమ్ బగోళ శాస్త్రజ్ఞుల సమావేశంలో వెల్లడైంది. ఏళ్ళాంతరాళంలో కనిపించిన ఏచిత్ర వస్తువులన రెండు క్వాజర్లతో తే నక్షత్ర రాశి సంబంధం వున్నదని, క్వాజ్లమంచే అమితమైన మొత్తాలలో రేడియో తరంగాలు ప్రసారంచేస్తున్నాయి. అవి సెకనుకు 97,000 కిలోమీటర్లకంటె అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయి. లౌకిక శాస్త్రవేత్తలు ఇంత వేగంగల వస్తువులు లేవని ఇప్పటివరకు విశ్వసిస్తున్నారు. అమెరికన్ బగోళ శాస్త్రవేత్త డాక్టర్ కెనత్ కెల్లెర్మన్ మొన్న తా అపూర్వ పరిశోధన గురించి వెల్లడించారు.

శ్రీ వై. బి. చవాన్‌తో విడివిడిగా ఆంధ్ర, తెలంగాణా మంత్రుల చర్చలు

చిన్న ఉద్యోగాలను ప్రత్యేకించి, రాష్ట్రస్థాయిలో వాటికి 2:1 నిష్పత్తి వుంచాలని కాకాని ప్రభృతుల సూచన

జంట నగరాలలోని విద్యార్థుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 26—

ముల్కీ నిబంధనలను యథాతథంగా అమలు పరచాలని కోరుతూ జంటనగరాలలోని కళాశాలల, జూనియర్ కాలేజీల విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు.

వివిధ కళాశాల విద్యార్థి నాయకులు శ్రీ వి. పుల్లారెడ్డి నాయకత్వంలో విన్న పిలుపు ఇచ్చిన ఫలితంగా నేడు విద్యార్థులు తరగతులను బహిష్కరించారు.

విద్యార్థులు నేడు మామూలుగా తరగతులకు హాజరయి ఒక గంట తరువాత తరగతులను బహిష్కరించి ఎవరి దోవన వారు తమదారిన వెళ్ళారు

హైదరాబాద్, సికింద్రాబాద్ పాత బస్తీలలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ముందు జాగ్రత్త చర్యగా అన్ని విద్యా సంస్థలవద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలియజేశారు.

పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు చురుకుగా నగరం నలుమూలలా పర్యవేక్షణ చేస్తున్నట్టు పోలీస్ ఉన్నతాధికారి వెల్లడించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలలో విద్యార్థులు పూర్తిగా తరగతులను బహిష్కరించారు. జూనియర్ కళాశాలలలో 50 శాతం విద్యార్థులుమాత్రమే తరగతులను బహిష్కరించినట్టు పోలీస్ వర్గాలవారు పేర్కొన్నారు.

ఉన్నత పాఠశాలలు మామూలుగా పని చేస్తున్నా, కొన్ని పాఠశాలలలో మాత్రం విద్యార్థులు తరగతులను బహిష్కరించారు.

విద్యావ్యక్తి వాదికంలో వీరైన సంతాపాలు చేయాలని దేశంలోని రైల్వే సిబ్బందికి మంత్రి శ్రీ టి.ఎ పాండే విజ్ఞప్తిచేసినట్టు మద్రాసు వార్త.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఒక్కటే పరిష్కారమార్గమని ప్రజాసమితి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 26—

ముల్కీ నిబంధనలు చట్టసమ్మతమేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితి గురించి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ రెండవ రోజున నేడు కూడా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతం ప్రతినిధులతో చర్చలు కొనసాగించారు.

శ్రీ చవాన్‌తో నేడు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన మంత్రులు విడి విడిగా చర్చలు జరిపారు.

శ్రీయుతులు కె. ప్రభాకరరెడ్డి, టి. అంజయ్య, ఎం. ఆర్. శ్యామారావులు ఒక గ్రూప్‌గాను, శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ కె. భీమారావులు ఒక గ్రూప్‌గాను కేంద్ర మంత్రిని కలుసుకున్నారు.

ఆ తర్వాత ఆంధ్ర ప్రాంతానికి చెందిన అయిదుగురు మంత్రులు - శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ పి. జనారెడ్డి, శ్రీ మూర్తిరాజు, శ్రీ సాగి మార్యనారాయణరాజు, శ్రీమతి జయప్రదగార్లు శ్రీ చవాన్‌తో చర్చలు జరిపారు.

అయితే తెలంగాణా మంత్రులు తాము ఆ ప్రాంతం ప్రజలకే ప్రత్యేకించాలని, రాజధానిలో రాష్ట్రస్థాయి ఉద్యోగాలు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారికి 2:1 నిష్పత్తిలో కొనసాగాలని కోరినట్టు తెలుస్తున్నది. శ్రీ చవాన్‌తో చెప్పిన అంశాలను పత్రికల వారికి వెల్లడించడానికి నిరాకరించారు.

శ్రీ చవాన్‌ను కలుసుకొన్న ఆంధ్ర మంత్రులు తెలంగాణాలోని చిన్నఉద్యోగాలు

శ్రీ కాకాని సూచన

అనంతరం ముల్కీ నిబంధనల అమలు సమస్య వుండరాదని, అయితే, అందరికి న్యాయం జరిగేటట్టు చూడాలని శ్రీ కాకాని వెంకటరత్నం చెప్పినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రలో విద్యార్థుల నిరవధిక సమ్మె

విజయవాడ, ఏలూరు, గుంటూరు, కర్నూలు, తుని, నర్సాపురం, కాళహస్తి, గుడివాడ పట్టణాలలో

విజయవాడ, అక్టోబరు 26—

ముల్కీ రూల్స్‌ను వ్యతిరేకిస్తూ ఆంధ్ర ప్రాంతంలోని కళాశాలల విద్యార్థులు నేడు నిరవధిక సమ్మె ప్రారంభించారు. విజయవాడ, గుంటూరు, ఏలూరు, గుడివాడ, కర్నూలు, శ్రీకాళహస్తి, తుని పట్టణాలలో విద్యార్థుల సమ్మె కొనసాగుతున్నది.

ముల్కీ నిబంధనల అమలుకు వ్యతిరేకంగా పట్టణంలోని సుమారు 13 వేల మంది కళాశాల విద్యార్థులు, హైస్కూలు విద్యార్థులు నేడుఇక్కడ సమ్మెచేశారు.

1956 సంవత్సరంలో జరిగిన పెద్దమనుష్యుల ఒప్పందాన్ని రు. వ. తప్పకుండా అమలుజరపాలని, రాష్ట్ర సమైక్యత, విద్యార్థుల సమైక్యత వర్ధిల్లాలని నినాదాలుచేస్తూ, పట్టణంలోని కె. టి. ఎస్, కళాశాల, ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల, హుంటిసోరీ కళాశాల, అభ్యుదయ కళాశాల, బి. టి.బి., శాతవాహన కళాశాల విద్యార్థులు వారి వారి కళాశాలల నుంచి బయలుదేరి పురవీధులగుండా ఊరేగుతూ పెరేడ్‌గ్రౌండ్సుకు చేరుకున్నారు.

ఊరేగింపులో హుంటిసోరీ స్కూలు, కొత్తపేట గాంధీనగరం ఎస్. కె. పి. వి. హిందూ హైస్కూలు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు హైస్కూలు, పొట్టి శ్రీరాములు, తేలప్రోలు రాజా హైస్కూళ్లు, సి. వి. ఆర్. మునిసిపల్ హైస్కూలు, వాణీ నికేతన్, తదితర ట్యుటోరియల్ కళాశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

కళాశాలల విద్యార్థి నాయకులు శ్రీ వి. టి ఎం. ప్రసాద్, శ్రీ మోహన్‌కుమార్, శ్రీ కె. ప్రసాదరావు పట్టణ స్టీరింగ్ కమిటీ, ఎడ్వయిజరీ కమిటీ సభ్యులు శ్రీ ఎస్. శివరామప్రసాద్ ప్రభృతులు మాట్లాడుతూ పెద్దమనుష్యుల ఒప్పందం అమలుజరిగే వరకు సమ్మెను కొనసాగించడానికి నిశ్చయించామని తెలియచేశారు.

మేరీస్ వైలా కళాశాల విద్యార్థినులు కూడా తరగతులకు హాజరుకానట్టు తెలిసింది.

సమ్మె ప్రశాంతంగా జరిగింది పోలీసులు కూడా గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు.

సంయుక్త కార్యాచరణ సమితి ప్రకటన

విజయవాడ, అక్టోబరు 26— ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల విద్యార్థులు తీసుకున్న నిర్ణయాన్ని బలపరుస్తూ విజయవాడలోని కళాశాలల విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సమితి ఒక ప్రకటనచేసింది.

నేటినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించనున్నదని పట్టణ విద్యార్థులకు సంయుక్త కార్యాచరణ సమితి విజ్ఞప్తి చేసింది.

1956 సంవత్సరపు పెద్దమనుష్యుల ఒప్పందాన్ని రు. వ. తప్పకుండా అమలు జరపాలని. ముల్కీ నిబంధనల ద్వారా ముల్కీలు కానివారికి అన్యాయం జరుగకుండా వుండేటట్టు చూడాలని పట్టణ కాలేజి విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని కోరింది.

ముల్కీలు కానివారికి ఎలాంటి అన్యాయం జరిగినా వారికి న్యాయం చేకూర్చేంతవరకు విద్యార్థులు ఆందోళన కొనసాగించడం జరుగుతుందని ప్రకటనలో ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడానికి కొనసాగే ఆందోళనలో పాల్గొనడానికి విజయవాడ విద్యార్థులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటనలో స్పష్టం చేయబడింది.

విజయవాడ పట్టణ కళాశాలల విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సమితి నిరుద్యోగులు చేసిన ఈ ప్రకటనపై ఈ క్రింది విద్యార్థి ప్రతినిధులు సంతకాలు చేశారు.

శ్రీయుతులు ఎస్. ఎస్. ఆర్. మోహన్ కుమార్, సి. నరసింహారావు (ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. గవర్నమెంట్ కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్ష కార్యదర్శులు. వి. టి. ఎం. ప్రసాద్, టి. రంగంరావు (అంధ్రలయోలా

(మిగతా 3 వ పేజీలో)



"ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఒక్కటే పరిష్కార మార్గం"

తెలంగాణా ప్రజాసమితి తరపున శ్రీ వి. సత్యనారాయణరెడ్డి నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం శ్రీ చవాన్‌ను కలుసుకొని, ఈ సమస్యకు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఒక్కటే పరిష్కార మార్గమని చెప్పారు.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీమతి కె. ఈశ్వరీబాయి, శ్రీ ఈ. వి. పద్మనాభం ప్రభృతులు వున్నారు.

లోకసభ సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శాసనసభ్యులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీమతి విజయలక్ష్మీగార్లు శ్రీ చవాన్‌తో చర్చలు జరిపారు.

ఈ సమస్యను రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకొనకుండా చూడాలని, అందరికి న్యాయం చేకూర్చాలని వారు కోరారు. ఈ సమస్యను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పరిష్కరించగలరన్న అశాభావాన్ని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ వ్యక్తంచేశారు.

గుంటూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ జి. వి. ఆంజనేయశర్మగార్లు శ్రీ చవాన్‌ను కలుసుకొని, చిన్న ఉద్యోగాలు తెలంగాణా ప్రాంతం ప్రజలకు ప్రత్యేకిస్తూ, రాష్ట్ర స్థాయి ఉద్యోగాలను ఆంధ్ర, తెలంగాణా ప్రజలకు 2:1 నిష్పత్తిలో ఇవ్వాలని సూచించారు.

"రాజధానిని స్వేచ్ఛా మండలంగా ప్రకటించాలి"

కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ వసంత నాగేశ్వరరావు, శ్రీ పి. పరమేశ్వరరావు, శ్రీ ఘంటా కృష్ణమూర్తి గార్లు కేంద్ర మంత్రిని కలుసుకుని, ముల్కీ నిబంధనల అమలుకు వీలు లేకుండా రాజధాని నగరాన్ని స్వేచ్ఛామండలంగా ప్రకటించాలని కోరారు.

ముల్కీ నిబంధనలను మొత్తంగా అమలుజరపడం ఆంధ్రప్రదేశ్ సమగ్రతకు హానికరమని, తెలంగాణావారికి ఇచ్చిన రక్షణలు 1974 కు మించి కొనసాగించరాదని కూడా వారు కోరారు.

ఏమైనప్పటికి, ఈ సమస్యను ప్రధాని ఒక పరిష్కారం కనుగొనగలరన్న విశ్వాసాన్ని వారు వ్యక్తంచేశారు.

దారుణ పరిణామాలు

ముల్కీ నిబంధనలను అమలుజరిపితే దారుణ పరిణామాలు ఏర్పడగలవని శాసనసభ్యుడు శ్రీ కటారి సత్యనారాయణ పేర్కొన్నారు. 1956 పెద్దమనుషుల ఒప్పందం ప్రాతిపదికగా ప్రస్తుతం వున్న పరిస్థితి కొనసాగాలని ఆయన కోరారు.

ఆంధ్రులకు తగిన న్యాయం జరగకపోతే, రాజధానితోసహా తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడలేకపోతే దారుణ పరిణామాలు సంభవించగలవని ఆయన అన్నారు.

"రాష్ట్రంలో మెజారిటీ ప్రజలకు ఈ కనీస

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ ఇస్రాయిల్ ఢిల్లీ యాత్ర

వచ్చే వారం ప్రారంభంలో ప్రధానితో చర్చలకై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26— ముల్కీ నిబంధనలపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా రాష్ట్రంలో తల్లెత్తిన పరిస్థితి గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు జరిపే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మహ్మద్ ఇస్రాయిల్ వచ్చే వారం ప్రారంభంలో ఢిల్లీ వెళుతున్నారు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తరువాత శ్రీ ఇస్రాయిల్, ముల్కీ సమస్యపై చర్చించుటకు పి. సి. సి. జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా వుండగలరు.

త్వరపడండి

ఇంకా పది రోజులు మాత్రమే !

9-10-72 నుండి మీవద్ద ఎన్నో రకముల వస్త్రములు రూ॥కి 10 పైసల నుండి 50 పైసల వరకు తగ్గించి ఇస్తున్న పంగతి మా ఖాతాదారులకు తెలిసినదే. ఈ తగ్గింపు ధరలు దీపావళి వరకు మాత్రమే ఇవ్వబడును కనుక ఈ అవకాశాన్ని ఇంతవరకు వినియోగించుకొనని వారు త్వరగా మా షాపుకు విచ్చేసి మీకు నచ్చిన వస్త్రాలు ఎంచుకోండి.

చీరలకు సరిపోవు బ్యూటింగ్ డాతెట్లు కూడా తగ్గింపు ధరలలో లభించును.

ఎటు జడ్ కట్‌పీసెస్ స్టోర్సు,
J. D. హస్పిటల్ రోడ్డు — విజయవాడ-2.

"కాపు-ఫాబిక్స్"

చేనేత వస్త్రాల అమ్మకంపై
ప్రభుత్వమువారి 10% డిస్కౌంటు
ది 27-10-72 నుండి 8-11-72 వరకు
10 రోజులు మాత్రమే
(అక్టోబరు 29, నవంబరు 1 మరియు 5 తేదీలు మినహా)

మా అన్ని విక్రయశాలల్లోనూ, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములలోను ఈ డిస్కౌంటు రిటైల్ మరియు హోల్‌సేల్ అమ్మకములపై యివ్వబడును.

(సం) జి. సూర్యం
బిజినెస్ మేనేజరు
ఆంధ్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్,
విజయవాడ-3

అపురూప అర్థ చిత్రము
విచిత్రబంధం
తప్పక చూడండి
అభిమానులకు
రచన D.మధుసూదనరావు B.A. నిర్మాత-దర్శకత్వం ఆదుర్తి సుబ్బారావు



క్షణికావేశంలో
ఆమె చేసిన
బలిపీఠం
అతని
క్షణికోద్రేకానికి
కారణం అయింది!
ఆకస్మికమైన
సంఘటనే
ఆ యిద్దరికీ
విచిత్రబంధం
అయింది!!
అనేకోత్సవ చిత్రమిది

1972 అక్టోబర్ 27 శుక్రవారం
శ్రీ పరీధావినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ షష్ఠి
షష్ఠి: రా॥ 12–03 అర్ధ: పా॥ 6–59
వర్జ్యం: లేదు

1972 అక్టోబర్ 28 శనివారం
శ్రీ పరీధావినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ సప్తమి
సప్తమి: రా॥ 10–38 పుష్కరం: సా॥ 6–07
వర్జ్యం: ఉ॥ 6–33 నుంచి 8–05 వరకు
.. రా॥ 2–04 నుంచి 3–38 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

దేశంలో విద్యుచ్ఛక్తి కొరత

రెండు రాష్ట్రాలు—మధ్యప్రదేశ్, కేరళ—

మనహా మొత్తం దేశమే ఈనాడు విద్యుచ్ఛక్తి కొరతను అనుభవిస్తున్నది. దురదృష్టవశాత్తు, ఇప్పటిలో ఈ కొరత తీరేట్టు కూడా కనిపించడం లేదు.

పైన పేర్కొన్న రెండు రాష్ట్రాలు తప్ప మిగిలినవన్నీ విద్యుచ్ఛక్తి వాడకంలో కోత అమలుచేస్తున్నాయి. ఇందువల్ల పరిశ్రమలు కుంటుపడుతున్నాయి. వ్యవసాయం కుంటుపడుతున్నది. పౌరులు కూడా పెక్కు విధాలుగా ఇబ్బందులకు లోనౌతున్నారు.

మన పంచవర్ష ప్రణాళికలలో మొదటి నుంచి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఇవ్వవలసిన ప్రాధాన్యం ఇవ్వలేదని కేంద్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెబుతున్నారు. దీనికి తోడు ఏ ఒక్క పంచవర్ష ప్రణాళిక కూడా ఇప్పటివరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించిన పాపానపోలేదు.

ముఖ్యమైన పొరపాటు బహుశా ఇది కావచ్చు: మన విద్యుచ్ఛక్తి అవసరాలు ఏడాదికి నూటికి పది వంతులకు మించి పెరగవని అంచనా వేయగా, అవి ఏడాదికి ఇరవై వంతుల చొప్పున పెరుగుతున్నాయి. విద్యుచ్ఛక్తి అవసరం ఈ విధంగా పెరగడం శుభసూచకమే. విద్యుచ్ఛక్తికి గిరాకీ ఎంతగా పెరుగుతుంటే అంతగా మనం పారిశ్రామికంగా, ఇతర విధాలుగా అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్టు భావించాలి.

అయినప్పుడు, అవసరాలను తక్కువ అంచనా వేసి కొరతను సృష్టించడం తగనిపని. ఈనాడు ఏ దేశంలోనైనా విద్యుచ్ఛక్తి మొత్తం ఆర్థిక జీవితానికే ఆధారభూతంగా వుంటున్నది. దానికి అధిక ప్రాధాన్య మివ్వకతప్పదు.

మన నాల్గవ ప్రణాళికనే తీసుకుంటే, దానిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యం 2 కోట్ల 30 లక్షల కిలోవాట్లుగా నిర్ణయించారు. కాని, యథార్థంగా ఉత్పత్తి కానున్నది 2 కోట్ల కిలోవాట్లకు మించదని ఇప్పుడు చెబుతున్నారు. అంటే నిర్దేశించిన లక్ష్యం కంటె 30 లక్షల కిలోవాట్లు తక్కువగా విద్యుత్తు లభిస్తుంది. నిజానికి, కొరత ఇంతకంటె హెచ్చుగానే వుండబోతున్నది.

ఈ దశాబ్దాంతానికి అయిదు కోట్ల 20 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కావలసి వస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే, అయిదవ ప్రణాళిక లక్ష్యాన్ని మాత్రం నాలుగు కోట్ల కిలోవాట్లకే పరిమితం చేస్తున్నారు. అందువల్ల ఈ దశాబ్దాంతానికి విద్యుచ్ఛక్తి కొరత నాలా హెచ్చుగా వుండబోతున్నదనే అనుకోవాలి.

ఇప్పటి మన విద్యుచ్ఛక్తి కొరతను అనావృష్టివల్ల జలవిద్యుత్ ఉత్పత్తి, అనేక సాంకేతిక సమస్యలవల్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడం కారణమైనా, కొత్త విద్యుత్కేంద్రాల నిర్మాణం ఆలస్యం కావడం మరింత ప్రబల కారణంగా కనిపిస్తున్నది. ఉదాహరణకు, నాల్గవ ప్రణాళికాంతానికి ముగియవలసిన 18 విద్యుత్కేంద్రాల నిర్మాణం ఆ విధంగా పూర్తి కాబోవడం లేదు. అందువల్ల కొత్త కేంద్రాల నిర్మాణాన్ని జాప్యం జరగకుండా పూర్తి చేయడానికి మన ప్రభుత్వాలు అగ్ర ప్రాధాన్యమివ్వవలసి వుంటుంది.

వివిధ రాష్ట్రాలలో విద్యుత్ "జిహాన్ని" ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, తగు చర్యలను నిర్దేశించడానికి కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధర్ అధ్యక్షతన, మరి కొందరు మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. నిర్మాణంలో వున్న వివిధ విద్యుత్కేంద్రాలను త్వరగా పూర్తిచేయడానికి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో, సరఫరాలో ప్రస్తుతపు లోపాలను తొలగించడానికి ఈ కమిటీ శ్రద్ధ వహించడం అత్యవసరం.

వియత్నాంలో శాంతిసాధన

ఒడంబడికపై సంతకాలు జరిగినట్టు వెల్లడి

పారిస్, అక్టోబర్ 26— దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వం విదేశాంగ మంత్రి శ్రీమతి గుయెన్ థీవిన్ నేడిక్కడ మాట్లాడుతూ, వియత్నాంలో శాంతిని పునరించే ఒప్పందంపై సంతకాలు జరిగినట్టు వెల్లడించారు.

అమోదించిన తేదీలోగా ఈ ఒప్పందాన్ని అమెరికా గౌరవించవలసి వుందని ఆమె ప్రకటించారు.

ఢిల్లీలో అమెరికా కొత్త రాయబారి

పత్రికలలో వచ్చిన వార్తలపై వాషింగ్టన్ ఖండన

వాషింగ్టన్, అక్టోబరు 26— ఇండియాలో అమెరికా రాయబారిగా కరోల్ లైట్ నియమితులు కావడానికి సి. ఐ. ఎ. యత్నిస్తున్నట్టు కొన్ని భారతీయ పత్రికలలో వచ్చిన వార్తలు "పూర్తిగా కట్టుకథ" అని విదేశాంగ శాఖ వర్ణించింది.

శ్రీమతి లైట్ ప్రస్తుతం నేపాల్‌లో అమెరికా రాయబారిగా వుంటున్నారు. ఆమె ప్రస్తుతం దక్షిణ వియత్నాంలోవున్న అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ సతీమణి.

కెన్నెత్ కీటింగ్ తర్వాత శ్రీమతి లైట్ ఢిల్లీలో రాయబారిగా నియమితులు కాగలరని వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి విదేశాంగ శాఖ ప్రతినిధి చార్లెస్ బ్రే నిరాకరించారు.

ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ప్రతి రోజు పోరాటం

సమితి ప్రధాన కార్యదర్శి కర్టు వాల్డీమ్ వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 26— ఐక్యరాజ్యసమితి వెలకొన్నతర్వాత ప్రపంచంలో ఒక్కరోజుకూడా శాంతియుతంగా గడవలేదని సమితి ప్రధానకార్యదర్శి కర్టువాల్డీమ్ చెప్పాడు.

జనరల్ అసెంబ్లీ భవనంలో న్యూజెర్సీ సంగీత బృందంవారు సంగీతకచ్చేరి జరిపిన సందర్భంలో విరామసమయంలో ప్రసంగిస్తూ 27 ఏళ్ళ క్రితం మొట్టమొదటి సారిగా ప్రపంచ దేశాలన్నీ శాంతిఒప్పందంపై సంతకాలు చేశాయని, అప్పటినుంచి ఈనాటి వరకు ప్రపంచంలో ఏదో ఒక ప్రదేశంలో ప్రతిరోజు యుద్ధం జరుగుతూనే వున్నదని ఆయన అన్నాడు.

అందువల్ల వృద్ధులు మానవ ప్రవృత్తి ఎన్నడు మారదని చెబుతారని ఆయన పేర్కొన్నాడు.

అయితే, ఈ 27 సంవత్సరాలు మరొక ప్రపంచ యుద్ధం లేకుండా గడచిపోయిన విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకొనాలని కూడా కర్టువాల్డీమ్ చెప్పాడు.

ప్రెసిడెంట్ భుట్టోకు వాల్డీమ్ సందేశం

రావల్పిండి, అక్టోబర్ 26 — బంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ సంబంధాల విషయమై సమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ విన్న ప్రెసిడెంట్ భుట్టోకు వ్యక్తిగతంగా ఒక సందేశం పంపారు.

ఇది ఇలా వుండగా పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, దౌత్య గుర్తింపు విషయాలలో గత పది నెలలుగా ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోవచ్చునని అనుకుంటున్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి రాజధాని కాబూల్ విన్నఉదయం పాకిస్తాన్ వచ్చారు. అయన లాహోర్‌లో ప్రెసిడెంట్ భుట్టోకు వాల్డీమ్ సందేశాన్ని అందజేసినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్, బంగ్లాదేశ్ సీనియర్ అధికారులు వాషింగ్టన్‌లో సర్చలు జరుపుతున్నారని, ప్రెసిడెంట్ భుట్టో ప్రధాని ముజిబుర్ రహమాన్‌లను పంత్య చిరరమైన పథకాన్ని రూపొందించడానికి యత్నిస్తున్నారని అభిజ్ఞ వర్గాలంటాయి చెబుతున్నారు.

ఖమ్మంజిల్లాలో కరవు బాధితుల కడగండ్లు

(బుధవారం సంచిక తరువాయి)

క్రతువు పనులకు ముందు యిచ్చిన 106 లక్షల రూపాయలలో 59 లక్షల రూపాయలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ త్రవ్వకానికి కేటాయించారు. ఈ పని చల్ల ఇంచా రెండేండ్ల తర్వాత ఖమ్మం జిల్లా భూములకు ఏమైనా ప్రయోజనం కలుగుతుంది. ఈ మధ్య మరొక 75 లక్షల రూపాయలు యివ్వడంతో కరవు పనులు కొనసాగుతున్నవి.

ఖమ్మంజూరు అయిన మొత్తం 494 కరవు పనులలో కొన్నిటిని చేపట్టేందుకు అప్పుడే 22 లక్షల రూపాయలు వర్కింగ్ వర్కుకొఱకు, పంచాయతీ బోర్డు సంస్థలకు యిచ్చివేశారు. మరికొంత ధనం మేము వర్షపాత జరుపుతున్నప్పుడు యిచ్చివేశారు.

గొట్టపుబావుల కోసం కేటాయించిన పది లక్షల రూపాయలలో రెండు లక్షలు అగ్రో-ఇండస్ట్రీ కార్పొరేషన్ అధికారులకు యిచ్చి, జిల్లా మొత్తం మీద మొదట ఎని గొట్టపు బావులు త్రవ్వమని కోరడం జరిగింది.

పశుగ్రాసం కోసం కేటాయించిన పది లక్షల రూపాయలలో అప్పుడే ఆరున్నరలక్షల రూపాయలు పదమూడు వేల మందికి తక్కా ఏ ఋణాలుగా మంజూరుచేశారు.

తలకు 50 రూపాయలు దొరుకుతున్న తక్కావీ ఋణాన్ని నూటికి 75 నుంచి 80 మంది హరిజనులు, గిరిజనులకు ఇచ్చామని బూర్గంపాడు తహసీల్దారు శ్రీ కె. జాను, ఇల్లెందు తహసీల్దారు శ్రీ భుజంగరావు, పాల్వంచ తహసీల్దారు శ్రీ సదానందరెడ్డి మాకు తెలుపగా, ఈ ఋణం బాకట్ల డబ్బు అంతా కేవలం గిరిజనులు, హరిజనులు, వెనుకబడిన తరగతులవారికి మాత్రమే తమ సమితిలో ఇవ్వడం జరిగినట్టు మధిర శాసన సభ్యురాలు శ్రీమతి వెంకటరామమ్మ అన్నారు.

ప్రతి దరఖాస్తుదారు తనకు దొరికే 50 రూపాయలలోనే లంచాలకు పది, పదిహేను రూపాయలు ఖర్చుచేయవలసి వస్తున్నదని మాకు అనేకమంది చెప్పారు. పండితాపురం గ్రామంలో మేము కలిసిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బోడెపూడి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. నాగేశ్వరరావు ఈ విషయం ధృవపరచారు.

ఈ నెల 14వ తేదీన పాల్వంచ తాలూకాలో 5674 మందికి, ఇల్లెందులో 4751 మందికి, సుమారు ఇదే సంఖ్యలలో ఇతర అయిదు తాలూకాలలోను తక్షణ ఋణాల పంపకం జరిగింది. తక్షణ ఋణం యాభై రూపాయలకోసం సుదూర ప్రాంతంనుంచి వచ్చి రోజుల తరబడి తహసీల్దారు కార్యాలయాలు చుట్టూ తిరిగే జనాన్ని చూస్తే పరిస్థితి ఎంత దయనీయంగా ఉన్నదో దోత్కతకమవుతుంది.

తన కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులను నాలుగురోజులు అక్కడి పుంచుకొనడం యిష్టంలేక రెండు రోజులు రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని బూర్గంపాడు తహసీల్దారు శ్రీ జాన్ తక్కావీ ఋణాలు స్వయంగా పంచిన ఉదంతం మాకు ఆశ్చర్యాన్ని కలుగజేసింది.

జిల్లా కలెక్టర్ శ్రీ జిలానీ, తదితర అధికారులు మాకు వివరించినట్టే కరవుపనులు జిల్లాలోని అన్ని తాలూకాలలో అన్ని ప్రాంతాలలో పంపకం జరుగుతున్నవి. ఈపనులు ప్రధానంగా చెరువుల మరమ్మతు చిన్న చిన్న ఆనకట్టలవంటి వాటి నిర్మాణం, రోడ్ల నిర్మాణం, రోడ్ల బాగుసేతకు సంబంధించి వున్నవి.

రోజంతా కుటుంబ సభ్యులు అందరు కలిసి పని చేసినా, తమకు పొట్టబండే కూలి దొరకడంలేదని భద్రాచలానికి 30 మైళ్ళదూరాన లక్ష్మీపురం సమీపాన పట్టి పనిచేస్తున్న హరిజన కూలీలు మాతో చెప్పారు. అక్కడ్డె మరొకరు తాము చేసిన పని కొలతలు పూర్తికాక డబ్బు చెల్లింపు జరగలేదని అన్నారు. అక్కడికి పది పదిహేను మైళ్ళ దూరం వెళ్ళి కిలో రూపాయి నలభై పైసలు పెట్టి సూకలు తెచ్చుకొనవలసివస్తున్నదని వారు అన్నారు.

కూలీలో కొంత భాగం ఆహారధాన్యాల రూపంలోను, మరి కొంత భాగం పైకం చెల్లించే ఏర్పాటు చేయగలదని మా వెంట వచ్చిన యువ సబ్ కలెక్టర్ శ్రీ రామచంద్రన్ సమ్మల్ కూలీలకు వాగ్దానంచేశారు. ఏ కనీస సౌకర్యం లేని అడవి మార్గాలలో ఎటు వెళ్ళాలన్నా పాతిక ముప్పయి పైళ్ళయినా వెళ్ళవలసి రావడంతో కూలీలు సహజంగా ఇబ్బంది పడుతున్నారని సబ్ కలెక్టర్ గ్రహించారు.

కూలీలకు ఇచ్చే పైకంలో కొంత భాగానికి గ్రామం ఇచ్చే ప్రసక్తి మేము ఖమ్మం జిల్లా కలెక్టర్ వద్ద తెచ్చినప్పుడు ఆయన పైఖరి తర్కానికి సరిహాయిగా, విరుద్ధంగా వున్నది.

"మాకు వున్న యంత్రాంగం ఏమిటీ మేము ఎలా ఆహారధాన్యాలు మారుమూల ప్రాంతాలకు అందించగలుగుతాము? వాటికి అంగబలం, రవాణాకు అవసరమైన వాహనాలు మాకు ఎక్కడ వున్నాయి?" అని కలెక్టర్ ప్రశ్నించారు.

చౌకధరల దుకాణాలవారు, వాటిని నిర్వహించే

"ఆంధ్రజ్యోతి"
హైదరాబాద్ ప్రతినిధి

గ్రామ సర్పంచ్‌లుకూడా సుదూర ప్రాంతాలనుంచి బియ్యం, పంచదార మొదలైనవి తీసుకొనిపోవడంలో వున్న ఇబ్బందులు చెప్పుకొచ్చారు. ఇప్పుడు వుడ్ కార్పొరేషన్‌వారి గోదాములు ఖమ్మంలో మాత్రమే వున్నాయి. మరొక గోదాము కొత్తగూడెం పట్టణంలో నెలకొల్పించే ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.

పందలమైళ్ళ దూరం నుంచి తిండిగింజలు తీసుకు వెళ్ళడంలో ఖర్చులు చాలా అధికం అవుతున్నందున, ఆ ఖర్చు దరలో సర్దుబాటు చేసుకొనే అవకాశం లేకపోవడంవల్ల కొందరు తాము తీసుకున్న ఆహారధాన్యాలను దుకాణాలకు తరలించకుండా పట్టణప్రాంతంలోనే అమ్ముకొనిపోతున్నారు.

ఈ విషయం కలెక్టరుకు ప్రస్తావించినప్పుడు ఆరితో నీతి నిజాయితీ లోపిస్తే సరిదిద్దడం ఎలా? అని మాకు ఎదురు ప్రశ్న చేశారు.

ఎరువులు, మేలురకం జొన్న విత్తనాల విషయంలో కూడా కొందరు ప్రభుత్వాన్ని పోగా మోసం చేస్తున్నారు. వీరికి సంఘ విద్రోహులైన కొందరు వ్యాపారులు సహాయపడుతున్నారు.

విత్తనాలు, ఎరువులు మంజూరు చేయించుకొని రైతు వ్యాపారి వద్ద అవి పుచ్చుకొని వెడితే ఆ తర్వాత ఆ వ్యాపారి ప్రభుత్వం నుంచి డబ్బు వసూలు చేసుకుంటాడు.

కొందరు రైతులు తమకు ఎరువు, విత్తనాలు మంజూరైనా కొగలం తీసుకువెళ్ళి వ్యాపారస్తులకి యిచ్చి అతని వద్ద నడకు తీసుకవెళ్లే బదులు అసలు దరకంటె వడి. ఇరవై రూపాయలు తక్కువ ఉద్దేశ్యే తీసుకవెళ్ళి ఇతర అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇలాంటి మోసం మధిర ప్రాంతంలో ఎక్కువగా జరుగుతున్నది. ఈ విషయం మాజీ శాసనసభ్యుడు శ్రీ దుగ్గినేని వెంకయ్య కూడా మాతో చెప్పారు.

ఈ మోసం జరుగుతున్న మేలురకం జొన్న రాయి ఎంట పిశాల ప్రదేశాలలో పండించే ప్రయత్నాలు ఉధృతంగానే జరుగుతున్నాయి.

ఒక్క బూర్గంపాడు సమితి ప్రాంతంలోనే 40 చేల ఎకరాలలో ఈ మేలురకం జొన్న వేస్తున్నామని సమితి బి. డి. ఓ. శ్రీ బి. వి. ఎల్. నరసింహారావు వివరించారు.

కొత్తగూడెం, భద్రాచలం డివిజన్‌లు గిరిజన ప్రాంతాలుగా ప్రకటించబడడం వల్ల ఋణ సౌకర్యం పూర్తిగా లేకుండా పోయినదని సమితి అధ్యక్షుడు శ్రీ జక్కం శీతారామయ్య పేర్కొన్నారు.

ఉదాహరణకు ఇల్లెందు తాలూకాలో అనేక గ్రామాలలో గిరిజనులు ఒక్కరుకూడా లేనప్పటికీ ఆ ప్రాంతాల రైతులు తమ భూమిని ఇతరులకు అమ్మేందుకు లేక తాకట్టు పెట్టేందుకు చట్ట ప్రకారం అనుమతి లేకపోవడంవల్ల ఋణం దొరకడం లేదు.

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన ఆర్థిక సంస్థ కొనగోలు అమ్మకం కేంద్రాలు గిరిజనులకు సంబంధించినంతవరకు ప్రభుత్వాన్ని ఎంతో అడుకుంటున్నాయి.

ఇల్లెందులో మేము కలుసుకున్న గిరిజన కార్పొరేషన్ మేనేజర్ రెడ్డి, శ్రీమూడిమళ్ళ గిరిజన పంచాయతీ బి. డి. ఓ శ్రీ కోటయ్య తెలియచేసిన ఈ వోట్టా అనక్తిదాయకంగా వున్నది.

గిరిజనులనుంచి విస్తరి ఆకులు, జిగురుతో ఎన్నో ఆటవీ వుత్పత్తులను కొని ఇతరప్రాంతాలలో నష్టం లేకుండా అమ్మడం జరుగుతున్నది. ఒక్కొక్కరు ఈ రకంగా ఆకులు, జిగురు అమ్మి రోజుకు రెండువున్నర, మూడు రూపాయలు సంపాదించుకొంటున్నారు.

గత మాసంకంటె నాలుగు రెట్లు అధికంగా ఈ నెలలో జిల్లాకు ఈబియ్యం మంజూరు కావడంవల్ల సెప్టెంబర్ నెలకంటె ఈ నెల పరిస్థితి బాగానే వున్నది.

అయితే, రూపాయికి కిలో ఇచ్చే ఈ బియ్యం తక్కువ ఆదాయవర్గంవారికి ఉద్దేశించినా, అందరు వాటికొరకే ఎగబడడంతో ప్రభుత్వానికి పరిస్థితి తట్టుకొనడం కష్టంగా వుంది.

కొందరు ప్రభుత్వాధికారులలో ముఖ్యంగా ఒక రిద్దరు డిప్యూటీ కలెక్టర్లలో లంచగొండి స్వభావం అధికంగా వున్నదనే ఆరోపణలు మాకు కొన్ని సందర్భాలలో చేశారు. అందువల్ల చౌకధర మరక బియ్యంలో కూడా కొంతభాగం ఒక డిప్యూటీ కలెక్టరు ఇళ్లవద్దనే నల్లబజారుకు పోతున్నదని వారు అంటున్నారు.

జిల్లాలో నిరంతరం తమ సమయంలో అధిక భాగం ప్రజా రాజకీయాలకు, స్వంతపనులకు ఉపయోగిస్తున్న కొందరు బాధ్యతగల ప్రజా ప్రతినిధులు తమ దృష్టిని కొంతభాగమైనా ప్రజాసమస్యలపై కేంద్రీకరించవలిగితే, అధికారులు ఇంకొంచెం చొరవ తీసుకొని ముందుచూపుతో, దీక్షతో పని చేయగలిగితే, పరిస్థితి అంతజనకంగా వుండే అవకాశాలు వున్నాయని ప్రజలు భావిస్తున్నారు.

హైదరాబాదులో చవాన్ చర్చల కొనసాగింపు

(1 వ పేజీ తరువాయి)

న్యాయం చేకూరని పక్షంలో రాష్ట్ర సమగ్రత గురించి పదేపదే మాట్లాడడం అర్థరహితం" అని శ్రీ కటారి స్పష్టంచేశారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి

ఇది చాలా సున్నితమైన సమస్య అని, ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ సమగ్రతను, సమైక్యతను దృష్టిలో వుంచుకొని పరిష్కరించాలని మాజీ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి కోరారు.

ఈ సమస్యవల్ల రాష్ట్ర స్థాయిలో సరిగా వ్యవహరించి వుంటే రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితి ఏర్పడి వుండేది కాదని అయన చెప్పారు.

"ముఖ్యమంత్రి ప్రకటనలే కారణం"

ఈ సమస్యపై ముఖ్యమంత్రి చేసిన కొన్ని ప్రకటనలు వివాదాన్ని సృష్టించినవని శ్రీ విజయభాస్కరరెడ్డి ఆరోపించారు.

తహసీల్దార్ స్థాయి ఉద్యోగులవరకు తెలంగాణా ప్రాంతంవారికి రిజర్వుచేయడం ద్వారా 1956 పెద్దమనుషుల ఒప్పందం ప్రాతిపదికగా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలని అయన సూచించారు.

తెలంగాణా మిగులు నిధులపై భద్రత కమిటీ నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించినప్పటికి, ఆంధ్ర ప్రాంతంవారికి ఇబ్బందికరంగా కొన్ని అంశాలను సరసింహారావు ప్రభుత్వం మార్చినదని శ్రీ విజయభాస్కరరెడ్డి పిర్యాదుచేస్తూ, దీనికి అనుమతించరాదని వాదించారు.

తెలంగాణా ప్రాంతం ప్రజల రక్షణకు ఇచ్చిన హామీలకు సాధ్యమైనంత త్వరలో స్పష్టత చెప్పాలని కూడా అయన అన్నారు.

తెలంగాణా ఉద్యోగులకు ప్రాంతీయ సంఘం పుట్టుగానే, ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులు తమ సాధకబాధకాలను తెలియజేయడానికి ఒక సంస్థ వుండాలని కూడా మాజీ మంత్రి సూచించారు.

"ముల్కీ నిబంధనలను రద్దు చేయాలి"

ముల్కీ నిబంధనలు రాష్ట్ర సమగ్రతను భంగకరం కాబట్టి వాటిని రద్దు చేయాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ చవాన్‌కు సూచించారు.

ఈ నిబంధనలు అమలులో వున్నప్పుడు ఆంధ్రప్రాంతం ప్రజలు ఆంధ్రప్రదేశ్ తమదిగా భావించడంలేదని, అందువల్ల వాటిని రద్దుచేయాలని వారు కోరారు.

విద్యా సౌకర్యాల విషయంలో ఆంధ్ర, తెలంగాణా వివక్షత కూడదని, అందరికీ సమాన అవకాశాలు వుండాలని వారు కోరారు.

మాజీ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు, మాజీ శాసన సభ్యుడు శ్రీ వి. వి. కృష్ణంరాజు బహదూర్, ఆ జిల్లాలకు చెందిన పదిహేనుమంది కాంగ్రెసు శాసన సభ్యులు ఈ ప్రతినిధి వర్గంలో వున్నారు. శ్రీమతి భాను తిలకం, శ్రీమతి కనుమాదేవి ప్రభృతులు కూడా ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

శ్రీకాకుళం జిల్లా

శ్రీకాకుళం జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. రామగోపాలరావు, శాసన సభ్యులు శ్రీ చవాన్‌ను కలుసుకొని కేంద్రం ఉభయ ప్రాంతాలవారికి న్యాయం కలిగించి, రాష్ట్ర సమగ్రతను పరిరక్షించాలని తెలంగాణా ఉద్యోగులకు ప్రాంతీయ సంఘం పుట్టుగానే, ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులు తమ సాధకబాధకాలను తెలియజేయడానికి ఒక సంస్థ వుండాలని కూడా మాజీ మంత్రి సూచించారు.

ఈ నిబంధనలు అమలులో వున్నప్పుడు ఆంధ్రప్రాంతం ప్రజలు ఆంధ్రప్రదేశ్ తమదిగా భావించడంలేదని, అందువల్ల వాటిని రద్దుచేయాలని వారు కోరారు.

విద్యా సౌకర్యాల విషయంలో ఆంధ్ర, తెలంగాణా వివక్షత కూడదని, అందరికీ సమాన అవకాశాలు వుండాలని వారు కోరారు.

మాజీ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు, మాజీ శాసన సభ్యుడు శ్రీ వి. వి. కృష్ణంరాజు బహదూర్, ఆ జిల్లాలకు చెందిన పదిహేనుమంది కాంగ్రెసు శాసన సభ్యులు ఈ ప్రతినిధి వర్గంలో వున్నారు. శ్రీమతి భాను తిలకం, శ్రీమతి కనుమాదేవి ప్రభృతులు కూడా ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

శ్రీకాకుళం జిల్లా

శ్రీకాకుళం జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. రామగోపాలరావు, శాసన సభ్యులు శ్రీ చవాన్‌ను కలుసుకొని కేంద్రం ఉభయ ప్రాంతాలవారికి న్యాయం కలిగించి, రాష్ట్ర సమగ్రతను పరిరక్షించాలని కోరారు.

రాష్ట్ర సమగ్రతకు భంగం కలగకుండా చూడాలని, వేర్పాటు ప్రసక్తి వుండరాదని, ముల్కీ నిబంధనల అమలుకు ఉభయ ప్రాంతాల వారికి న్యాయం కలిగే విధంగా ఒక పద్ధతిని రూపొందించి వర్తింపజేయాలని వారు సూచించారు.

ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వానికి విడిచిపెట్టాలని, కేంద్రం అందరికీ న్యాయం చేకూర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రాంతం ప్రజలు కొంత ఓర్పు వహించాలని, ఉభయప్రాంతాల వారికి న్యాయం చేకూరే విధంగా పరిష్కారాన్ని కనుగొనవలసి వున్నదని వారికి శ్రీ చవాన్ చెప్పినట్టు తెలుస్తున్నది.

కాసనసభలో ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ చీకటి పరశురామ నాయుడు శ్రీ చవాన్‌కు విడిగా ఒక మెమొరాండం సమర్పించారు.

తాము సమైక్య రాష్ట్రాన్ని బలపరిస్తున్నామని, సమగ్ర రాష్ట్రం పరిధిలోనే ఒక పరిష్కారాన్ని కనుగొనాలని ప్రజలు సభ్యులు ఆ పిట్టాపన పత్రంలో కోరారు.

ముల్కీ నిబంధనలను సవరించాలని, ఈ నిబంధనలకు 1974 వరకు కాల పరిమితి విధించాలని ఈ నిబంధనలనుంచి రాజధానిని మినహాయించాలని, రాష్ట్ర స్థాయి సర్వీసులకు కూడా ఈ నిబంధనలను వర్తింపచేయరాదని వారు కోరారు.

రాయలసీమ

ముల్కీ నిబంధనలు అవరణయోగ్యాలు కావని, అందువల్ల "తెలంగాణా సమస్య"కు పార్లమెంటు రాజ్యాంగంలోని (18) వ కింద ఒక కాసనం చేయడంద్వారా దీనికి ఒక రాజకీయ పరిష్కారాన్ని రూపొందించాలని రాయలసీమ అభివృద్ధి బోర్డు కార్యాలక అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య నాయకత్వాన శ్రీ చవాన్‌ను కలుసుకొన్న కర్నూలు జిల్లా కాంగ్రెసు కాసనసభ్యులు కోరారు.

ప్రస్తుతరాష్ట్ర రాజకీయ వ్యవస్థలో ప్రతి విషయంలోను తెలంగాణాకే ప్రాముఖ్యం లభిస్తున్న దంటూ, వెనుకబడిన, కరువు ప్రాంతమైన రాయలసీమ తీవ్రంగా నష్టపడింది. పారిశ్రామిక అభివృద్ధి అంతా కూడా హైదరాబాద్, విశాఖపట్నాలలోనే కేంద్రీకృతం కావడం వల్ల రాయలసీమ ప్రజలకు ఉద్యోగావకాశాలు లభించడం లేదని మరొక వారు శ్రీ చవాన్‌కు సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డును కూడా తెలంగాణా ప్రాంతీయ సంఘంతో సమానహోదా ఇవ్వాలని, ప్లానింగు కాసనాన్ని చేసే బృందాలు ఈ అంశాన్ని కూడా పరిశీలించాలని, కొత్తా జిల్లా వెనుకబడిన ప్రాంతాలకు కూడా ఈ సూత్రాలను వర్తింపచేయాలని వారు కోరారు.

ముల్కీ నిబంధనలను సవరించాలని, ఈ నిబంధనలకు 1974 వరకు కాల పరిమితి విధించాలని ఈ నిబంధనలనుంచి రాజధానిని మినహాయించాలని, రాష్ట్ర స్థాయి సర్వీసులకు కూడా ఈ నిబంధనలను వర్తింపచేయరాదని వారు కోరారు.

రాయలసీమ

ముల్కీ నిబంధనలు అవరణయోగ్యాలు కావని, అందువల్ల "తెలంగాణా సమస్య"కు పార్లమెంటు రాజ్యాంగంలోని (18) వ కింద ఒక కాసనం చేయడంద్వారా దీనికి ఒక రాజకీయ పరిష్కారాన్ని రూపొందించాలని రాయలసీమ అభివృద్ధి బోర్డు కార్యాలక అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య నాయకత్వాన శ్రీ చవాన్‌ను కలుసుకొన్న కర్నూలు జిల్లా కాంగ్రెసు కాసనసభ్యులు కోరారు.

ప్రస్తుతరాష్ట్ర రాజకీయ వ్యవస్థలో ప్రతి విషయంలోను తెలంగాణాకే ప్రాముఖ్యం లభిస్తున్న దంటూ, వెనుకబడిన, కరువు ప్రాంతమైన రాయలసీమ తీవ్రంగా నష్టపడింది. పారిశ్రామిక అభివృద్ధి అంతా కూడా హైదరాబాద్, విశాఖపట్నాలలోనే కేంద్రీకృతం కావడం వల్ల రాయలసీమ ప్రజలకు ఉద్యోగావకాశాలు లభించడం లేదని మరొక వారు శ్రీ చవాన్‌కు సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డును కూడా తెలంగాణా ప్రాంతీయ సంఘంతో సమానహోదా ఇవ్వాలని, ప్లానింగు కాసనాన్ని చేసే బృందాలు ఈ అంశాన్ని కూడా పరిశీలించాలని, కొత్తా జిల్లా వెనుకబడిన ప్రాంతాలకు కూడా ఈ సూత్రాలను వర్తింపచేయాలని వారు కోరారు.

కేరళ అసెంబ్లీలో అక్టోబర్ 25 వ తేదిన రెవిన్యూ మంత్రి శ్రీ జేబీకాస్ మాట్లాడుతూ, నవంబర్ ఒకటవ తేదీనుంచి మార్కిస్టులు ప్రారంభించదలచిన

"తీవ్ర ధోరణులు విసర్జించండి"

శ్రీ వై. బి. చవాన్ విజ్ఞప్తి

ముల్కీ వివాదంపై స్థూలాభిప్రాయం సేకరణకు కృషిచేస్తున్నట్టు కేంద్రమంత్రి ప్రకటన

వివిధవర్గాలతో చర్చలగురించి ప్రధానికి వివరించగలననివెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 26—

ముల్కీ నిబంధనల గురించి సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఉత్పన్నమైన వివాదం సందర్భంగా "తీవ్ర ధోరణులు విసర్జించవలసిన"దని తనతో ఈ రోజు చర్చలు జరిపినవారందరికీ విజ్ఞప్తి చేసినట్టు కేంద్రమంత్రి శ్రీ వై.బి. చవాన్ తొమ్మిది గంటల సంభాషణల అనంతరం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదో ఒక రకమైన స్థూలాభిప్రాయం రూపొందించేందుకు తాను కృషి చేస్తున్నానని ఆయన వెల్లడించారు.

ఈ మేరకు తాను అన్నివర్గాల ప్రజలను కలుసుకుంటున్నానని శ్రీ చవాన్ తెలిపారు.

తీవ్ర ధోరణులవల్ల ఎవనికీ ప్రయోజనం వుండబోదని, అందువల్ల వాటిని విసర్జించవలసిందిగా తన సు కలుసుకున్నవారికి విజ్ఞప్తి చేశానని ఆయన అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల సంక్షేమంవల్ల ప్రధాని ఇందిరా గాంధి ఎంతో ఆసక్తితో వున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్రతను, సమైక్యతను విచ్ఛిన్నం చేసే ఎట్టి ఆందోళన ప్రారంభించడానికి ఎవరూ ప్రయత్నించవలదని చవాన్ విజ్ఞప్తి చేశారు.

"శ్రీమతి గాంధి నాయకత్వంలో మనం కలిసివుంటాం"లని ఆయన అన్నారు.

తాను ఇక్కడ జరిపిన చర్చల గురించి ఢిల్లీ వెళ్ళగానే వివరంగా ప్రధానికి వివరించగలనని ఆయన పేర్కొన్నారు.

తన మణిపూర్ పర్యటనలో మోరిరంగ్‌వద్ద నేతాజీ సుభాస్‌చంద్రబోసు కాంస్య విగ్రహాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆవిష్కరించారు. నేతాజీ నాయకత్వాన ఆజాద్‌హింద్‌ఫౌజ్ మణిపూర్ విమోచనచేసిన తర్వాత మోరిరంగ్‌లోనే తొలిసారిగా భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది

మంత్రి శ్రీ భాట్టం కారుకు ప్రమాదం

శాసనమండలి సభ్యులు శ్రీ రాఘవాచారికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 26— నిన్న జరిగిన కారు ప్రమాదంలో కుడిచేయి విరుగగా శాసనమండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు.

విద్యా శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తితో పాటు, మహబూబ్‌నగర్‌లో సమావేశంలో పాల్గొని తిరిగి వస్తుండగా వారు ప్రయాణం చేస్తున్న కారు ఎదురుగా వస్తున్న మరో వాహనంతో ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. అయితే మంత్రి శ్రీ భాట్టం గాయాలు తగిలకుండా తప్పించుకున్నారు.

తర్వాత శ్రీ రాఘవాచారిని వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

తొలుత శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వనపర్తిలో "ఉపాధ్యాయుల గృహనిర్మాణ సంఘ"ను స్థాపన చేశారు. ఆ సందర్భంగా జరిగిన సభకు శ్రీ వి. పి. రాఘవాచారి అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తాను చేయవలసినంత కృషిని చేయగలనని, ఉపాధ్యాయులు విద్యాప్రమాణాన్ని అభివృద్ధి చేయడానికి కృషిచేయాలని మంత్రి శ్రీ భాట్టం విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయ సంఘం వనపర్తి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు బాలస్వామి, సోమసుందర్, యూనియన్ రజతోత్సవాల సందర్భంగా ఈ సభను ఏర్పాటు చేశారు.

గ్రామాధికారుల సమ్మెకు పరిష్కారం

ముఖ్యమంత్రికి 14 మంది శాసన సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 26— ఆంధ్ర ప్రాంతంలో ఈ నెల అయిదవ తేదీనుంచి నిరవధిక సమ్మె ప్రారంభించిన గ్రామాధికారుల సమస్యను సామరస్యంతో పరిష్కరించడానికి జోక్యం కలగచేసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ 14 మంది శాసన సభ్యులు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

తమ డిమాండ్లు తీర్చమనేందుకు దరఖాస్తులను తిరిగివ్వడాలు నిలిపేందుకు గ్రామాధికారుల సహాయాన్ని పొందే గ్రామీణ ప్రజలముఖ్యంగా రైతులు ఎంతో ఇబ్బందికి గురవుతున్నారని వారు పేర్కొన్నారు.

గ్రామాధికారులు సమ్మె ప్రారంభించినప్పటి నుంచి జనన మరణాలు నమోదు కావడంలేదని కూడా వారు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి అందజేసిన విజ్ఞాపన పత్రంలో శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, ఎం తులసీదాస్, లోకనాథం, పి. రంగనాథం, టి. లక్ష్మీ నాయుడు, సి హెచ్. నరికూమానాయుడు, సి వి.కె కృష్ణారావు జె. ముత్యాలు, శ్రీయుతులు పి రుక్మిణమ్మ, బి. పరోజనమ్మ వున్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ సభ్యుల సంఖ్య హెచ్చింపు

గవర్నర్‌చే ఆర్డినెన్స్ జారీ

హైదరాబాద్, అక్టోబరు 26— 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం సవరణకోసం ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నిన్న ఒక ఆర్డినెన్సు జారీచేశారు.

కార్పొరేషన్ సభ్యుల సంఖ్యను 94 నుంచి వందకు పెంచడానికి ఈ ఆర్డినెన్సు వుద్దేశింపబడింది.

ఆదంమాలిక్ ఇండియా పర్యటన

ఈ యేడు సాధ్యం కాదట

జకర్తా, అక్టోబర్ 26—భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ గత సంవత్సరం ఇక్కడ పర్యటించినందుకు బదులు తాను ఇండియా పర్యటన జరపడం ఈ సంవత్సరం సాధ్యంకాదని ఇండోనీషియా విదేశాంగ మంత్రి ఆదంమాలిక్ నిన్న వెల్లడించారు.

ఇండియా రాయబారి మీనన్‌తో చర్చలు జరిపిన తరువాత విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం తనకు తీరిక లేదని బహుశా వచ్చే సంవత్సరం జనవరిలో ఇండియా వెడతానని ఆయన అన్నారు.

మంగోలియా రాయబారి

న్యూఢిల్లీ, అక్టోబరు 26— ఇండియాలో మంగోలియా రాయబారిగా నియమితులైన శ్రీ బుయాండేర్ పద్మనాబ్ నిన్న రాష్ట్రపతి భవన్‌లో శ్రీ వి. వి. గిరికి తన నియామక పత్రాలను సమర్పించారు.

శ్రీ చవాన్ సమావేశం

ముల్కీ నిబంధనల అమలు

తెలంగాణా కాంగ్రెసు లెజిస్లేటర్లలో విభేదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 26—

శ్రీ చవాన్‌ను నేటిఉదయం కలుసుకున్న తెలంగాణా కాంగ్రెసు లెజిస్లేటర్లు ముల్కీ నిబంధనల అమలు సమస్యపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు నాయకత్వాన ప్రాంతీయ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు, మాజీ మంత్రి శ్రీ పుచ్చా లక్ష్మారెడ్డి, శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి, శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, మరి 20 మంది సభ్యుల ప్రతినిధివర్గం శ్రీ చవాన్‌ను కలుసుకొన్నారు.

తెలంగాణా కాంగ్రెసు లెజిస్లేటర్లలో ఒక వర్గం ముల్కీ నిబంధనలను మొత్తంగా అమలుజరపాలని కోరగా, మరొక వర్గం ముల్కీ నిబంధనలను రాష్ట్ర సమగ్రతను దృష్టిలో వుంచుకొని అమలు జరపాలని కోరుతూ, అన్ని వర్గాలవారికి న్యాయం చేకూరే విధంగా ఏదైనా ఏర్పాటు చేయవచ్చునని సూచించారు.

శ్రీ చవాన్‌ను కలుసుకొన్న తర్వాత శ్రీ రాజమల్లు పత్రికల వారిని కలుసుకున్నప్పుడు కూడా తెలంగాణా కాంగ్రెసు వాదులలో భిన్నాభిప్రాయం వ్యక్తమైనది.

తాము శ్రీ చవాన్‌తో చెప్పిన అంశాలను శ్రీ రాజమల్లు పత్రికలవారికి వివరిస్తుండగా ఆయన చెప్పినది పరికాదని శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి అన్నారు.

అప్పుడు వారిరువురిమధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఆ తర్వాత పత్రికా ప్రకటన విడుదలచేయడం మంచిదని వారు భావించారు.

శ్రీ రాజమల్లు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

"శ్రీ రాజమల్లు నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి వర్గంనేడు శ్రీ చవాన్‌ను కలుసుకొ నిముల్కీ నిబంధనలు అమలుపై అభిప్రాయాలను వక్తంచేశారు శ్రీ చవాన్‌తో చర్చల సందర్భంలో ముల్కీ నిబంధనల అమలును దీర్ఘకాలానికి అమలులో ప్రాంతీయ కమిటీకి సంబంధం వుండాలని కోరడం జరిగింది.

శ్రీ చవాన్ ముందు సభ్యులు వ్యక్తం చేసిన భిన్నాభిప్రాయాలను గురించి ఈ పత్రికా ప్రకటనలో పేర్కొనలేదు.

నల్గురు తెలంగాణా మంత్రుల భేటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 26— ముల్కీ నిబంధనల సమస్యపై కేంద్ర మంత్రి శ్రీ చవాన్‌తో నల్గురు తెలంగాణా మంత్రులు నేడు చర్చించారు. ఆ వివరాలను వెల్లడి చేయడానికి వారు విరాకరించారు. అయితే, హైదరాబాద్ నగరాన్ని స్వేచ్ఛాపంజరంగా జరిగేటట్టు ప్రతిపాదనను తాను వ్యతిరేకిస్తున్నట్టు శ్రీ రాజారామ్ ప్రకటించారు.

ఆప్రతినిధివర్గంలో శ్రీయుతులురాజారామ్, ఎం. మాణిక్‌రావు, యు ఎస్ మోహన్, శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి వున్నారు.

పరిస్థితుల కారణంగా ఆంధ్ర అసోసియేషన్లను తెలంగాణాసుంచి ఖాళీ చేయడంలేదట్టి సమీక్షతకు అనుగుణంకాదని కూడా వారు స్పష్టంచేశారు.

తాము రాష్ట్ర సమైక్యతకు కట్టుబడి వుంటామని, ప్రధాని, ముఖ్యమంత్రి నాయకత్వంలో తమకు పూర్తి విశ్వాసంకలదని, మూడు ప్రాంతాలకు న్యాయం కలిగించే పరిష్కారాన్ని వారు తమగౌనగలరని భావిస్తున్నట్టు వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఒక మధ్యేమార్గాన్ని కనుగొనడానికి కేంద్రం కృషిచేస్తున్నదని, రాయలసీమ విషయమై తరువాత చర్చించుకోవచ్చునని ప్రతినిధివర్గానికి శ్రీ చవాన్ చెప్పినట్టు తెలిసింది.

ముల్కీ నిబంధనలను అందరికీ న్యాయం కల్గించే విధంగా వ్యాఖ్యానించుకోవలసి వుంటుని. విద్య.వైద్య సౌకర్యాలలో ఉభయ ప్రాంతాలవారికి సమానావకాశాలు వుండాలని తాము శ్రీ చవన్‌ను కోరినట్టు ఆ జిల్లా శాసనసభ్యుడు శ్రీ కె. రహమాన్‌ఖాన్ చెప్పారు.

విశాఖజిల్లా ప్రతినిధివర్గం

1956 నాటి పెద్దమనుషుల ఒప్పందానికి తాము కట్టుబడి వుంటామని విశాఖపట్టణం జిల్లా ప్రతినిధివర్గం శ్రీ చవాన్‌కు తెలియజేసింది.

ముల్కీ సమస్యకు ప్రధాని సూచించే పరిష్కారానికి తాము బద్ధులం కాలేమని కూడా వారు తెలియజేశారు.

ఏడుమంది శాసనసభ్యులు, ఇద్దరు శాసన మండలి సభ్యులు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

వైద్య, విద్యా సౌకర్యాల విషయాలలో ఉభయ ప్రాంతాలవారికి సమాన అవకాశాలు వుండాలని, సర్వీసులు ఇదివరకువలెనే 2:1 లో ఆంధ్ర, తెలంగాణాల ప్రాంతాల ఉద్యోగులు వుండాలని, ఈ నిబంధనల నుంచి రాజధానిని మినహాయించాలని కూడా వారు సూచించారు.

శ్రీ కె. వి. ఎస్. సత్యనారాయణ, పి సాంబశివరావు, డాక్టరు బి. కళావతి, ఎం. ఆర్. డీన్, జి. సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెసుకు కార్యదర్శి శ్రీ ఎ. అప్పారావు ప్రభృతులు ఈ ప్రతినిధివర్గంలోవున్నారు.

సుప్రీం కోర్టు తీర్పు అమలుపర్చాలని, రాష్ట్ర సమైక్యతకు కూడా భంగం వాటిల్లరాదని, వెనుకపడిన తరగతుల యువజన కాంగ్రెసు ప్రతినిధివర్గం శ్రీ చవాన్‌ను కోరింది.

శ్రీ పి. సుదర్శనరావు ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

"తీర్పును అమలు పర్చాలి"

సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు పర్చాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సభ్యులు శ్రీ చవాన్‌కు విజ్ఞప్తి చేశారు.

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శాసనసభ్యులు సభ్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావు ఒక విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ, 1956 లో కుదిరిన పెద్దమనుషుల ఒప్పందాన్ని 1974 వరకు అమలుపర్చాలని, ఆ తరువాత తెలంగాణా ప్రాంతీయ సంఘం కూడా రద్దయిపోవాలని సూచించారు.

సుప్రీం కోర్టు తీర్పువల్ల ఉత్పన్నమైన సమస్యను పరిష్కరించడానికి కేంద్రం వెంటనే ఒక ఆర్డినెన్స్‌ను జారీచేయాలని కూడా ఆయన కోరారు.

ఆంధ్ర ప్రాంతంలో విద్యార్థుల సమ్మె

(1 వ పేజి తరువాయి)

కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు) కె. ప్రసాదరావు సిహెచ్. కమలాకరరావు (కె. వి. ఎస్. కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు) వై. పి. రమణరావు, ఎం డానకిరామ్ (భారతహైస్కూల్ కాలేజి) డి. శివకుమార్ (బి. టి. బి.)

ఏలూరు

స్థానిక సి. ఆర్. ఆర్. కాలేజి, గవర్నమెంట్ జూనియర్ కాలేజి, ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు ముల్కీ రూల్స్‌కు వ్యతిరేకంగా నిన్నటి నుంచి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు.

ఏలూరులో నేడే హర్తాళ్

ఏలూరు, అక్టోబరు 26— పట్టణంలోని అన్ని విద్యాసంస్థలకు చెందిన సుమారు అయిదు వేల మంది నేడు నినాదాలుచేస్తూ పుర వీధులలో పెద్దఎత్తున ఊరేగింపు జరిపారు.

సర్ సి. ఆర్. రెడ్డి కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు పట్టణంలోని ప్రధానమైన అన్ని వీధులలో నుంచి కొనసాగింది.

విద్యార్థి నాయకుడు శ్రీ మల్లికార్జునరావు విద్యార్థులకు విజ్ఞప్తిచేస్తూ ఆసిపాసులకు నష్టం కలిగించవలదని, ఉద్యమాన్ని ప్రశాంతంగా నిర్వహించవలసినదిగా కోరారు.

ఊరేగింపులో సర్. సి.వి. ఆర్, కాలేజి, జూనియర్ కాలేజి, బి. టి. బి. థియోసాఫికల్ హైస్కూలు, ఇతర విద్యాసంస్థలు. సెయింట్ థెరిస్సా కాలేజి, హైస్కూలుకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సా కాలేజి, హైస్కూలు విద్యార్థుల నేటినుంచి నిరవధికంగా సమ్మె చేయడానికి నిర్ణయించారు. అయితే మేనేజుమెంటువారు వచ్చే నెల అరవ తేదీ వరకు హైస్కూలుకు సెలవుప్రకటించారు.

పట్టణంలోని అన్ని విద్యార్థి సంఘాల వారి విజ్ఞప్తిమేరకు 27వ తేదీన సంపూర్ణ హర్తాళ్ చేయడానికి నిర్ణయించారు.

కర్నూలు

కర్నూలు, అక్టోబరు 26—స్థానిక కళాశాలలు, హైస్కూళ్ళ విద్యార్థులు ముల్కీ రూల్స్ గురించి సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పువల్ల నిరసన ప్రకటిస్తూ నేడు ఆందోళన ప్రారంభించారు.

కర్నూలు మహిళా కళాశాల, ఉస్మానియా గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి, తదితర కాలేజీల విద్యార్థుల ప్రతినిధులు నేడు ఇక్కడ సమావేశమై ఆమోదించిన తీర్మానంలో ముల్కీ నిబంధనల గురించి సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పువల్ల ఆంధ్ర ప్రాంతం విద్యార్థులలో భయాందోళనలు ఏర్పడినట్టు పేర్కొన్నారు.

ఇక్కడ సమ్మె ప్రారంభించిన వివిధ కళాశాలలు, హైస్కూళ్ళ విద్యార్థులు ముల్కీ రూల్సుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణ వీధులలో ఊరేగింపు జరిపారు.

గుంటూరులోని విద్యార్థులు నిన్నటినుంచి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు.

గుడివాడ

గుడివాడ, అక్టోబరు 26— కృష్ణాజిల్లా గుడివాడలోని గురజాడ ప్రభుత్వ హోమియోపతి కళాశాల విద్యార్థులు పెక్కు నినాదాలతో నేటి ఉదయం పురవీధులలో ఊరేగింపు జరిపారు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన మంత్రులు, శాసన సభ్యులు వెంటనే రాజీనామా చేయవలెనని వీరు కోరారు.

పట్టణంలోని అన్ని కళాశాలలు, హైస్కూళ్ళను వెంటన కొన్ని వేలమంది విద్యార్థిని విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు.

సర్వాపురం

సర్వాపురం, అక్టోబర్ 26—

సర్వాపురంలోని అన్ని కళాశాలలు, హైస్కూళ్ళను విద్యార్థులు తరగతులను బహిష్కరించారు.

ముల్కీ దాన్ దాన్, సి. వి. దాన్ దాన్ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు జరిపారు.

పాలోల్లులో కూడా విద్యార్థులు తరగతులను బహిష్కరించినట్టు తెలుస్తున్నది.

తునిలో

తునిలోని శ్రీ రాజావారి గవర్నమెంటు జూనియర్ కాలేజి ఇంటర్‌మీడియట్ విద్యార్థులు ముల్కీ రూల్స్ గురించి సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పువల్ల నిరసన ప్రకటిస్తూ నేడు విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

సాంకేతిక విద్యాసంస్థల సాంకేతిక ఉపాధ్యాయ సంఘ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు ఎస్. వెంకటాచారి, జి. ప్రభాకర్, వి. హరినారాయణ శర్మ వున్నారు.

రిఫరెండం జరపవలసిందిగా శ్రీ చవాన్‌కు విజ్ఞప్తి

పొన్నూరు, అక్టోబరు 26—ముల్కీ నిబంధనలను అమలుజరపడమా లేదా అన్న సమస్యపై కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతోటాటు, తెలుగు మాట్లాడే ప్రజలు ఒకే ప్రాంతంలో నివసించడమా లేక ఆంధ్ర, తెలంగాణా పేరులో రెండుగా విడిపోవడమా అన్న సమస్యపై "రిఫరెండం" (ప్రజాభిప్రాయ సేకరణ) జరగాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్థానిక శాఖకు చెందిన డాక్టరు చంద్రమౌళి నేడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు పంపిన టెలిగ్రామ్‌లో కోరారు.

గెజిటెడ్ ఆఫీసర్స్‌తో హైదరాబాద్‌లో పెద్ద ఊరేగింపు

హైదరాబాద్, అక్టోబర్ 26 — సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి ముల్కీ నిబంధనలు యథాతథంగా అమలుజరపాలనికోరుతూ తెలంగాణా ప్రాంతానికి చెందిన గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, నల్గొండ తరగతి ఉద్యోగులు ఈ సాయంత్రం ఊరేగింపు జరిపారు.

శాసనసభ భవనాలకు ఎదురుగావున్న సర్దార్ పటేల్ విగ్రహంనుంచి ప్రారంభమైన ఊరేగింపు నాంపల్లి, ఆబిడ్స్ మీదుగా ప్రధాన వీధులమీదుగా ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో చేరి సమావేశంగా ముగిసింది.

తెలంగాణా ఎన్.జి.ఓ. సంఘం అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి నాయకత్వంలో సుమారు అయిదు వేలమంది ఉద్యోగులు ఊరేగింపులో పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

స్థానిక జి. వి. హైస్కూలులోని 700 మంది విద్యార్థులు ముల్కీ రూల్స్ గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల నిరసన ప్రకటిస్తూ సమ్మె చేస్తున్నారు.

ఈ సందర్భంలో విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. జయరామయ్య చేసిన ప్రకటనలో ముల్కీ రూల్స్ సమస్య పరిష్కారమయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఎర్రావారిపాళెం జి. వి. హైస్కూలు విద్యార్థులుకూడా కడచిన మూడు రోజుల నుంచి సమ్మె చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

బాపట్ల

బాపట్ల, అక్టోబర్ 26—

నేడు మూడవ రోజునకూడా ఇక్కడ వ్యవసాయ కళాశాల, ఆర్ట్స్ కాలేజి విద్యార్థులు నాలుగు హైస్కూల్స్ విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు.

ముల్కీ నిబంధనలకు, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ విద్యార్థులు పెద్ద ఊరేగింపు జరిపారు.

ఆర్. టి. సి. బస్సులను నిలిపి పోస్టర్లు అంటించి నినాదాలు వ్రాసి వదిలిపెట్టారు.

పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

గత సాయంత్రం జరిగిన సభలో గుంటూరు జిల్లా ఎస్. జి. టి. టి. సంఘం అధ్యక్షులు శ్రీ ఒ. వి. రమణయ్య గుంటూరు తాలూకా సంఘం అధ్యక్షులు శ్రీ జకరయ్య జె. భాషా ప్రసంగించారు. ముల్కీ నిబంధనలపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఖరిని ఖండించారు.

వివిధ కాలేజీల విద్యార్థులు కూడా సమావేశంలో ప్రసంగించారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థులు గత సాయంత్రం సమావేశమై సమ్మె కొనసాగించాలని తీర్మానించారు.

నగరం విద్యార్థుల నిర్ణయం

నగరం, అక్టోబరు 26— ముల్కీ సమస్యను పరిష్కరించి అంధ్రులకు న్యాయం చేకూర్చే వరకు సమ్మెను కొనసాగించాలని స్థానిక ఎస్. వి. ఆర్. కాలేజి విద్యార్థులు నిర్ణయించారు.

అనంతపురం

అనంతపురం పట్టణంలో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రంతోసహా జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, సాంకేతిక విద్యా సంస్థలలో విద్యార్థులు ముల్కీ నిబంధనలను వ్యతిరేకిస్తూ నిన్న తరగతులను బహిష్కరించినట్టు పోలీస్ ప్రధాన కార్యాలయానికి ఈ రోజు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

విద్యార్థులు తరగతులను బహిష్కరించి, ముల్కీ నిబంధనలను వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ ఊరేగింపు జరిపారు.

హిందూపూర్ లోని ఎస్. బి. డి. కళాశాల విద్యార్థులు కూడా తరగతులను బహిష్కరించారు.

అనంతపురం జిల్లాలో సరిస్థితి ప్రశాంతంగా వున్నట్టు పర్యవసానంలో పేర్కొనబడింది.

సాంకేతిక విద్యాసంస్థల టీచర్ల మెమొరాండం

హైదరాబాద్, అక్టోబర్ 26— తెలంగాణా ప్రాంతంలోని సాంకేతిక విద్యాసంస్థలలోని సాంకేతిక ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు గత రెండురోజులలో ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావును సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం మదన్ మోహన్‌ను కలుసుకొని సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి ముల్కీ నిబంధనలను వెంటనే అమలుజరపాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రం అందచేశారు.

సాంకేతిక విద్యా సంస్థలలోని ఉద్యోగులకు ఇంతవరకు తీరని అన్యాయాలు జరిగినందున, ముల్కీ నిబంధనలను అమలు జరపవలసిన అవసరత వున్నదని వారు తమ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

తిరిగి కమాండర్ల చర్చలకు నిర్ణయం

కాశ్మీర్‌లో వాస్తవాధీనరేఖ గుర్తింపు సమస్యపై పాక్ ప్రతిపాదనకు శ్రీ మానెక్‌షా సమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—

జమ్మూ—కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ గుర్తింపు విషయమై ఇరు దేశాల సీనియర్ మిలిటరీ కమాండర్లు తిరిగి చర్చలు జరపాలన్న పాక్ ప్రతిపాదనకు భారత సైన్యాధిపతి జనరల్ మానెక్ షా ఆమోదం తెలిపారు.

అక్టోబరు 18 వ తేదీన జరిగిన ఆఖరి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు తుది రూపం ఇవ్వడంపై ప్రస్తుత సమావేశం దృష్టిని కేంద్రీకరించాలని జనరల్ మానెక్ షా పాక్ అధికారులకు నొక్కి చెప్పారు.

చర్చలు తిరిగి కొనసాగడానికి పాకిస్తాన్ చొరవ తీసుకోవాలన్న ఇండియా అధికార ప్రతినిధి ప్రకటనను అనుసరించి. చర్చల నిమిత్తం పాక్ సైన్యాధిపతి నుంచి ఇండియాకు నేడు ఒక వర్తమానం అందింది. నేడు జనరల్ మానెక్ షా పర్యటనకు వెళ్ళేముందు పాక్ సలహాలను ఆమోదిస్తున్నట్టు జవాబు పంపారు.

జనరల్ టిక్కా ఖాన్ నుంచి జవాబు అందిన వెంటనే సమావేశం తేదీకి నిర్ణయిస్తారు.

చర్చలు తిరిగి జరపాలన్న పాక్ సలహాను ప్రకటించిన పాక్ రేడియో ప్రకటన సమావేశం తేదీని గురించి వివరించలేదు.

రెండు దేశాల సైనిక ప్రధాన కార్యాలయాలు చర్చించిన సమ్మత సమావేశం తేదీ నిర్ణయిస్తారు.

ఒక తరంపాటు శాంతి ఎరుగని జాతి

వైగాన్, అక్టోబర్ 25—వియత్నాంలో యుద్ధ విరమణవల్ల ఇండో—చైనాలో శాంతి సాధ్యమయితే, ఒక తరం తరువాత శాంతిని అనుభవించడం ఇదే ప్రథమ పర్యాయం అవుతుందని డి. పి. ఎ. విలేకరి వ్రాస్తున్నారు.

40 సంవత్సరాలలోపు వారికి శాంతి అంటే ఏమిటో తెలియదు. అంతకంటె పెద్దవారికి కూడా శాంతియుత వాతావరణం అస్పష్టంగా మాత్రమే గుర్తు వుంది.

దేశంలో శాంతి సాధ్యమని వియత్నాంలోనివారు ఎవరూ ఊహించలేక పోతున్నారు.

ఈ సారి యుద్ధ విరమణ సాధ్యమని ఎవరితో అయినా అంటే వారు ఇక్కడి శాంతి మంచువంటిదని వ్యాఖ్యానిస్తారు.

వియత్నాం, లావోస్, కంబోడియాలో ఒక మొత్తం తరంపాటు శాంతి లేదు.

1961 నుంచి ఇంతవరకు వియత్నాంలో 25 లక్షలమంది యుద్ధానికి బలిఅయారు.

గత ఏడు సంవత్సరాల కాలంలో వియత్నాం యుద్ధానికి అమెరికా 30 వేలకోట్ల డాలర్లు వెచ్చించినట్టుఅంచనా.

ఏడుకాళ్ళతో వింత గొర్రెపిల్ల జననం

జగ్గయ్యపేట, అక్టోబరు 25 — ఇక్కడకు సమీపంలోని సీతారామపురం గ్రామంలో నిన్న ఏడు కాళ్ళగల వింత గొర్రెపిల్ల పుట్టింది.

అయిదుకాళ్ళుద్వారంగాను, నేలపై నిలిచేందుకు వీలుగాను, రెండు కాళ్ళు పొట్టకు ఇరువైపులా వ్రేళ్ళాడుతూ వున్నాయి. ప్రజలు ఈ వింతను తిలకించేందుకు వస్తున్నారు.

అర్థశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి

స్టాక్‌హోం, అక్టోబరు 25— ఆర్థిక శాస్త్రంలో 1972వ సంవత్సరపు నోబెల్ బహుమతి ఇద్దరికి సంయుక్తంగా బహూకరించారు.

అక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన జాన్‌హిక్స్, హార్వర్డు యూనివర్సిటీకి చెందిన కెన్నెత్ అరోకు లభించాయి.

ఆర్థిక శాస్త్రంలో అమెరికన్‌కు నోబెల్ బహుమతి లభించడం ఇది మూడవసారి.

హైదరాబాద్‌లో 11 మంది రిపబ్లికన్ వలంటీర్ల అరెస్టు

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రదర్శనలతో జరుపుతుండగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26— ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సెక్రటేరియట్ వద్ద ప్రదర్శనలు జరుపుతున్న 11 మంది రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలను పోలీసులు నిర్బంధించారు.

ధరలను అదుపుచేయలేని ప్రభుత్వం హరిజనులపై అత్యాచారాలను నివారించలేని ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరుతూ వీరు ప్లేకార్డులు ప్రదర్శించారు.

రోడ్డుమధ్య నిలబడి ప్రదర్శనలు జరపడంవల్ల కొన్ని నిమిషాలు ట్రాఫిక్ అంతరాయం కలిగింది.

రాజమండ్రిలో స్వాతంత్ర్య యోధుడు శ్రీ సుబ్బారావు మృతి

రాజమండ్రి, అక్టోబర్ 26— స్థానిక మునిసిపాలిటీ కౌన్సిలర్, మాజీ ఉపాధ్యక్షులు శ్రీ అకుల సుబ్బారావు నిన్న తమ 78వ ఏట ఇక్కడ మరణించారు. శ్రీ సుబ్బారావు ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు.

ఆయనకు భార్య, కుమారులు,

"మరపురాని తల్లి"లో కృష్ణ, వాణిశ్రీ

'ఆజన్మబ్రహ్మచారి' లో ఒక హాస్యసన్నివేశం

"సరిత్రాణాయసాధూనాం" అంటూ అజన్మబ్రహ్మచారి తిరుపదీత పడుపుతుండగా ముక్కుదాకా నాటుసారా పట్టించిన పదా పండం "రతీంద్రండి. రతీంద్రండి"అంటూ కాళ్ల మీదపడ్డారు. ఆ వాసన భరింపలేక మారుతీరావు ముక్కు పరిచేసుకుంటూ "త్రాగుడోతా? ఎవరు నువ్వు? ఎందుకు వచ్చావు? నా కాళ్ల మీదకు ఎందుకు పడ్డావు? లేచి" అన్నాడు.

"లేవను. నామేనకోడలు పీత. మీరాపం ప్రేమించుకున్నారు. వాళ్ల పెళ్ళికడ్డు తగిలితే నువిషి. ఇల్లు ఇల్లని ఏల ఈ లీల. నీగోల— ఇల్లు నీకెక్కడిది కొడకా"—

అంటూ రాగంతీస్తూ.

"ఇద్దరు పసివాళ్ళ ఉసుపోసుకొని నీ ఇల్లేం నిలబడుతుందో చూస్తాను. ఆ హనుమంతుడు నీకు తగినంత బుద్ధి చెబుతాడు. సీతాకల్యాణం జరపుతాడు." అంటుండగా రామం వచ్చాడు. అతడిని చూసి మారుతీరావు— "త్రాష్టుడు, ద్రష్టుడు, అయోగ్యుడు" ఒరే రామం! చూశావా! నీమీలంగా అశ్లీలమైన వాళ్ళందరి చేత మాటలు పడివలసినవస్తోంది. అంతకన్న నన్నుకుంపి. నువ్వు చచ్చిపోరా! తండ్రీ! అంజనేయా! నాకు వ్యతిరేకంగా జరిగే ఈ ఘోరాన్ని చూస్తూ నేను బ్రతుకలేను. నీదే భారం" అంటూ చేతులు తోడిందాడు మారుతీరావు.

ఈ సన్నివేశం రేఖా అండ్ ముక్తీ ఆర్ట్స్ వారి "ఆజన్మబ్రహ్మచారి" లోనిది. పద్మనాభం దర్శకత్వంలో తుడిపెడుగులు పంతరించుకుంటున్న ఈ చిత్రంలో—నాగేశ్వరరావు, పద్మనాభం, రామకృష్ణ, రాజబాబు, కె. వి. చలం, గీతాంజలి, లీలారాణి మొదలైన ప్రముఖ నటీనటులు పాల్గొన్నారు.

మాటలు: పాలగుమ్మి పద్మరాజు. అప్పలాచార్య. సంగీతం: కోదండపాణి. కెమెరా: కె. సత్యనారాయణ. నిర్మాత: బి. పుండ్రోత్తం, దర్శకత్వం: పద్మనాభం పిడుదల: ఆంధ్ర, పిక్చర్ లక్ష్మీఫిలింస్: సౌజన్యం: శ్రీ పద్మాపిక్చర్స్."

"రాంపూర్ కా లక్ష్మణ్"లో శత్రుఘ్న సిన్హా

మిమ్మల్ని దేవుడు కూడా క్షమించడు" అన్నాడు పరానందం.

"ఓహో! ఆ పిల్ల మేనమామవా? నా సంగతితెలిసే వచ్చావా" అన్నాడు గింజీకంగా మారుతీరావు.

"తెలుసు నీ పేరు మారుతీ వరప్రసాద స్వామి. పాతత్తు అంజనేయులవారి అవతారం మారుతి పీతారాములను కలిపాడే! ఈ మారుతి పీతను, రామాన్ని విడదీయడం న్యాయమా" అన్నాడు పరానందం.

"ఆ మారుతి సముద్రం దాటాడు! నువ్వు దాటనా!" అన్నాడు మారుతీరావు "ఇందు ద్రవ్యములు కొడితే మీరైనా దాటగలరా—" అంటూ సీసా తీశాడు పరానందం. "ఛీ!" అని చెవులు, ముక్కులు మూసుకున్నాడు మారుతీరావు.

ముక్కుపుటాలు బ్రద్దలవుతున్నాయి. నా

"మా యింటి వెలుగు"లో త్యాగరాజు, హేమలత, సత్యనారాయణ

"పెద్దకొడుకు"లో దసరా గేయం

కార్మికవీరుల కన్నుల విందే...
పర్వతజలాలికి పర్వతజలాలికి
జరీదు కట్టే చరాలు లేవోయ్...

అన్నారు శ్రీ శ్రీ. నిజమే. ఎండనక, వానవక, రేయనక, శ్రమించే శ్రామికులకు తగినంత ప్రతిఫలం ముట్టడం లేదు. కార్మిక, కర్షక సోదరులు శాంతి సౌఖ్యంతో తులతూగిన రోజు భారతదేశం మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రకాశిస్తుంది. ఆ విషయాన్ని శంకర్ దసరా పండుగ రోజున తన వారితో కలిసి—

ఈ నాడే దసరా పండుగ— అన్ని వృత్తుల శ్రామిక శక్తుల ఆయుధ పూజల పండుగ.

పొలిమేరలలో పాంచివున్న దుండగుల గుండెలు చీల్చే శక్తికి పూజ ఈ నాడే.

ఫ్యాక్టరీలలో యినుమును కాని పరిశ్రమలుగా తీర్చిదిద్దే సుత్తికి పూజ యీనాడే.

రాళ్ళను చీల్చి బీళ్ళను దున్ని రత్నాల వంట పండించి నాగలి పూజ ఈనాడే.

వందలాది ఎకరాలకు ఇకపై వారసు డొకడే వుండడులే,
నోట్లు బలంతో కులికేవారికి సూకలు కూడా పుట్టవులే
చెమట ఒడిసి పనిచేసేవాడే జరిపెత్తు కాని తిరుగనులే
దరిద్రమన్నది దేశంలో దరిదాపులో నిలవదులే

పరిణామము ఇక తప్పదులే—

చైతన్య పంథపైన విప్లవాలను ఊహించుకొని అదివ్య దినాన్ని మనసం చేసుకోండి. ఆ కార్మికులు కన్నకలలు నిజమయ్యేదెప్పుడు? శాంతి, సమత, సమభావం మనలో పెరిగేదెప్పుడు?

ఉదాత్తమైన ఎదిగాలంతో డాక్టర్ సి. నారాయణరెడ్డి కలంనుంచి వెలువడిన గేయాలను తక్కువి బాణీలతో పొదిగి సంగీత దర్శకుడు శ్రీ ఆదినారాయణరావు ప్రాణప్రతిష్ఠ చేయగా, శ్రీ కె. ఎస్. ప్రకాశరావు శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్ ప్రైజెస్ వారి "పెద్దకొడుకు" చిత్రంలో శోభన్‌బాబు బృందంపై రూపకల్పన చేశారు.

విడుదలకు సిద్ధమౌతున్న ఈ చిత్రంలో శోభన్‌బాబు, జగధూషణం, నాగయ్య, పి.కేశవుడు, కాంతమ, ఎస్. వరలక్ష్మి, జయ, రమణారెడ్డి మున్నగువారు నటిస్తున్నారు. రచన: సముద్రాల. పాటలు: డాక్టర్ సి. నారాయణరెడ్డి. సంగీతం: ఆదినారాయణరావు. కెమెరా: శ్రీ కాంత్ నిర్మాతలు: శ్రీకాంత్ సహకారం—శ్రీకాంత్ పిక్చర్, దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు. విడుదల: రాజశ్రీ.



హైదరాబాద్‌లో పాత్రికేయుల గోష్ఠిలో పాల్గొన్న ప్రసిద్ధ తమిళ హీరో శివాజీగణేశన్, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు. శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావులనుకూడా చిత్రంలో చూడవచ్చు

అసభ్య నృత్యాలు: శివాజీగణేశన్ విమర్శ

హైదరాబాద్, అక్టోబర్ 26. తమిళ నటుడు శ్రీ శివాజీ గణేశన్ మొన్న విజయదశమినాడు హైదరాబాద్ పాత్రికేయులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ అన్నారు.

అంజలీ పిక్చర్స్‌వారి 'భక్తతుకారాం' చిత్రంలో శివాజీపాత్ర ధరించడానికి నగరానికి వచ్చిన తమిళ హీరో శివాజీ దసరా వారంరోజులపాటు కులాసాగా గడిపారు. శివాజీ గణేశన్ ధరించినపాత్ర "వీరశివాజీ" పాత్రకాదు, భక్త శివాజీ పాత్ర. శ్రీ సారథి స్టూడియోస్‌లోని పాండురంగని దేవాలయం సెట్టులో ఆయన పాల్గొన్నారు.

పత్రికా రచయితల సంఘంవారి నిర్మాణంలో వున్న "దేశోద్ధారక భవనం"లో శ్రీ శివాజీ గణేశన్ పత్రికా రచయితల గోష్ఠిలో పాల్గొన్నారు. భవన నిర్మాణం పూర్తిచేయడానికి ఆర్థిక సహాయం చేయగలనని వాగ్దానం చేశారు

ఇష్టాగోష్ఠిలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

గోష్ఠిలో పత్రికా రచయితలు ఇంగ్లీషులో లనే కోరిక వున్నది.

ఈ విషయంపై రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ రామానరావును కలుసుకోగా, తగు ప్రోత్సాహం లభించలేదని శ్రీ హరనాథ్ ప్రెస్‌క్లబ్బులో ఒకరోజు పాత్రికేయ మిత్రులకు తెలియజేశారు.

—శ్రీ పి. దామోదరస్వామి

హైదరాబాద్ సినిమా లేఖ

వేసిన ప్రశ్నలకు శివాజీ గణేశన్ తడుక్కుని తెలుగులో సమాధానాలు చెప్పారు.

చిత్ర పరిక్రమకో న్యూసేవ్‌గా పరిగణించబడే "న్యూడ్ సేవ్" చిత్రాలమీద, టెలివిజన్ ప్రభావంమీద చర్చ జరిగింది.

తెలుగు చిత్రాలలో అర్ధనగ్న నృత్యాలు

తమిళ చిత్రాలకన్న తెలుగు చిత్రాలలో అర్ధనగ్న నృత్యాలు అధికంగా ప్రదర్శిస్తున్నారని. అది గర్హనీయమని శివాజీ గణేశన్ అన్నారు. దేశంలో చిత్రాలమీద టెలివిజన్ ప్రభావం వుందనని ఆయన అన్నారు. ఆ సమానం ఇంట్లో కూర్చొని టెలివిజన్ చూడడంకన్నా. కాస్త బయటికి వెళ్లి సినిమా చూడాలని ప్రతివారు అనుకుంటారని ఆయన అన్నారు.

రెండేళ్ళలో ఘంటసాల రిటైరుమెంట్

తెలుగు, తమిళ భాషలలో వేలాది పాటలు పాడి వంద చిత్రాలకుపైగా సంగీత రచన చేసిన మధుర గాయకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు రెండేళ్ళలో చలనచిత్ర రంగంనుంచి విరమిస్తారు.

గత 25 సంవత్సరాలుగా చిత్రరంగంలో వున్న శ్రీ ఘంటసాల ఇంతవరకు ఎనిమిది పాటలు పాడి. 110 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించి, లక్షలాది శ్రోతలకు వీనులవిందు కలిగించారు.

ఉపరానాడు పత్రికా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, హైదరాబాద్, గుంటూరు, తిరుపతి పట్టణాలలో త్వరలో నిర్వహించ దలచుకున్న సంగీత గుడుపం పథకాన్ని గురించి వివరించారు.

గత అయిదారు సంవత్సరాలుగా శ్రీ ఘంటసాల ఆరోగ్యం దెబ్బతిన్నది. ఇక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో రెండు నెలలకుపైగా చికిత్సపొంది ఆరోగ్యం కుదుటపడుతున్నది. ఆసుపత్రిలో వున్నప్పుడు స్వయంగా వ్రాసిన 'భక్తిగీతాల'ను రికార్డుచేయాలనే సంకల్పం వున్నట్టు శ్రీ ఘంటసాల తెలియజేశారు.

"మీరు మాకోసం—నా వింటు ఆరోగ్యంతో నిలవాలి" అని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు శుభాకాంక్షలు అందజేశారు.

సినీ నటుడు శ్రీహరనాథ్‌కు హైదరాబాద్ మకాం మార్చి, ఒక స్టుడియో కట్టుకొని గత సంవత్సరానికి మూడు చిత్రాలు నిర్మించాలని కోరికతో వున్నారు.

ఈ విషయంపై రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ రామానరావు కలుసుకోగా, తగు ప్రోత్సాహం లభించలేదని శ్రీ హరనాథ్ ప్రెస్‌క్లబ్బులో ఒకరోజు పాత్రికేయ మిత్రులకు తెలియజేశారు.

—శ్రీ పి. దామోదరస్వామి

తన్‌హాయ్

తన్‌హాయ్ అంటే ఏకాంతం. అదే జీవితానికి సుఖం ఇస్తుంది. రేఖ యౌవనంలో ఒక "తప్పు" ప్రమాదవశాత్తు చేసింది. ఆ తప్పుకు సమాధానిదే దార్శత. అందుకు బారిస్టరీ మదన్‌లాల్ భవనంలో దేవి చిత్రాన్ని చీదరగా, గివర్నెస్‌గా జీవితం గడుపుతుంది. అది జైలు సూపరింటెండెంట్ వేయించిన ఉద్యోగం. మదన్‌లాల్ కొడుకు రాకేష్ అమె యౌవన సౌందర్యాలను ఆశించాడు. ఆల్పర్టు దాదానహోయం బలహీనురాలు. ఆమె ప్రేమ సంపాదించాడుకాని ఉద్యోగం పోయి రేఖ రోడ్డుపాలు అయింది.

లాగడ జీవితానికి మచ్చ తెచ్చిన జగ్గు నీలా వెంటపడ్డాడు. ఆల్బర్ట్ ఆమెను కాపాడాడు. జగ్గు అనుచరులు ఆమె నెత్తుకుపోయారు. ఆల్బర్ట్, రాకేష్‌లు తిరిగి ఆమె నెలా విడిపించారు? ఎలా ఏకమైనారు? అదే ఎస్. బి. ఫిలింస్‌వారి ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం తన్‌హాయ్ కథ.

రెహనాసులాన్, అనిల్‌ధవన్, శత్రుఘ్న సిన్హా, లక్ష్మీఛాయ, జగ్‌దేవ్, ఇఫ్తెకర్, మహమూద్ జూనియర్‌లు నటించిన ఈ చిత్రానికి జగదీష్ బిదులా దర్శకుడు. ఉషా ఖన్నా సంగీతం సమకూర్చింది. ఎస్. ఎస్. ఫిలింస్ ద్వారా ఆంధ్రలో నవంబరులో విడుదల కానున్న చిత్రమిది.

కామ్‌న

చేతనా, జహూరత్‌వంటి న్యూసేన్ చిత్రాలు నిర్మించి తలనిత్ర జగత్తులో విస్మూర్తి సంతలనం కలిగించిన నిర్మాతలు బి. ఆర్. ఇషారా, టి.ఎం. తున్నాలు సమర్పిస్తున్న మరొక కొత్త ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం "కామన"లో నటించిన నటీనటులందరు పూనాఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొంది బంగారు పతకాలు పొందినవారే.

హిస్టీ వ్యామోహంలోపడి నేటి యువతీ యువకులు ఎలా దిగజారి పోతున్నదీ వాస్తవికంగా చూపే శృంగార భరితమైన ఈ చిత్రాన్ని నవంబర్ 17న ఆంధ్రలో విడుదల చేయడానికి రామకృష్ణ ఫిలింస్ వారు సన్నాహాలు చేస్తున్నారు.

సుమన్, రాడ్ సీప్, దినేష్‌రాయ్, అనుపమ మున్నగువారు నటించిన చిత్రమిది.

"ఊరికి ఉపకారి"లో ఆరతి.

"ఊరికి ఉపకారి"లో ఒక అద్భుతఘట్టం

ఆ ఊరి ప్రజల ఆరాధ్యదైవం దుర్గమ్మ గుడిలోకి రాము ఎదురు పడగున ప్రవేశించాడు. పొంగిపొరలే అనందంతో, ఒక ప్రక్కన భరింపలేని హృదయవేదనతో, మరొక ప్రక్క దీనులుడిపోతూ ఆ దేవతా విగ్రహానికేసి పిచ్చివాడిలా చూస్తూ—

"అమ్మా దుర్గమ్మా! ఈ పిడుగు తెలుసా? నేను అనాథుణ్ణి కానమ్మా!! పీడకం, అమ్మా—నాకూ అమ్మంది! కాని, ఎక్కడుందో తెలియదే! నీకు తెలుసు—అమ్మ ఎక్కడుందో నీకు తెలుసు! అమ్మ గురించి నేనెంత ఆరాటపడుతున్నానో అదీ నీకు తెలుసు! అన్నీ తెలిసిన నువ్వే అలా బొమ్మలా కూర్చుంటే మా తల్లీ—బిడ్డా కలుసుకునేదెలాగమ్మా? అమ్మా! అమ్మంటే ఏమిటో తెలియకుండా ఇన్నాళ్ళు బ్రతికాను. అమ్మంటూ వుందని తెలిశాక చూడకుండా వుండలేకపోతున్నాను! అమ్మను చెరుకు నేందుకు చెప్పుతున్నాను. అందిగా నువ్వుండి తొందరగా మా అమ్మ కనిపించేట్టు చెయ్యి!"అంటూ గాద్గదికంగా వేడుకున్నాడు. పెల్లుబికిన కన్నీళ్లతడుపుకుంటూ తన తల్లిని తలచుకుంటూ ఆత్మజ్ఞానందంతో వెనుదిరిగాడు.

"మిస్టర్ రామూ! నిన్నరెస్ట్ చేస్తున్నాం" అంటూ హఠాత్తుగా తన ముందు ప్రత్యక్షమైన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను చూచి నివ్వెరపోయాడు రాము.

సబ్ ఇన్‌స్పెక్టర్ చేతిలో పొగుపడుతున్న సంకెళ్ళను, అరడి ప్రక్కనే నిలబడివున్న పోలీసులను తిలకించి తడబడిపోతూ "అరెస్టా ఎందుకు?" అని అందోళనగా అడిగాడు రాము.

"సత్యానందస్వామిని హత్య చేసినందుకు" కఠినంగా సమాధానం ఇచ్చారు సబ్ ఇన్‌స్పెక్టర్.

పిడుగులాంటి ఆ వార్తకు రాము గుండె బీటలువారింది. "ఆ! స్వామీజీని నేనుహత్య చేశానా? అబద్ధం ... అంతా అబద్ధం..." అని ఆవేశంగా అరిచాడు. మతి పోయినవాడిలా దుర్గమ్మ కలాచిత్రం కేసి తిరిగాడు. "అమ్మా! దుర్గమ్మ తల్లి!! ఇంతసేపు వేడుకున్నానే.. అందుకు.. అందుకు.. ఇదేనా? . ఇహహేహేహే..." అంటూ పెద్దపెట్టున నవ్వుతూ ఏడ్చాడు. ఏడుస్తూ నవ్వాడు.

పోలీసులు రాము చేతులకు బేడీలు తగిలించి "ఊ...కదులు" అంటూ లాక్కొచ్చి జీపులో ఎక్కించారు. పోలీసు జీప్ కదలి వెడుతుంటే ప్రకృతిమాత రాము దీనావస్థను తిలకించి—

"ఊరికి ఉపకారీ!
నీకా ఇంతటి అన్యాయం?
మంచికి ఇదేనా సన్మానం?!"

అంటూ అదృశ్యంగానే విలపించింది.

ఈ కరుణామయ సన్నివేశం సుందరం మూవీస్ పతాకం కింద ప్రముఖ నిర్మాత శ్రీ ఎం.ఎస్. రెడ్డి సమర్పించే "ఊరికి ఉపకారి" చిత్రంలోనిది. ఈ సన్నివేశంలో ఊరికి పుపకారి రాముగా చలం, సబిత స్పెర్టరీగా యం. బాలయ్య పాల్గొన్నారు. కె. ఎస్. అర్. దాను దర్శకత్వంలో జనకర్షణీయంగా రూపొందిన ఈ చిత్రంలో చలం, గుమ్మడి, పద్మనాభం, బాలయ్య, కృష్ణంరాజు, నాగయ్య, అల్లురామలింగయ్య, జి. ఎస్. స్వామి, మూడా వెంకటేశ్వరరావు అంజలీదేవి, ఆరతి, సూర్యకాంతం, విజయప్రభ, రాజశ్రీ, సంధ్యారాణి, లీలారాణి, సూర్యకళ, విజయలక్ష్మి, రమేశ్, మీనా మరియు ప్రభృతులు నటించారు. నిర్మాత: మోహన్‌రెడ్డి. మాటలు: రాజశ్రీ; సి. నారాయణరెడ్డి. రాజశ్రీ. పాటలు: మల్లెమాల. లిఖించిన ఏడంతైన పాటలకు సంగీత దర్శకుడు సత్యం మధురమైన సంగీత బాణీలు పొదిగాడు. కెమెరా: అన్నయ్య. నృత్యం: చిట్టిబాబు, ఎడిటింగ్: కృష్ణమూర్తి. సబ్‌టైటిల్ అడాప్టేషన్: డైరెక్టర్: అంజిబాబు సేనత్యగానం: పి. సుశీల, ఎస్. అర్. ఈశ్వరి ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం; ప్రెస్ పబ్లిసిటీ: విజయా పబ్లిసిటీస్: స్టూడియో: ప్రసాద్.

ఈ చిత్రాన్ని త్వరలో విజయా పిక్చర్స్ వారు ఆంధ్రలను, జయలక్ష్మీ పిక్చర్స్‌వారు సీడెడ్‌లోను, శ్రీ నేషనల్ అప్పు పిక్చర్స్‌వారు నైజాంలోను విడుదలచేయ దానికి సిద్ధమవుతున్నారు.

"కత్తుల రత్తయ్య"లో రంగారావు

చిత్రసమీక్ష: "అన్నదాత"

ఒక పాడుపైద్యంచేసే అమ్మాయి (జయదాదురి) ఒక పేదచిత్రకారుడు (అనిల్ ధవన్) ప్రేమించుకుంటారు. తలపనితలంపుగా ఆ పేద చిత్రకారునికి 400 రూపాయలు దొరికితే హుషారుగా, ఉత్సాహంగా ఎగిరి గంతులువేస్తే అంని తల్లి కట్ల ఆనందంతో మిలమిలమెరిస్తే, అతని ప్రేయసి కిలకిల నవ్వుతుంది.

ఒక లక్షాధికారి కూడా వున్నాడు. ఓం ప్రకాశ్‌లాంటివాడు. డబ్బుకేం కొదవలేదు. కాని, సుఖం, శాంతి కరువైనవాడు. నాథనే వాళ్ల లేరా? ఉన్నారు, చుట్టూ కాపుల్లా గుమికూడారు. తేనెటీగల్లా ముసురుతున్నారు. ఎందుకోసం? అతని ఐశ్వర్యం కోసం ఒక బందువుల పిల్లను చేరదీసి తూతుడులు పెంచి. పెద్దదాన్ని చేస్తే ఆ సిరికోసం ముసలం చెందుకొని దాన మాటలు అంది.

చివరకు బంగ్లా శరణార్థిలా విరాణతో ఎక్కడికో జయదేరి పోతాడు. దారిలో ఈ పేద యువతీ యువకులు తారసపడ్డాడు. ఆదరించాడు. అప్పుడాయన పొందిన సంతుష్టికి మితి లేదు.

ఈ చిత్రంలో జయాదురి నటన ఎంతో బాగుంది. అలాగే అనిల్‌ధవన్ సమర్థతతో తన పాత్రను పోషించాడు. ఓంప్రకాశ్ మరపురాని అభినయ వైదుష్యాన్ని ప్రదర్శించాడు.

గోపీ కృష్ణ, మధుమతిల నాట్యం ఒక ప్రత్యేక ఆకర్షణ. బాబీ, దులారీలు కూడా నటించారు. బ్రతికివుండగానే గ్రద్దల్లా పీక్కుతిని తినడానికి బందుకోటిచే వేధింపబడి. మానవతకోసం, మమతానురాగాలకోసం ఆలమటించినధనవంతునికథను అనిల్‌సేన్ ఎంతో గొప్పగా డైరెక్టుచేశాడు.

ఎస్. బి. ఫిలింస్‌వారు నిర్మించిన ఈ ఈస్ట్‌మన్‌కలర్ చిత్రానికి పలిల్‌చౌధురి కమ్మని సంగీతం అందించారు. పండిత్ ఆనంద కుమార్ మాటలు వ్రాశారు. శ్రీఫిలింస్‌వారు విజయవాడ లక్ష్మీటాకీస్‌లోను, ఇంకా కేంద్రాలలోను ఈ చిత్రాన్ని విడుదలచేశారు.

చిత్రజ్యోతి

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా

టెలిఫోన్ ఆపరేటర్లకు సంబంధించిన 20 ఉద్యోగాలలో అభ్యర్థుల వియామకానికై మహిళా అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. (ఈ ఉద్యోగాలు షెడ్యూల్డ్ కులాలకు/షెడ్యూల్డు తెగలకు, రెండు మాజీ సైనికుల మహిళలకు ప్రత్యేకింపబడినవి.)

వేతనం స్కేలు: రు. 110-4-150-5-175-ఇ.బి-6-205-ఇ.బి-7-240 మరియు మామూలు అలవెన్సులు. వయస్సు: 1-7-1972 వ తేదీనాటికి 18-28 సంవత్సరాలమధ్య వుండాలి. (1) షెడ్యూల్డ్ కులాల తెగలవారి 5 సంవత్సరాల వరకు. (2) మాజీ సైనికుల మహిళకు కొన్ని క్యాటగరీలకు చెందినవారికి ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చినవారికి. బర్మా సింహళం శరణార్థులకు. దియ్యూడామన్ ప్రాంతాలకు చెందినవారికి. కీన్యా ఉగాండా, టాంజానీయా రిపబ్లిక్ ప్రాంతాలనుంచి వచ్చినవారికి ఉపాధి కొల్పోయిన వర్తకులకు రిక్రూట్ చేయబడిన కేంద్రప్రభుత్వోద్యోగులకు యుద్ధంలో మృతిచెందిన సైనికులపై ఆధారపడినవారి విషయంలో ఈ వయోపరిమితిని సడలించడం జరుగుతుంది.

కనీస విద్యార్హతలు: అభ్యర్థులు మెట్రిక్యులేషన్ పరీక్షలోనైనా, ఒక యూనివర్శిటీ లేకపోర్డు సిలింగ్ నందానికి సమానమైనపరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండవలెను.

నెలెట్స్:—మెట్రిక్యులేషన్ పరీక్షలోగాని దానికి సమానమైన పరీక్షలోగాని వచ్చిన మార్కులు ప్రాతిపదికతోపాటు ఉన్నత విద్యార్హతలకు ముఖ్యంగా డిగ్రీ పరీక్షలకు క్రీడార్హతలకు నిర్దేశించిన బోనస్ మార్కులను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. తుది సెలక్షన్‌కుముందు జరిగే ఇంటర్వ్యూలో జనరల్ నాలెడ్జి, మరియు ఇంటిలిజెన్స్‌కు సంబంధించినవాటిలో ఇతర కులాల అభ్యర్థులకు 50 శాతం మార్కులు రావాలి. షెడ్యూల్డుకులాలు, తెగల అభ్యర్థులకు 35 శాతం మార్కులు రావాలి.

నోట్:- అతడు రిక్రూట్‌మెంట్ జరిగే సమయంలో ఓ. సి. అభ్యర్థులకు సుమారు 69.10 శాతం మార్కులు వస్తేనే వారిని ఉద్యోగాలకు ఎన్నిక చేయడం జరుగుతుంది. మెట్రిక్యులేషన్‌లోగాని దానితో సమానమైన పరీక్షలోగాని 59.10 శాతంలో మార్కులు వచ్చిన ఇతర కులాలకు చెందిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టనక్కర్లేదు. ఈ నిబంధన షెడ్యూల్డ్‌కులాలు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు వర్తించదు.

శిక్షణకాలం:- శిక్షణపొందే కాలంలో అభ్యర్థులకు నెలకు రూ. 80 లు చొప్పున స్టైపెండ్ చెల్లించడం జరుగుతుంది. మొదటి ద్యాది అభ్యర్థులను వచ్చే డిసెంబరు నెలలో నిలవడం జరుగుతుంది.

అభ్యర్థులు తెల్లకాగితంపై ఈ క్రింది వివరాలతో దరఖాస్తులను పూర్తి చేసి వాటిని 10-11-1972 లోగా జిల్లా మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాదు 500033 కు అందేటట్టు పేరుగా గాని తమ ఎమ్ప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ద్వారా గాని పంపవలెను.

(1) పూర్తి పేరు. (2) పూర్తి పోస్టల్ ఎడ్రెస్. (3) జనన తేదీ మెట్రిక్ పరీక్షగాని దానికి సమానమైన పరీక్ష సర్టిఫికెట్‌లో నమోదు అయినది. (4) అభ్యర్థి షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తి అయితే (ఎ) కులము పేరు (షెడ్యూల్డు కులాలకు మాత్రం) (బి) తెగపేరు (షెడ్యూల్డ్ తెగలకు మాత్రం) (5) విద్యార్హతల విషయంలో మెట్రిక్ పరీక్ష లేక దానికి సమానమైన పరీక్ష పేరును. ఆ పరీక్షలో తీసుకున్న సబ్జెక్టుల వివరాలు. ప్రతి సబ్జెక్టులో వచ్చిన మార్కులు. మొత్తం మార్కులు. ఎగిగేట్ మార్కుల శాతం యూనివర్శిటీ లేక బోర్డు పేర్లు మొదలైనవాటిని షెడ్యూల్డ్‌వారి ప్రతి పరీక్ష మార్కుల షీట్ కాపీలు జతపర్చాలి. (6) క్రీడా కార్యకలాపాల వివరాలను పర్టిఫికెట్‌తో జతపర్చాలి.

మాజీ సైనికుల మహిళా అభ్యర్థులు దరఖాస్తులో తాము ఎక్స్ సర్వీస్ ఉమన్ అని స్పష్టం చేయాలి. అట్లా కలిగిన అభ్యర్థులు రాకపోతే ఎక్స్ సర్వీస్ ఉమెన్ కోసం ప్రత్యేకించిన ఉద్యోగాలలో ప్రత్యేకింపబడిన ఉద్యోగాలలో చేర్చడం జరుగుతుంది.

ఈ ఉద్యోగాల కోసం దరఖాస్తులు పెట్టే అభ్యర్థులు తాము హైదరాబాద్ జిల్లాలో నే పని చేయవలసి వుంటుందన్న విషయాన్ని గుర్తులో పెట్టుకోవలసి వుంటుంది. ఉద్యోగాలలో చేరిన తర్వాత వారు ఇతర యూనిట్టులకు బదిలీ చేయవలసిందని కోరుతూ విజ్ఞప్తులు ఎంపికైనవారిని పరిశీలించడం వుండదు.

ఇదివరకే ఉద్యోగాలలో వున్న అభ్యర్థులు ప్రొపర్ చానల్‌ద్వారా దరఖాస్తులు పంపుకోవలసి వుంటుంది.

దరఖాస్తులు పంపే కవరుపై పెద్ద అక్షరాలలో "రిక్రూట్‌మెంట్ ఆఫ్ టెలిఫోన్ ఆపరేటర్స్ అని స్పష్టంగా వ్రాయాలి.

ఉద్యోగాలకోసం దరఖాస్తులు పంపే అభ్యర్థులు వెల్ఫేర్ జాబ్స్‌లో వుండి వుంటే వారు స్టాంపులు అంటించిన ఒక స్వంత చిరునామా గల కవరును తోడిందవలసి వుంటుంది. ఈ కవరు ద్వారా నిర్ణీత దరఖాస్తు ఫారాలు పంపడానికి వీలౌతుంది.

davp 71 (138) 72.

శ్రీ దాలాజీ చిత్ర షూటింగ్ ప్రారంభం సందర్భంలో నిర్మాత కృష్ణ (ఎడిటర్) జడుసు.

దోగజ్ జమీన్ కెనీఛె

పూజ, కోదన్ (నూతన తారలు) సురేంద్ర కుమార్, ఇంతియాజ్, సత్యేంద్ర నాహ, స్మిత్, హమీద్, దుమల్ మున్నగు నటీనటులతో రామ్స్ ఫిలింస్ అర్. తులసీస్యామ్ దర్శకత్వంలో నిర్మించిన "ఏ" సర్టిఫికెట్ పొందిన శృంగార ప్రధానమైన చిత్ర మిది.

కుమార్ రామ్స్ సినేరియా, సన్నివేశ శ్రీ యల్పూరి పాటలు, సచిన్‌జగ్ మోహన్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రంలో ఒక సంపన్న యువకుడు అత్యాచారానికి బలికాబోతున్న యువతను తానే అమెను చెరిచి పెళ్ళిచేసుకొని చివరకు ఆమె పంచిది కాని గ్రహించి. దురణానంతరం తన్ను వంచించిన అమెను. ఆమె మానను అందరిని ఎలా దయ్యాలై ఎగ తీస్తుకొన్నదో వివరిస్తుంది.

ఎస్. ఎస్. పిలింస్ ద్వారా త్వరలోనే ఆంధ్రలో విడుదల.

విజయవాడలో నేటి సినిమాలు

విజయా	:	విచిత్ర బంధం
లక్ష్మీ	:	అన్నదాత
అలంకార్	:	హార్మోనీ
అప్సర	:	పాపం పసివాడు
దుర్గా కళామందిరం	:	కులగౌరవం
జై హింద్	:	తిక్కశంకరయ్య
తేజస్వి	:	పండంటి కాపురం
వినోదా	:	చేతన్
కనకదుర్గ	:	సుడిగుండాలు
ఈశ్వర్	:	దేవాంతకుడు
రామా	:	మంగమ్మ శపథం
మారుతి	:	పాలాభిషేకం
రాజకుమారి	:	వచ్చినకోడలు నచ్చింది
సరస్వతి	:	అసాధ్యుడు
దుర్గాపహాల్	:	మానవుడు-దానవుడు
మేనక	:	రాంపూర్ కా లక్ష్మణ్
వెంకటేశ్వర	:	That man from Tokyo
శేషమహల్	:	బుద్ధిమంతుడు
శ్రీనివాస	:	భక్తి
లీలామహల్ & నవరంగ్	:	కత్తుల రత్తయ్య



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

తెలుగు, తమిళ, ఆంధ్రప్రదేశ్, కేరళ మొదలైన ప్రాంతాలు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
మద్రాసు-కోయంబత్తూరు-బెంగుళూరు-సికింద్

పట్టణ ఆస్తి గరిష్ఠపరిమితి నిర్ణయించడానికి బిల్లు

పార్లమెంట్ శీతకాల సమావేశంలో బహుశా ప్రతిపాదన

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—

పట్టణ ఆస్తి విషయంలో కుటుంబానికి అయిదు లక్షల రూపాయలను గరిష్ఠ పరిమితిగా నిర్ణయించే బిల్లును పార్లమెంట్ శీతకాల సమావేశంలో ప్రతిపాదించగలరని భావిస్తున్నట్టు నిన్న ఇక్కడ కాంగ్రెసు వర్గాలు తెలియజేశాయి.

కాంగ్రెసు నియమించిన ఉన్నతాధికార సంఘం ఇక్కడ ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి, పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితి బిల్లు ప్రధాన లక్ష్యాలను తుదిరూపమిచ్చినట్టు ఈ వర్గాలు ప్రకటించాయి.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వీలైనంత త్వరలో ముసాయిదా బిల్లును రూపొందించగలదని, పార్లమెంట్ వచ్చే సమావేశంలోనే ఈ బిల్లును ప్రతిపాదించగలరని వారు వివరించారు.

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా ఇదివరకే ఆమోదించిన బిల్లులు వుంటే వాటిలో సూచించిన గరిష్ఠ పరిమితికంటే కేంద్ర ప్రభుత్వం బిల్లు సూచించగల సీలింగ్ ఏమాత్రం తక్కువగా వుండబోదని ఈ వర్గాలు స్పష్టంచేశాయి.

ఈ సంవత్సరం ఆఖరులోగా బిల్లును పార్లమెంట్ ఆమోదించేటట్టు చూడాలని కాంగ్రెసు సిలింగ్ కమిటీ కోరినట్టు ఈ వర్గాలు పేర్కొన్నాయి.

అన్నాడి. ఎం.కె.లో మరొక శాసనసభ్యుని చేరిక

అసెంబ్లీలో ఆ పార్టీబలం ఆరుకు పెరుగుదల

మద్రాసు, అక్టోబర్ 26— తమిళనాడు అసెంబ్లీలో మరొక డి. ఎం. కె. సభ్యుడు శ్రీ ముదిఅడికాను "అన్నా డి.ఎం.కె"లో చేరినట్టు నిన్న ప్రకటించాడు. దీనితో శ్రీ ఎం. జి. రామచంద్రన్ తో సహా ఇప్పుడు తమిళనాడు అసెంబ్లీలో ఎ.డి.ఎం.కె. బలం ఆరుకు పెరిగింది.

శ్రీ ముదిఅడి చెంగల్పట్ జిల్లా తిరుప్పూర్ నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైనాడు. ఆయన జాబితాలో మున్సిపాలిటీ చైర్మన్ కూడా.

మద్రాసు హైకోర్టు అన్నా డి. ఎం. కె. సంఘం

మద్రాసు హైకోర్టులో కొంతమంది న్యాయవాదులు "మద్రాసు హైకోర్టు అన్నా డి. ఎం. కె. సంఘం" ఏర్పాటు చేసినట్టు శ్రీ ఎం. జి. రామచంద్రన్ గతరాత్రి చెంగల్పట్టు జిల్లా సుదుపాతకం బహిరంగసభలో చెప్పాడు.

కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం

డి. ఎం. కె. ప్రభుత్వం వెంటనే రాజీనామా చేసి, కొత్తగా ఎన్నికలు జరపాలని కోరుతూ తమిళనాడులో తమ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన ప్రారంభించనుందని కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ టి. కె. తంగమణి, శ్రీ కె. బాలచందాయుధం నిన్న మద్రాసులో ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈ కోర్కెను తమిళనాడు ప్రభుత్వం అంగీకరించకపోతే లెజిస్లేటివ్ అసెంబ్లీని మూసివేయడానికి తమ పార్టీ వెనుదీయబోదని శ్రీ బాలచందాయుధం చెప్పాడు.

డి. ఎం. కె. ప్రభుత్వం రాజీనామా చేయాలని తమ పార్టీ కోరడం ఇదే ప్రథమమని ఆయన అన్నాడు.

కొత్త పార్టీలో పది లక్షలమంది సభ్యులు

మద్రాసు, అక్టోబర్ 26— తమ కొత్త పార్టీలో ఇప్పటికే పది లక్షలకుపైగా సభ్యత్వం వుందని అన్నా ద్రవిడకజగమ్ నేత శ్రీ ఎం.జి. రామచంద్రన్ మొన్న చెప్పాడు.

ముఖ్యమంత్రితోసహా, డి.ఎం.కె. నాయకులందరూ, తమ ఆస్తుల వివరాలను, తమ బంధువుల ఆస్తుల వివరాలను సమర్పించాలన్న తన వాదనకు కట్టుబడివున్నట్టు ఆయన చెప్పాడు.

'కాంగ్రెస్ ప్రముఖులలో పెక్కుమంది సి.ఐ.ఎ. ఏజెంట్లు'

బీహార్ పాతకాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆరోపణ

రాంచి, అక్టోబర్ 26— అధికులు పెక్కుమంది ప్రముఖ కాంగ్రెస్ నాయకులే "అమెరికన్ గూఢచారి సంస్థ (సి.ఐ.ఎ.)ఏజెంట్లు" అని తమ పార్టీ అనుమానిస్తున్నదని బీహార్ పాతకాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ సత్యేంద్ర నారాయణసిన్హా నిన్న ఇక్కడ పత్రికారంవారికి తెలిపారు.

"ఇండియాలో సి. ఐ. ఎ. చురుకుగా వున్నదన్న విషయంలో కించిత్తైనా సందేహమే లేదు. కాని కొన్ని విషయాలలో సి. ఐ. ఎ. కార్యకలాపాలో రాజకీయ నాయకులు పాలుపంచుకుంటే"నని ఆయన పేర్కొన్నాడు.

సి. ఐ. ఎ. సహాయంతో ప్రముఖులు ఢిల్లీలో చిక్కులు సృష్టిస్తున్నారని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఆరోపించాడు.

పెరుగుతున్న ధరలకు, దేశంలో శాంతి భద్రతల క్షీణతకు నిరసనగా ఈ పార్టీ నవంబర్ 16 న బీహార్ అసెంబ్లీ ముందు "పెద్దఎత్తున ప్రజాప్రదర్శన" జరపాలని తలపెట్టినట్టు ఆయన తెలిపాడు.

శ్రీ ఎ. కె. చాందా రాలధర్నా

న్యూఢిల్లీ, అక్టోబర్ 26— ఇండియన్ మాజీ అడిటర్ జనరల్ శ్రీ ఎ. కె. చాందా నిన్న ఉదయం ఇక్కడి విల్లింగ్టన్ సర్కిల్ హోటల్లో మౌనదీక్ష చేశారు. ఈయన వయస్సు 76 సంవత్సరాలు. తీయనకు ధార్య. ఇప్పుడు శుశ్రూషలో వున్నారు.

త్వరలో పి. సి. సి. సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 26— ముల్కీ నిబంధనలను కాయపరుస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన పరిణామంగా ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించడానికి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటుచేస్తున్నట్లు నిన్న రాత్రి ఇక్కడ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ తెలియజేశారు.

పెక్కుమంది సభ్యులు చేసిన విజ్ఞప్తి ననుసరించి తాను ఇట్టి నిర్ణయాన్ని తీసికొన్నట్టు శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

రాష్ట్రంలో దుర్భిక్షానికి లోనైన ప్రాంతాలలో నాలుగు రోజులపాటు పర్యటన జరిపిన తర్వాత శ్రీ ఇస్మాయిల్ నిన్న రాత్రి తిరిగి హైదరాబాద్ వచ్చారు.

బెంగుళూరులోని కాంగ్రెసు భవన్ వివాదం సందర్భంలో పబ్లిక్ డివిజనల్ మేజిస్ట్రేట్ జారీచేసిన ఉత్తరువుల అమలును కాత్కాలికంగా నిలుపులుచేస్తూ అక్టోబర్ 25 వ తేదీన మైసూర్ హైకోర్టు ఉత్తరువు చేసింది.

మణిపూర్ పర్యటనలో చురాచంద్రపూర్‌కు చెందిన గిరిజన నాయకులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నప్పటి దృశ్యం

వియత్నాం సమస్యపై అమెరికా, హానోయ్‌లమధ్య ఒప్పందం

సైగాన్‌లో చిక్కులవల్ల సంతకాలను వాషింగ్టన్ వాయిదా వేస్తున్నట్టు కమ్యూనిస్టుల వెల్లడి

సైగాన్, అక్టోబర్ 26—

ఉత్తర వియత్నాం, అమెరికాలు ఇటీవల జరిపిన రహస్య చర్చలలో వియత్నాం యుద్ధానికి స్వస్తిచెప్పడానికి ఒక ఒప్పందాన్ని రూపొందించాయని హానోయ్ రేడియో నేడు వెల్లడించింది. అయితే, ఆ ఒప్పందాన్ని అమెరికా భగ్నంచేస్తున్నట్టు కూడా ఆ రేడియో ఆరోపించింది.

అక్టోబర్ ఎనిమిదవ తేదీన జరిగిన చర్చలలో ఒప్పందాన్ని రూపొందించడం జరిగిందని ఆ రేడియో వెల్లడించింది.

ఈ ఒప్పందంలో యుద్ధ విరమణ, యుద్ధ ఖైదీల మార్పిడి, వియత్నాంలో అమెరికా సైనిక జోక్యానికి స్వస్తి మొదలగు అంశాలు కలవని, దీనిపై అక్టోబర్ 31 వ తేదీన సంతకాలు జరగవలసి వున్నదని హానోయ్ రేడియో వెల్లడించింది.

అయితే 23 వ తేదీన సైగాన్‌లో తాము కొన్ని చిక్కులను ఎదుర్కొంటున్నామని, ఈ విషయమై మరి కొంత సంప్రతింపులు జరగాలని సూచిస్తూ ఉత్తర వియత్నాంకు అమెరికా ఒక వర్తమానం పంపింది.

దక్షిణ వియత్నాంలో యుద్ధ విరమణ అమలులోకి వచ్చిన వెంటనే అక్కడ వున్న రెండు ప్రభుత్వాలు (థియూ ప్రభుత్వం, విప్లవ ప్రభుత్వం) వియత్నాం ప్రజల స్వయం నిర్ణయాధికారం హక్కునుగురించి సంప్రతింపులు జరిపి, జాతీయ మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణకు అంగీకరించాలని హానోయ్ సూచించింది.

అట్టి ఒప్పందాలపై సంతకాలు జరిగిన 24 గంటలలోగా వియత్నాం అంతటా యుద్ధ విరమణకు చర్యలు గైకొంటుంది ఆ తర్వాత యుద్ధ ఖైదీల విడుదలకు కూడా తగు చర్యలు గైకొంటారు.

యుద్ధ విరమణ జరిగిన 60 రోజుల లోపుగా వియత్నాం నుంచి అమెరికా, దాని మిత్రరాజ్యాల సేనలు ఉపసంహరించుకొనవలసి వుంది. అంతేకాకుండా దక్షిణ వియత్నాంలో ఏ పక్షం తరపున అమెరికా జోక్యం చేసుకొనరాదనికూడా ఉత్తర వియత్నాం ప్రతిపాదనలలో స్పష్టంచేశారు.

ఈ ఒప్పందంపట్ల అమెరికా తన సంతృప్తి వ్యక్తపరచి, ఈ కార్యక్రమాన్ని అంగీకరించినదనికూడా హానోయ్ వెల్లడించాడు.

అప్పుడు అమోదించిన కార్యక్రమంఇదే అక్టోబరు 18 వ తేదీ నాటికి ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌కు అమెరికా స్వస్తి చెప్పాలి.

అక్టోబరు 19 వ తేదీన హానోయ్‌లో ఉభయపక్షాలవారు శాంతి ఒప్పందంపై సంతకాలు చేయాలి.

అక్టోబర్ 26వ తేదీన పారిస్‌లో అమెరికా, ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రులు ఈ ఒప్పందంపై అధికారికంగా సంతకాలు చేయాలి.

అయితే, అక్టోబర్ 21వ తేదీన ఈ కార్యక్రమంలో అమెరికా స్వల్పంగా మార్పులు సూచించింది. అందుకులాము అంగీకరించామని హానోయ్ ఆ ప్రకటనలో పేర్కొన్నది.

ఈ మార్పుల ప్రకారం విమాన దాడులను 21 వ తేదీకి స్వస్తిచెప్పడం, హానోయ్‌లో 23 వ తేదీన, పారిస్‌లో 30 వ తేదీన శాంతి ఒప్పందంపై సంతకాలు చేయడం.

అక్టోబర్ 20 వ తేదీన అమెరికా ఆ కార్యక్రమానికి మరి రెండురోజులు వాయిదా సూచించగా, అందుకుకూడా ఉత్తర వియత్నాం అంగీకరించింది.

అయితే 23 వ తేదీన అమెరికా తిరిగి ఆ కార్యక్రమాన్ని వాయిదావేయాలని కోరిందని హానోయ్ వెల్లడించింది.

సైగాన్ చర్చలలో తాము చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చినదని, మరింతగా చర్చలకు తమకు అవకాశ మివ్వాలని అమెరికా కోరినట్టు హానోయ్ ప్రకటించింది.

అయితే, ఈ చర్యవల్ల తీవ్ర పరిస్థితి ఉత్పన్నమైనదని, ఈ చర్య పరిణంగా యుద్ధానికి స్వస్తిచెప్పే ఒప్పందంపై సంతకాలు జరగడం అనుమానాస్పద పరిస్థితులలో పడిందని హానోయ్ పేర్కొన్నది.

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టుల దాడులు

దక్షిణ వియత్నాంలో నిన్న కమ్యూనిస్టులు దాదాపు వంద చోట్ల చిన్న చిన్న దాడులు జరిపినట్టు వార్తలు అందాయి.

సైగాన్ ప్రాంతంలో ఎక్కువ దాడులు జరిగాయని దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి చెప్పాడు.

ఇండో చైనా కమిషన్‌లో మార్పులు

సౌవన్నఫూమా సూచన

పారిస్, అక్టోబర్ 26— వియత్నాంలో యుద్ధవిరమణ జరిగితే శాంతి పరిరక్షణ కృషి కోసం ఇండోచైనాలో ప్రస్తుతంవున్న అంతర్జాతీయ పర్యవేక్షక కమిషన్‌లో సవరణ చేయాలని లావోస్ ప్రధాని సౌవన్న ఫూమా సూచించాడు.

వియత్నాం యుద్ధం అంతం కావస్తున్నదన్న నమ్మకంతో తాను ఈ సవరణ సూచిస్తున్నట్టు 71 సంవత్సరాల ప్రధాని చెప్పాడు.

ఇండియా, కెనడా, పోలెండ్ సభ్యులుగా వున్న ఈ కమిషన్‌ను 1954 లో యుద్ధ విరమణను పర్యవేక్షించడానికి ఏర్పాటు చేశారు.

ఈ కమిషన్ సభ్యులకు వీలో అధికారం వుండడం వల్ల సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నదని ఋజువైనట్టు సౌవన్న ఫూమా చెప్పాడు.

కమిషన్‌ను విస్తృతం చేసే, పెంగారిటీ ఓటు ద్వారా నిర్ణయం గైకొనడానికి వీలు అవుతుందని ఆయన పేర్కొన్నాడు.

వియత్నాం యుద్ధం అంతమైన తరవాత యుద్ధ విరమణను పర్యవేక్షించే కమిషన్‌లో జపాన్, ఫ్రాన్సులుకూడా వుండాలని ఆయన వివరించారు.

"ఇండియా, పాకిస్తాన్‌లు మైత్రితో జీవించక తప్పదు"

—ప్రెసిడెంట్ భుట్టో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—

ఇండియా, పాకిస్తాన్‌లకు రష్యా, చైనాలతో ఎట్టి సంబంధాలు వున్నప్పటికీ ఆ రెండుదేశాలు "మైత్రిగల పొరుగు దేశాలు"గా జీవించడంమినహా మరొక మార్గంలేదని ప్రెసిడెంట్ భుట్టో స్పష్టం చేశారు.

ఆయన ఒక డిన్ పత్రిక ప్రధాన సంపాదకుల్ని కొన్నారనడంలో తనకు ఔచిత్యం ఏమీ దక్కుటకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడ కానవడం లేదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ తూటా, సిమ్లా ఒప్పందం పాకిస్తాన్‌కు ఉపయోగపడేలా పేర్కొన్నాడు.

ఈ ఒప్పందంవల్ల అయిదువేల చదరపుమైళ్ళ ప్రాంతం తమకు రాలేదని ఆయన అన్నాడు. ఈ ఒప్పందంలో రహస్యమైన నిబంధనలు లేవని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ బంగ్లాదేశాల మధ్య భవిష్యత్తు సంబంధాల గురించి ప్రశ్నించగా ఒకసారి అంగీకారం కుదిరితే, అన్ని సమస్యలు పరిష్కారం కాగలవని భుట్టో బదులుచెప్పాడు.

తమ దేశం రెండుగా విడిపోవడంవల్ల రాజకీయంగా, ఆర్థికంగా బలపడినదని భుట్టో అన్నాడు.

దేశంలో సైనిక నియంతృత్వానికి స్వస్తి చెప్పామని, తిరిగి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొన్నదని ఆయన చెప్పాడు.

ఆర్థిక వ్యవస్థలో కూడా పెక్కు మార్పులు తీసుకొని రావడానికి యత్నిస్తున్నామని భుట్టో చెప్పాడు.

ఉపఖండంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ ఉపఖండాన్ని విదేశీ జోక్యానికి గురి కానివ్వరాదని ఇండియా భావించిన పక్షంలో అది చైనాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకోవాలని ఆయన అన్నాడు.

జపాన్, అమెరికాలతో సహా మొత్తం ప్రపంచం చైనాతో సంబంధాలను మెరుగు పరచుకోనడానికి యత్నిస్తుండగా, ఇండియా ఎందుకు ప్రయత్నించలేదూ అని భుట్టో ప్రశ్నించాడు.

చైనా-పాకిస్తాన్‌కు చాలా పంచి సంబంధాలు కలవని. అయితే సోవియట్ యూనియన్, ఇతర పొరుగుదేశాలతోకూడా తమకు హామూలు సంబంధాలుకలవని ఆయన పేర్కొన్నాడు.

సోవియట్ యూనియన్, పాకిస్తాన్, చైనాలతో ఇండియా సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని ఆయన అన్నాడు.

మధ్యప్రదేశ్ నరబలి కేసులో 42 మంది అరెస్టు

నాగపూర్, అక్టోబర్ 26 — ఆగస్టు 12వ తేదీన నరబలి ఇచ్చినట్టు చెప్పబడుతున్న కేసుకు సంబంధించి ఇంతవరకు 42మంది అరెస్టుచేశారు. వీరిలో ఒక ఉపాధ్యాయుడు, ఒక ప్రభుత్వ ఉద్యోగి, గ్రామ ఎంపాయితీ సభ్యులు వున్నారు.

అరెస్టయినవారిలో అరుగురు బలి ఇవ్వబడిన వ్యక్తి బంధువులు. అందులో ఒకరు ఆతని పినతండ్రి.

గ్రామంలో కలరా వ్యాపించగా దానికి రామదాస్ అనే యువకుని లోపం అవహించడమే కారణమని, అతనిని బలి చేస్తే వ్యాధి అదుపులోకి వస్తుందని ఒక మాంత్రికుడు చెప్పాడని, దానితో అతనిని బలిఇవ్వడం జరిగిందని దర్యాప్తు జరిపిన అధికారులవల్ల తెలుస్తున్నది.

బొంబాయిలో 500 మంది శివసేన ప్రదర్శకుల అరెస్టు

బొంబాయి, అక్టోబరు 26— మహారాష్ట్ర ప్రభుత్వంపట్టులో చర్యలను పెంచినందుకు నిరసనగా శివసేన కార్యకర్తలు జరుపుతున్న ప్రదర్శనలో నిన్న మధ్యాహ్నానికి 500 మందిని అరెస్టుచేశారు.

ప్రదర్శకులు బస్సులను ఆపుచేయడంతో నగరం నుంచి వెళ్ళే బస్సులు, నగరానికి వచ్చే బస్సుల రాకపోకలు స్తంభించిపోయాయి.

పంజాబ్‌లో అల్లర్లు

అమృతసర్‌లో విద్యార్థులపై బాష్పవాయువు

చండీగఢ్, అక్టోబర్ 26— అమృతసర్‌లో కొన్ని రోజుల విరామం తర్వాత నిన్న విద్యాసంస్థలను తిరిగి ప్రారంభించినప్పుడు అల్లర్లు జరిగాయి. ఒక కాలేజి దగ్గిర విద్యార్థి సమూహం రాళ్లు దువ్వడం ప్రారంభించగా, వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగంచేశారు.

దాదాపు 300 మంది విద్యార్థులు గుంపుగా చేరి పోలీస్-పోస్టాఫీసులు నిప్పుపెట్టడాన్ని నివారించినప్పుడు పోలీసులపై రాళ్ళు దువ్వినట్టు ఇక్కడికి అధికారరీత్యా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

మెడికల్ కాలేజి విద్యార్థులు రెండు బస్సులను అడ్డగించి, ఒక దానికి నిప్పుపెట్టారని, రెండవదాన్ని పోలీసులు స్వాధీనం చేసికొన్నారని తెలుస్తున్నది.

నేటి ఉదయం మూడు కాలేజీల విద్యార్థులు విసేధాజ్ఞలను ధిక్కరించి ఊరేగింపు జరిగారు. వారు రెండు సినిమా హాల్స్‌మీద రాళ్ళు దువ్వారు.

జలంధరీలో విద్యార్థులు కొన్ని పంజాబ్ రోడ్‌వేస్ బస్సులమీద రాళ్ళు దువ్వారు. కొందరు విద్యార్థులు కాలేజి క్యాంటీన్‌కు నిప్పుపెట్టగా, స్వల్ప నష్టం కలిగింది.

పరిస్థితి దాదాపు ప్రశాంతంగానే వున్నట్టు. అశాంతినీ సంయమన జరిగినట్టూ రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచి వార్త రాలేదని అధికార ప్రతినిధి చెప్పాడు.

న్యూయార్క్‌లో యువకుని అరెస్టు

నిక్సన్‌పై హత్యాప్రయత్నం చేయగలడన్న అనుమానంపై

న్యూయార్క్, అక్టోబరు 26— ప్రెసిడెంట్ నిక్సన్, ఆయన అనుయాయుల కార్లు వెళ్ళవలసిన దారిలో కరిచి వున్న ఒక కారులో చిన్న తుపాకితో వున్న ఒక యువకుని పోలీసులు మొన్న అరెస్టుచేశారు.

న్యూయార్క్ రాష్ట్రానికి చెందిన జీన్ హార్పర్ అనే 22 ఏళ్ళ యువకుడు తుపాకితో తిరుగుతున్నాడని, ప్రెసిడెంట్ నిక్సన్‌ను చంపివేయగలనని బెదిరిస్తున్నాడని తమకు అజ్ఞాత వ్యక్తి తెలియజేసినట్టు పోలీసులు చెప్పారు.

ప్రెసిడెంట్ నిక్సన్ వెళ్ళవలసిన మార్గంలో హార్పర్ ఒక కారులో వుండగా పోలీసులు అరెస్టుచేశారు.

ఆ రోడ్డు చివర ఒక్సన్ వెళ్ళవలసి: కాలంకంటే 30 నిమిషాలు ముందుగా ఆయనను అరెస్టు చేశారు.

హార్పర్ వద్ద మారణాయుధం వున్నందుకు అతనిపై కేసుపెట్టారు.

మల్కాపురం జిల్లాలో పెద్ద స్టార్చ్ ఫ్యాక్టరీని స్థాపించడానికి లేఖక ప్రభుత్వం సంకల్పించినట్టు మంత్రి శ్రీ రామచంద్ర ఏం దీంచారు.

"ప్రజాస్వామ్య వ్యవస్థపై గౌరవంలేని ప్రభుత్వపక్షం"

పాత కాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. సందర్భంగా పార్టీ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మురార్జీ విమర్శ

పూనా, అక్టోబరు 26—

ప్రభుత్వ పార్టీకి ప్రజాస్వామ్య సూత్రాల పట్ల, సంప్రదాయాల పట్ల ఏ సూత్రం లక్ష్యం కనబడడం లేదని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీ దేశాయి నేడు నిశితంగా విమర్శించారు.

కొత్త కాంగ్రెస్ నాయకులు తమ పార్టీలో జరిగవచ్చే చర్చను నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తున్నారని ఆయన అన్నాడు.

ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచడమే కాదు, ఆనవలు లేకుండా చేయాలని అధికార పార్టీ చూస్తున్నదని ఆయన విమర్శించాడు.

దరం పెరుగుదల, నిరుద్యోగం, అక్రమ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిపే నిరసన ప్రదర్శనలపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నదని ఆయన అన్నాడు.

అక్టోబర్ 28 నుంచి ఇక్కడ ప్రారంభమయే ఎ.ఐ.సి.సి. కోసం ప్రచురించిన ప్రతిపక్ష కాంగ్రెస్ జర్నల్ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విమర్శ చేశాడు.

ప్రభుత్వ పార్టీ ప్రవేశపెట్టిన అనారోగ్యకర ధోరణులను ప్రతిపక్షం ఎదుర్కొనడానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ఆయన సూచించాడు.

దేశంలో అనాంతికి ప్రతిపక్ష పార్టీలు, ఒక వర్గం పత్రికలు, పారిశ్రామిక వేత్తలు కొన్ని విధేయాల కారణమని నింద మోపడం వివేక పూరితమైన చర్య కాదని ఆయన అన్నాడు.

అవాంఛనీయ శక్తులను క్షీణింపజేయడానికి బదులు, ఆరోపణల ద్వారా ప్రజల దృష్టిని మళ్ళించ రాజకీయ ప్రయోజనం ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించాడు.

సాదిక్ అలీకి ఘనస్వాగతం

ప్రతిపక్షి ఎ. ఐ. సి. సి లో పాల్గొనడానికి వచ్చిన అధ్యక్షులు శ్రీ సాదిక్ అలీకి ఇక్కడ ఘనమైన స్వాగతం లభించింది.

ఆయనను ప్రధాన వీధులగుండా ఊరేగింపుతో తీసుకు వెళ్ళారు. గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు వేలాదిగా ఊరేగింపులో పాల్గొన్నారు.

పండలాది ప్రజలు వీధులలో గుమికూడి ఊరేగింపు తిలకించారు.

సాదిక్ అలీని పుష్పమాలాలంకృతులను చేశారు

ఊరేగింపు మొత్తం నాలుగు గంటలసేపు సాగింది. అయిదు కిలోమీటర్ల పొడవున పెక్కు చోట్ల ఆర్చీలు అమర్చారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ సాదిక్ అలీ ప్రసంగించారు.

సాదిక్ అలీ అగాఖాన్ భవనం సందర్శించి కస్తూరిబా సమాధిపై పుష్పగుచ్ఛాలు వుంచారు.

బొంబాయినుంచి వచ్చినట్టుగా, విమాన్నాశ్రయంవద్ద ఆయనకు మహారాష్ట్ర ప్రతినిధిలో వర్షిస్తారు.

ఈ జిప్ట్‌కు ఆయుధ సహాయం

రష్యా హామీనిచ్చినట్టు ప్రధాని సిడ్కీ ప్రకటన

కయిరో, అక్టోబర్ 26— ఈ జిప్టు సాయుధ దళాలను పటిష్ఠం చేయగలమని సోవియట్ యూనియన్ వాగ్దానంచేసినట్టు ఈజిప్టు ప్రధాని ఆజీజ్ సిడ్కీ గత రాత్రి ఇక్కడ చెప్పారు.

ఈజిప్టుకు రష్యా ఆయుధ సహాయం ఈ వారంలోనే ప్రారంభమైవుండవచ్చునని ఆయన సూచనప్రాయంగా తెలియజేశారు.

ఈజిప్టు సైన్యాన్ని పటిష్ఠంచేయడానికి తాము లొగడ ఇచ్చిన హామీలను గౌరవిస్తగలమని మాస్కో నాయకులు తనతో చెప్పినట్టు సిడ్కీ వెల్లడించారు.

ఈ వాగ్దానాలను అమలుజరపడంలో ఇప్పటికే జాప్యం జరిగినట్టు ఆయన చెప్పినట్టు మధ్యప్రాచ్య వార్తాసంస్థ వెల్లడించింది.

నవంబర్ ఒకటవ తేదీన సహకార గృహ నిర్మాణ సంస్థల మహాసభ

హైదరాబాద్, అక్టోబరు 26— రాష్ట్రంలో సహకార గృహనిర్మాణ సంస్థల మహాసభ నవంబరు ఒకటవ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారు. రాష్ట్ర సహకార సంఘం, రాష్ట్ర సహకార గృహ నిర్మాణ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యాన ఈ మహాసభ ఏర్పాటుచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

పట్టణ ప్రాంతాలలో బాడుగలాల అమ్మకాన్ని నిషేధిస్తూ ఆర్డినెన్సు జారీచేయడం వల్ల ఎదురైన సమస్యలనుగురించి ఆ మహాసభలో చర్చిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

టెండర్ నోటీసు

నెం. 23/HD/72; Dt 11-10-72.

కింద పేర్కొనబడిన పనులు సరఫరా చేయుటకు సీలుచేసిన టెండర్లు ఈ క్రింద సంతకం చేసినవారి నుండి రాజమండ్రి టౌన్ డివిజన్ పరిధిలో పనిచేయుటకు శ్రీ రహదార్లు మరియు భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసునందు ది 14.11.72 మధ్యాహ్నము 3-30 గంటల వరకు తీసికొనబడి అదేరోజున సాయంత్రము 4-00 గంటలకు తెరవబడును.

వరుస నెం.	పని పేరు	ప్రభుత్వ ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము ఎలా కట్టవలసినది	టెండరు పెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో	పని పూర్తి చేయు కాలము
1.	ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషను నెం. 026/2 ప్రకారము తయారుచేయబడిన మైల్డ్‌స్టీల్ రాడ్సు ఈ క్రింద సూచించిన సైజులలో సరఫరా చేయుటకు	రూ. 1000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎ. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి) రాజమండ్రి డివిజను రాజమండ్రి	రూ 5.15	ఒక మాసము
	ఎ) 16 మిల్లీ మీటర్ల వ్యాసముగల మైల్డ్ స్టీలు రాడ్సు 4 మెట్రిక్ టన్నులు				
	బి) 12 మిల్లి మీటర్ల వ్యాసముగల మైల్డ్ స్టీలు రాడ్సు 8 మెట్రిక్ టన్నులు				
	సి) 20 మిల్లిమీటర్ల వ్యాసముగల మైల్డ్ స్టీలు రాడ్సు 4 మెట్రిక్ టన్నులు				
	డి) 6 మిల్లి మీటర్ల వ్యాసముగల మైల్డ్ స్టీలు రాడ్సు 1 మెట్రిక్ టన్ను				
	ఇ) కటింగు ఎడ్జి ఎమ్. ఎస్. పెంగిన్సు 6"×6"×$\frac{1}{2}$" అప్ 200 Ret 2 మెట్రిక్ టన్నులు				

టెండరు ఫారములను రిజిస్ట్రేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి డబ్ల్యు డి. (ఆర్ అండ్ బి) రాజమండ్రి డివిజను రాజమండ్రి వారికి, టెండరు షెడ్యూలు ఖరీదు "III అండర్ రిపబ్లిక్" ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి డబ్ల్యు. డి (ఆర్ అండ్ బి) రాజమండ్రి డివిజను రాజమండ్రి వారి ఆఫీసులకు దర్శించి ఇలాగతో జతపరచి ది 2.11.72 సాయంత్రము 5 గంటల లోపుగా చేయబడ్డ పంపవలయును. టెండరు ఫారములు ది. 2.11.72 నుండి ది 10.11.72 వరకు ఇవ్వబడును.

టెండరు ఫారములను పోస్టుద్వారా పంపబడవు. అందువలన కంట్రాక్టర్లు టెండరు ఫారములను ఈ ఆఫీసు నుండి తీసికొనవలయును.

సం. (టి. రామారావు)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
వి డబ్ల్యు డి (ఆర్ అండ్ బి), రాజమండ్రి.

ఆంధ్రప్ర నిజాంసాగర్ ప్రాజెక్టు పరిస్థితి పరిశీలన

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు హామీ: లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 26— నిజాం సాగర్ ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించడానికై కేంద్ర నీటి వనరుల శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు త్వరలో నిజామాబాద్‌ను సందర్శిస్తారని ప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. నారాయణరెడ్డి మొన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

శ్రీ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తాను ఇటీవల అహమ్మదాబాద్‌లో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశాలలో కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావును కలుసుకొని నిజాం సాగర్ ప్రాజెక్టు పరిస్థితి గురించి వివరించినట్టు తెలియజేశారు.

నిజాం సాగర్‌లో ఇసుకమేటలు పెరిగిపోతున్న కారణాన ఈ డామ్ పరిస్థితి క్షీణదశకు వస్తున్నట్టు డాక్టర్ రావుకు చెప్పానని అన్నారు.

నిజాం సాగర్ ప్రాజెక్టు ఆయకట్టును కాపాడే విషయంలో శక్తి కొంది కృషి చేస్తానని డాక్టర్ కె. ఎల్. రావు హామీ యిచ్చారన్నారు.



ఖమ్మం జిల్లా సుదిమళ్ళ సమితిలోని బాలాజీపేట చెరువు కింద నీరు లేక బీటలువారిన వరి చేను

చిత్తూరు జిల్లాలో దుర్భిక్ష నివారణకృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, అక్టోబరు 26— ఇటీవల మూడున్నర జిల్లాలు చిత్తూరు జిల్లా జర్నలిస్టుల పర్యటన జిల్లా ప్రజా సంబంధశాఖ యాజమాన్యాన జరిగినది. ఇందులు జిల్లా ప్రజా సంబంధశాఖాధికారి శ్రీ ఎం. చంద్రశేఖరం నాయకత్వం వహించారు.

పలమనేరు, మదనపల్లి, వాయల్పాడు, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు తాలూకాలను వీరు సందర్శించి, బ్లాకు అధికారులతో చర్చించారు.

మదనపల్లి, వాయల్పాడు, పలమనేరు తాలూకాలలో ప్రవహిస్తున్న కాల్వలకు చెక్ బండ్‌లను నిర్మిస్తే, చుట్టుప్రక్కల అయిదు మైళ్ళకు బావులలోని నీటిమట్టం పెరగగలదని, మంచినీటి సమస్య, వ్యవసాయ పనులకు సహాయకారి కాగలదని, ప్రతిపలం నిబంధనలను ఈ విషయంలో ప్రత్యేకంగా సడలించవలసిన, చేపట్టవలసిన పనులు, చెరువుల పనులు, బావుల త్రవ్వకం మినహా మిగతా పనులు చురుగా కొనసాగుచున్నవని వీరు గమనించారు.

పశ్చిమ తాలూకాలకు రోడ్డుపనులు విరివిగా మంజూరుఅయి వ్యవసాయ కూలీలకు పుష్కలంగా పని కలిగివుండగా తూర్పు తాలూకాలు-కాళహస్తి,సత్యవేడులలో ఇంతవరకు రోడ్డుపనులు మంజూరు కాలేనిని కూలీలకు పనులులేక తమిళనాడుకు వలస పోతున్నారని సత్యవేడు సమితి అధ్యక్షులు నేడిచి గోపాలరెడ్డి తెలియచేశారు.

ప్రతిపాదనలు చేయడం సమితులు రత్నం, బి. డి. ఓ. తహసీల్దార్లతో పాల్గొన్నారు.

ఆస్తి విలువపై ఇంటిపన్ను విధింపు

నిరసనగా పార్వతీపురంలో హర్తాళ్

పార్వతీపురం, అక్టోబరు 26—పార్వతీపురం రేటుపేయర్ల సంఘం సమావేశమై, ఆస్తి విలువపై ఇంటి పన్ను విధింపుకు సంబంధించిన విధానం సమంజసమైనది కాదని తీర్మానించారు.

సబ్‌కలెక్టర్‌కు, మునిసిపల్ కమిషనర్‌కు మెమొరాండం సమర్పించారు.

1965 మునిసిపాలిటీ చట్టంపట్ల నిరసనగా సంపూర్ణ హర్తాళ్ జరిపారు.

సమావేశానికి శ్రీ చందన సూర్యనారాయణ అధ్యక్షత వహించగా శ్రీ కె. తమ్మినాయుడు, శ్రీకె. శ్రీనివాసరావులు ప్రసంగించారు.

1.5 కోట్లతో రెండవ పాల ప్రాజెక్టు

సంగం జాగర్లమూడిలో త్వరలో ఏర్పాటు

నెల్లూరు, అక్టోబర్ 26— ఒకటిన్నర కోట్ల రూపాయల వ్యయంతో రెండవ పాల ప్రాజెక్టు గుంటూరు జిల్లా సంగం జాగర్లమూడిలో ఏర్పడనున్నట్టు నే డిక్కడ అభిజ్ఞవర్గాలనుద్వారా తెలుస్తున్నది.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. ప్రభాకరరెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సంగం జాగర్లమూడి సందర్శించి, పాల ప్రాజెక్టుకు అది అనువైనదిగా అంగీకరించారు.

సాగర్ ప్రాంతం మినహా మిగతా అన్నిచోట్ల దుర్భిక్షం

నల్గొండజిల్లా పరిస్థితిపై కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) సూర్యాపేట, అక్టోబరు 26— నల్లగొండ జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతం మినహా, మిగతా అన్ని ప్రాంతాలు తీవ్ర దుర్భిక్షానికి లోనైనట్టు జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. సుబ్బయ్య ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఈ జిల్లాలో 1,111 గ్రామాలలో 937 గ్రామాలలోను ఎలాంటి బావులు లేవని కరెక్టరు అన్నారు. బావులు లేని గ్రామాలలో గొట్టపు బావుల త్రవ్వకం కొనసాగుతున్నదని అన్నారు. ఇప్పటికే 500 గొట్టపు బావుల త్రవ్వకం పూర్తి అయిందని, ప్రతి నెల సుమారు 30 కొత్త బావుల త్రవ్వకం పూర్తి చేయడం జరుగుతున్నదని అన్నారు.

అవసరాన్ని బట్టి కొత్త బావుల త్రవ్వకం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుచున్నదని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు, ముఖ్యంగా రైతులకు తక్కువ బుణాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం 9 లక్షలు యిచ్చిందని ఆ మొత్తాన్ని ఇదివరకే పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

దుర్భిక్ష ప్రాంతాలలోని రైతులకు తక్కువ బుణాలు యివ్వడానికి ప్రభుత్వం పరోక్ష 10 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఆ మొత్తాన్నికూడా పంపిణీచేయడానికి తర్వలో తీసుకోవడం జరిగిందన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఈ జిల్లాకు 3.10 300టన్నుల చౌలరకం బియ్యం నిల్వలను, పెయ్యి టన్నుల ముతకరకం బియ్యం నిల్వలను 500 టన్నుల మొక్క జొన్నలను, 30 టన్నుల గోధుమలను 31 టన్నుల పక్కెరను మంజూరు చేసిందని వాటిని చౌక డిపోల ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుచున్నదని అన్నారు. జిల్లాలో ప్రారంభించిన 655 చౌక దుకాణాలు తక్కువగా పని చేస్తున్నట్టు కలెక్టరు తెలియచేశారు. దుర్భిక్షం వల్ల కరెంటు పరిస్థితి అదుపులో ఉన్నదని అన్నారు. జిల్లాలో 1.50 కోట్ల ఖర్చుతో కరవు పనులను ప్రారంభించడం జరిగిందని, అవి జయప్రదంగా కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. రోడ్ల నిర్మాణం, పైలర్ ఇరిగేషన్ వర్క్సు కార్యక్రమాలు, కాలువల త్రవ్వకం మొదలైన కార్యక్రమాలను కరవు పనుల క్రింద ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతిరోజు సుమారు 25 వేల మంది వ్యవసాయ కూలీలు పనులు కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

నల్గొండజిల్లాలో సుమారు 15 లక్షల రూపాయల ఖర్చుతో గ్రామీణ ఉపాధికల్పన పథకం ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. సుమారు 160 కమ్యూనిటీ ఇరిగేషన్ బావుల త్రవ్వకం కార్యక్రమాన్ని చేపట్టినట్టు కలెక్టరు చెప్పాడు.

ఈ బావుల త్రవ్వకం కార్యక్రమం చురుగా కొనసాగుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. దీనివల్ల సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

చేవరకొండ తాలూకాలో 16 లక్షల ఖర్చుతో గ్రామీణ వర్క్సు కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. ఈ గ్రామీణ వర్క్సు కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. జిల్లాలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వున్నట్టు ఆయన తెలియజేస్తూ, నీటికొరత పనుల్ని పరిష్కరించడానికి అవసరమైన తర్వలో నీటి సరఫరాకు ప్రభుత్వం 4లక్షలు మంజూరు చేసిందని అన్నారు.

జిల్లాలోని అన్ని గ్రామాలలోను, పశువుల వారు చేయడం క్యూయల్ పద్ధతి వున్నదని, చిన్న చిన్న మొత్తాలకు చిత్తూరుకు, చంద్రగిరికి కంట్రాక్టర్లు వెళ్ళడంలో, చాల బాధలకు గురయి పనులు చేయించడానికి కంట్రాక్టర్లు ఉత్సాహంతో ముందుకు రావడం లేదని కొందరు సమితి అధ్యక్షులు శ్రీ డి. బత్తిరెడ్డి తెలిపారు.

కాళహస్తి సమితి అధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డి జర్నలిస్టులతో మాట్లాడుతూ, కరవు నివారణ పనులను డిసెంబరునుంచి మార్చివరకు పొడిగించవలసిన, నీటి పనుల లో నీరు తగ్గిన తరువాత ఆ కార్యక్రమాలను ఈ నిధులకింద పూర్తిచేయనిదే, రాబోవు కాలానికి ఇది రోడ్డువేయని, రిగ్గులను జనవరి తరువాత పంపి బావులను లోతుచేసే పనిని పూర్తి చేయించవలసిన కోరారు.

పలమనేరు సమితి పశ్చిమప్రాంతం పర్యటనలో కొనసమ్మతులు శ్రీ ఎం. ఎం. మిల్లులు మంజూరు చేయడం జిల్లా పరిషత్తు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము

ప్రజాపనులు (రహదార్లు-భవనములు) శాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము

జాతీయ రహదారి సర్కిలు నెల్లూరు

టెండర్ నోటీసు

నం. 13/72-73 తేదీ 13-10-72.

నీలు వేసిన టెండర్లు లంప్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదార్లు భవనములు శాఖ జాతీయ రహదారి సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ దిగువ సూచించిన పనులకు వాటిపైనుగా సూచించిన ప్రకారము రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి 22-11-72 మధ్యాహ్నం 3 గం॥ నెల్లూరులోని వారి ఆఫీసువద్ద తీసుకొనబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము నివిలు పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగా రిజిస్టరైనట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్లు వారి యొక్క ఘనతను ధృవపరచుచూ, సూపరింటెండింగు ఇంజనీరు వారికి తృప్తికరమైన దాఖలా చూపవలెను.

వ.నెం.	పని పేరు	పనికి సంబంధించిన జాతీయ రహదారి డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు కరీదు అమ్మకం మన్నుతోపాటు	ధరావతు రొక్కము	పనిపూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హతకల్గిన కంట్రాక్టు తరగతులు
1.	మద్రాసు-కలకత్తా జాతీయ రహదారి నెం-5 మైలు 125/3 వద్దగల మైనరు బ్రిడ్జి పునర్నిర్మాణము (మొదటిపిలుపు)	కావలి	51-50	2 000	6 నెలలు	3 తరగతి
2.	మద్రాసు-కలకత్తా జాతీయరహదారి నెం-5 మైలు 114/3 వద్దగల మైనరు బ్రిడ్జి పునర్నిర్మాణము (2 వ పిలుపు)	కావలి	41-55	7,000	6 నెలలు	3 వ తరగతి
3.	మద్రాసు-కలకత్తా జాతీయరహదారి నెం-5 మైలు 205/3 వద్దగల మైనరుబ్రిడ్జి పునర్నిర్మాణము (2 వ పిలుపు)	ఒంగోలు	51-50	1,550	6 నెలలు	3 వ తరగతి
4.	మద్రాసు-కలకత్తా జాతీయరహదారి నెం-5 మైలు 207/3 వద్దగల మైనరుబ్రిడ్జి పునర్నిర్మాణము (2 వ పిలుపు)	ఒంగోలు	51-40	1,550/-	6 నెలలు	3 వ తరగతి

టెండరు షెడ్యూలు కొరువారు దరఖాస్తులు 10-11-72 సాయంత్రం 5 గం॥ లోగా సూపరింటెండింగు ఇంజనీరు — జాతీయ రహదారి సర్కిలు (రహదార్లు-భవనములు) నెల్లూరు వారికి చేరవలెను. టెండరు షెడ్యూలు బరువు 4 వ కాలమలో చూపిన విధముగ అయా పనులకు సంబంధించిన 3 వ కాలములో చూపించిన వర్క్సుయిడ్ ఇంజనీరు (రహదార్లు-భవనములు) గారిచు రహదారి డివిజను వారి ధాలాను III Other Remittances ఎడ్డురకు జమ చేసిన చలాను మాత్రము జత చెయవలెను.

టెండరు షెడ్యూలు ఇరువు ఏ పరిస్థితులలోనూ తిరిగి ఇవ్వబడదు.

టెండరు డాక్యుమెంటు చదువుటకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము పని చేయు కాలములో 15-11-72 నుండి 13-11-72 వరకు పొందవచ్చును. పోస్టు ద్వారా పంపబడదు.

(సం) వి. రామారావు,
సూపరింటెండింగు ఇంజనీరు.
జాతీయ రహదారి సర్కిలు
నెల్లూరు.

నాగార్జున సాగర్ ఎడమ కాల్వకింద దాళ్వాసాగుకు నీరు

మెట్టపైరుకు మాత్రమే ఇవ్వనున్నట్టు అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూర్‌నగరు, అక్టోబరు 26— దాళ్వా పంటకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింది అయకట్టుకు మెట్ట పైరులకు మాత్రమే నీరు ఇవ్వగలమని చీఫ్ ఇంజనీరు శ్రీ బాల కృష్ణ అయకట్టు రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె. వి. రెడ్డికి స్పష్టీకరించారు.

రెండవ పంట విషయమై సాగరు నీటి కొరకు రైతాంగం అతురతను అధికారి దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని తెలిపారు.

నాగార్జునసాగరు జలాశయంలో గత సంవత్సరం సవందరు 16 వ తేదినాటికి డామ్ మీదినుంచి దాదాపు రెండున్నర అడుగుల నీరు ప్రవహిస్తుండేదని, ఈ సంవత్సరం ఈనెల మధ్యనాటికే డామ్ మీదినుంచి నాలుగు అంగుళాల నీరు ప్రవహిస్తున్నదని, సవందరు నెలాఖరువరకు దక్షిణ కోతకు వస్తున్నది కనుక నీటి లెవెల్ ఇంకా పడిపోయే అవకాశమున్నదని చీఫ్ ఇంజనీరు వివరించారు.

అందువలన డిసెంబరు మొదటి వేదినుంచి పదిహేనవ తేదీ వరకు కాల్వలకు మూసివేసి తరువాత మళ్ళీ అవసరమైతే మిగిలిన వర్షాలు అయినా పడక అవసరమైతే మిగిలిన వర్షాలు అయినా, పెద్ద పెదులకు నీరు తంచివ్వవలసిన తప్పనిసరి అవసరమైతే మిగిలిన వర్షాలు అయిన తెలిపారు.

చేవరకొండ తాలూకాలో 16 లక్షల ఖర్చుతో గ్రామీణ వర్క్సు కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. ఈ గ్రామీణ వర్క్సు కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. జిల్లాలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వున్నట్టు ఆయన తెలియజేస్తూ, నీటికొరత పనుల్ని పరిష్కరించడానికి అవసరమైన తర్వలో నీటి సరఫరాకు ప్రభుత్వం 4లక్షలు మంజూరు చేసిందని అన్నారు.

జిల్లాలోని అన్ని గ్రామాలలోను, పశువుల వారు చేయడం క్యూయల్ పద్ధతి వున్నదని, చిన్న చిన్న మొత్తాలకు చిత్తూరుకు, చంద్రగిరికి కంట్రాక్టర్లు వెళ్ళడంలో, చాల బాధలకు గురయి పనులు చేయించడానికి కంట్రాక్టర్లు ఉత్సాహంతో ముందుకు రావడం లేదని కొందరు సమితి అధ్యక్షులు శ్రీ డి. బత్తిరెడ్డి తెలిపారు.

కాళహస్తి సమితి అధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డి జర్నలిస్టులతో మాట్లాడుతూ, కరవు నివారణ పనులను డిసెంబరునుంచి మార్చివరకు పొడిగించవలసిన, నీటి పనులలో నీరు తగ్గిన తరువాత ఆ కార్యక్రమాలను ఈ నిధులకింద పూర్తిచేయనిదే, రాబోవు కాలానికి ఇది రోడ్డువేయని, రిగ్గులను జనవరి తరువాత పంపి బావులను లోతుచేసే పనిని పూర్తి చేయించవలసిన కోరారు.

పలమనేరు సమితి పశ్చిమప్రాంతం పర్యటనలో కొనసమ్మతులు శ్రీ ఎం. ఎం. మిల్లులు మంజూరు చేయడం జిల్లా పరిషత్తు పాల్గొన్నారు.

'సామరస్య ధోరణిలో సమస్యకు పరిష్కారం'

రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తూరు, అక్టోబరు 26— రాష్ట్ర విద్యుత్తు కి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ హెచ్. రామచంద్రమూర్తి ముల్కీ నిబంధనలు సమైక్యతా రాష్ట్ర నిర్మాణానికి గొడ్డలి పెట్టు వంటివని, సమైక్యత పేరిట ఆంధ్రులకు అన్యాయం జరగడం తమ యూనియన్ సహించలేదని, ఒక ప్రాంతం ప్రజలకు అన్యాయం అందరికీ అన్యాయమేనని, ముమ్మందు రాష్ట్ర, కేంద్ర పరిశ్రమలు ముల్కీ నిబంధనలకు లొంగిపోగిలవని అందోళనను వ్యక్తపరిచారు.

ఆత్మగౌరవం కోల్పోయి ఆంధ్ర ఉద్యోగులు తెలంగాణా ప్రాంతంలో పనిచేయవలసినదం ధావ్యం కాదని. స్వరాష్ట్రంలోనే ఆంధ్రులు తిరస్కరించబడడం మున్ముందు విపరీత పరిణామాలకు దారితీయగలదని ఆయన వివరించారు.

ఆంధ్ర, తెలంగాణా ఇరు ప్రాంతీయులు సామరస్య ధోరణిలో ఈ సమస్యను పరిష్కరించుకోగలిగినవారే దక్కత సాధ్యమని ఆయన నొక్కిచెప్పారు.

విజయనగరం హరిజన యువజన సదస్సులో సూచన

విజయనగరం, అక్టోబరు 26— పట్టణ హరిజన సమాజవాది యువజన వారి అధ్వర్యాన పట్టణంలోని హరిజన తదితర వెనుకబడిన వర్గాల ప్రతినిధులు, యువజన సంఘం సభ్యులతో కూడిన సదస్సు ఇక్కడ జరిగినది.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించవలెనని వీరు సూచించారు.

శ్రీయుతులు ఎ. ఏ. ఆర్. మూర్తి, దొంగల అప్పలస్వామి, పి. బంగారయ్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ గుడివాడ స్వామి సదస్సుకు అధ్యక్షతవహించారు.

శాసనసభ్యుని విజ్ఞప్తి

నెల్లూరు, అక్టోబరు 26— రాష్ట్రపాడు చెందిన శాసనసభ్యులు శ్రీ సువ్వారి వెంకటరత్నంనాయుడు ఈ క్రింది విధంగా తెలియచేశారు:

"ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఒక అశనిపాతమైనది. ముల్కీ నిబంధనలు తప్పనిసరి కాని, సమైక్యాంధ్ర రాష్ట్రంలో న్యాయి సమ్మతమైనవి కావని ప్రాజ్ఞులందరికి తెలిసినదే.

దీనిపై తలకొక రీతిగా ఆంధ్ర ప్రాంతాల నాయకులు తీవ్రస్థాయిలో ప్రకటనలు చేయడం శోచనీయం. ఆంధ్ర ప్రాంతం వారికి అన్యాయం జరుగుతున్నదని ఆంధ్ర ప్రాంతం వారు. పట్ట సమ్మతమైన తమ హక్కులను ఈషద్యాత్రం అవకోదం కలిగినా సహించలేమని తెలంగాణావారు పట్టుబడితే రాష్ట్ర పరిస్థితులు ఎలా పరిణమించి, మానవత మెలావుండగలదో అనూహ్యం.

ఈయాదిరి ఎరుపు పట్టును వారు నిగ్రహించి దాని ధోరణిలోనే ప్రత్యేకాంధ్ర, తెలంగాణాలను విభజించమని కోరితే సమంజసంగా వుండగలదు.

అలాకాక, సమస్యఆంధ్రప్రదేశ్‌నుని ఎవరికి అపకారం జరగని విధంగా వ్యవహరించవలసియుంటే, విశాలాంధ్ర వల్లనే వాంఛ వుందే నాయకు లందరు తగు సలహాల నిచ్చి రాష్ట్రాన్ని క్రమత శ్రేష్ఠి దిశ నుంచి దాటించడానికి ప్రయత్నించాలి.

ముఖ్యమంత్రి ఉదాసీనంగావున్నట్టు అనుకొన పనిలేదు. త్వరలోనే అందరి అభిప్రాయాలను తీసికొని సమైక్యతకు భంగం వాటిల్లని సమంజసమైన నిర్ణయం చేయగలరని ఆశిస్తున్నాను.

ఆంధ్ర ప్రాంతాల ప్రజలు సహనంలో సదస్సు ను పరిష్కరించుకోవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

"ముల్కీ నిబంధనలను వెంటనే అమలుపరచాలి"

ఏలూరు, అక్టోబరు 26— టి. డబ్ల్యు. టి. ఎస్. జి ఓస్ నాయకులు తరగతి ఉద్యోగులు 23 వ తేదీన జిల్లా టీచర్సు యూనియన్ ప్రెసిడెంట్ ఆర్. బి.డి.సింగ్ అధ్యక్షతన సమావేశమై ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుసవరిస్తూ తీర్మానించారు.

వెంటనే ముల్కీ నిబంధనలను అమలులోకి తెవలనని వీరు కోరారు.

ఈ సమస్యపై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి కార్యాచరణ సంఘాన్ని కూడా ఏర్పాటుచేయనున్నట్టు తెలిపారు.

సమావేశంలో టి. ఎస్. టి. ఓ. అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యరావు, పరకాల సమితి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటయ్య పాల్గొన్నారు.

విజయవాడ సిటీ కాంగ్రెసు పర్యవేక్షక ధోరణి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 26— విజయవాడ సిటీ కాంగ్రెసు పర్యవేక్షక ధోరణి అధ్యక్షులు శ్రీ ముదిరి వెంకటేశ్వరరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు పరిశీలించి రాష్ట్ర సమైక్యానికి ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడకుండా తగు నిర్ణయం చేయగలరని ఆశిస్తున్నాను.

ఆంధ్ర ప్రాంతాల ప్రజలు సహనంతో వ్యవహరించవలసియుంటే, విశాలాంధ్ర వల్లనే వాంఛ వుందే నాయకు లందరు తగు సలహాలు నిచ్చి రాష్ట్రాన్ని క్రమత శ్రేష్ఠి దిశ నుంచి దాటించడానికి ప్రయత్నించాలి.

ముఖ్యమంత్రి ఉదాసీనంగావున్నట్టు అనుకొన పనిలేదు. త్వరలోనే అందరి అభిప్రాయాలను తీసికొని సమైక్యతకు భంగం వాటిల్లని సమంజసమైన నిర్ణయం చేయగలరని ఆశిస్తున్నాను.

ఆంధ్ర ప్రాంతాల ప్రజలు సహనంతో వ్యవహరించవలసియుంటే, విశాలాంధ్ర వల్లనే వాంఛ వుందే నాయకు లందరు తగు సలహాలు నిచ్చి రాష్ట్రాన్ని క్రమత శ్రేష్ఠి దిశ నుంచి దాటించడానికి ప్రయత్నించాలి.

ముఖ్యమంత్రి ఉదాసీనంగావున్నట్టు అనుకొన పనిలేదు. త్వరలోనే అందరి అభిప్రాయాలను తీసికొని సమైక్యతకు భంగం వాటిల్లని సమంజసమైన నిర్ణయం చేయగలరని ఆశిస్తున్నాను.

"రైళ్ళపై దాడి జరగలేదు"

కడప పోలీస్ సూపరింటెండెంటు ప్రకటన

కడప, అక్టోబరు 26— ముల్కీ నిబంధనలపై సుప్రీం కోర్టుతీర్పుకు వ్యతిరేకంగా సమ్మెచేస్తున్న విద్యార్థులు రైళ్ళపై దాడి చేసినట్టు వస్తున్న వార్తాపత్రికలు ప్రచురించిన వార్త నిజంకాదని అట్టి సంఘటనలు జరగలేవని కడప పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. సి. ద్వివేది నే డొక ప్రకటనలో పేర్కొన్నారు.

కడప పరిసరాలలో ఏ రైలును ఎట్టి నష్టం జరగకుండా చూసేటి స్థానికదళాలకు రోడు అదనపు రక్షణదళాలను నిదు మించినట్టు ఆయన వివరించారు.

రైళ్ళు, ప్రయాణికుల రక్షణకు తమ అధికారులు చక్కగా పని చేశారని ఆయన అన్నారు.

కడప అర్బన్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. తత్రవర్తి నైపుణ్యంతో వ్యవహరించి, రైళ్ళ పంచరెవన్లు రెండు వందల మంది విద్యార్థులను అదుపు చేయగలిగారు మద్రాస్ ఎక్స్‌ప్రెస్ ఎట్టి అటంకం లేకుండా స్టేషన్ చేరడానికి తోడ్పడ్డారు.

ఎక్స్‌ప్రెస్ వచ్చు సమయానికి వంతెనపైకి వచ్చిన విద్యార్థులు పోలీస్ అధికారుల హెచ్చరికలు లేనట్టయితే ఎలుపుగాయాలకు గురి కావలసి వచ్చేది.

రామకృష్ణ జూనియర్ కాలేజి, హైస్కూలలోని విద్యార్థులు నిన్న మూడవ రోజున కూడా సమ్మె కొనసాగించారు.

విజయవాడ, అక్టోబరు 26— విజయవాడ పట్టణపు వర్తకులు శ్రీ సిద్ధిపల్లి కంటయ్యగారి ఆధ్వర్యంలో పట్టణపు ముఖ్యులు, కొందరు న్యాయవాదులు అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం 29 వ తేదీ రాత్రి పటమటలో సమావేశం కావడం ఆనవాయితీగా కలిగింది.

శంకుస్థాపన నెహ్రూ చేసినా...

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, అక్టోబరు 26— చిత్తూరు జిల్లా కాళహస్తి నెహ్రూ రోడులో 1936లో అప్పటి అఖిల భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గాంధి భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అంతటితోనే అది ఆగిపోయింది.

అప్పటిలో ఇందులు కృషిచేసిన న్యాయవాది శ్రీ ఆర్. వి. సుబ్బారావు ఆ భవనం మొదటి హాలును పూర్తిగా కట్టడానికి ఇప్పుడు ధన సహాయం చేశారు.

దీనిలో ఈ నెల 20 వ తేదీన శ్రీ వి.ఎస్. నెహ్రూప్రసాద్ ఆ కట్టడపు పనికి తిరిగి శంకుస్థాపన చేశారు.

తీర్పు అమలుకు మంచిర్యాల విద్యార్థుల విజ్ఞప్తి

మంచిర్యాల, అక్టోబరు 26— మొన్న స్థానిక కళాశాల, జిల్లా పరిషత్తు హైస్కూలు, ఐ. టి. ఐ హిందీ స్కూలు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పు అమలుపరచవలెనని, నాన్-ముల్కీ ఆంధ్ర ఉద్యోగులను బదిలీ చేయవలెనని నినాదాలిస్తూ వీరు ఊరేగారు.

ముల్కీ తీర్పు అమలుకు ఎలాంటి కార్యం జరిగినా సహించేదిలేదని, అమలుకు ఎలాంటి త్యాగానికయినా సంసిద్ధమే అని వీరు తీర్మానించారు.

ఊరేగింపులో మంచిర్యాల కళాశాల పూర్వ విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

ప్రమిత్రం వారు ఈ విషయంలో నిష్పక్షం వహించి, ముల్కీ నిబంధనలను అమలుపరచలేకపోతే, ప్రత్యేక తెలంగాణా ఉద్యమంకంటె ఇది తీవ్రరూపం దాలుస్తుందని కూడా వీరు హెచ్చరించారు.

రాజంపేట విద్యార్థుల సమ్మె

రాజంపేట, అక్టోబరు 26— కడపజిల్లా రాజంపేటలో ప్రభుత్వం జూనియర్ కాలేజి, హైస్కూలు విద్యార్థులు 23 వ తేదీనుంచి ముల్కీ నిబంధనలపట్ల నిరసన తెలుపుతూ నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

23 వ తేదీ మధ్యాహ్నం మద్రాసు — దాదర్ ఎక్స్‌ప్రెస్సును మూడు గంటలసేపు, 24 వ తేదీ ఆదివారం దొండాయి - మద్రాసు జనతాను గంటసేపు వీరు నిలిపివేశారు.

వివాహ మహోత్సవం

ఖమ్మం, అక్టోబర్ 26— విజయవాడకు చెందిన శ్రీ తుర్లపాటి హనుమంతరావుగారి జ్యేష్ఠ కుమారుడు చిరంజీవి వెంకట సాంబశివరావుకు, ఖమ్మంకు చెందిన శ్రీ కె. వి. శ్రీనివాసరావుగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి జయశ్రీకి మొన్న ఇక్కడ వర్తక సంఘం భవనంలో వైభవోపేతంగా వివాహం జరిగింది. పలువురు ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

వర్గీకృత ప్రకటనలు

వైద్యము

చిన్నతనములో తెలియకనిచేసిన పొరబాట్ల వలన నరములు బలహీనతకలిగి, యౌవన శక్తిని కోల్పోయి దాంపత్య సుఖాన్ని పొందలేకపోయాను సంప్రదించండి.

డా॥ వి. వి. ఎస్ ప్రసాదరావు,
కోటవారిబిల్డింగ్సు, వెల్లంపల్లి ఎదుట,
గాంధీనగరం విజయవాడ-3.

వేలం ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయం
కంకిపాడు, తే: 27-10-72
Roc. No 687/72 A3

కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామపంచాయతీ ఏరియాలోగల పెద్ద చెరువులోని చేపల వేలం తేదీ 30-4-73 తేదీ వరకు పట్టుకొనుటకు కంకిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తేది 3-11-72తేది శుక్రవారం సాయంత్రం 3-00 గంటలకు కార్యనిర్వాహక అధికారిచే గాని లేక వారి అనుమతిలోని వారిచే గాని బహిరంగముగా వేలం చేయబడును. గత ధరావతు చెల్లించి బోటీలో పాల్గొనగలరు. మిగతా వివరములు ఆఫీసు పనివేళల్లో చేరుండు తెలియకొనవచ్చును.

1. పై చెప్పబడిన చేపల ధరావతు ప్రారంభపు అడ్వాన్సుగా చెల్లించే హామీ (తే 30-4-73 రు 100.00

N. B: పాట రూ 1000/-ల మీద ప్రారంభించబడును

(సం) వి. వెంకటేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
కంకిపాడు గ్రామపంచాయతీ

చెరకు అధికోత్పత్తికి కేంద్రం నూతన పథకం

అయిదవ ప్రణాళికలో రూపొందించినట్టు అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ వర్మ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

దేశంలో చెరకు పంటను పెంచి, పంచదార ఉత్పత్తిని అధికం చేసే నిమిత్తం కేంద్రం అయిదవ ప్రణాళికలో ఒక పథకాన్ని రూపొందించింది.

ఈ విషయాన్ని అఖిలభారత చెరకు అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ వీరేంద్రవర్మ ప్రకటించారు.

ఈ పథకంకింద మేలుజాతి చెరకు విత్తనాన్ని అభివృద్ధిచేసి, చెరకు పంటలో శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెడతారు. పంచదార ఫ్యాక్టరీ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను అభివృద్ధిచేయడానికి రోడ్లు నిర్మిస్తారు.

అయిదవ ప్రణాళికాంతానికి పంచదార ఉత్పత్తి 60 లక్షల టన్నులు. చెరకు ఉత్పత్తి 17 కోట్ల టన్నులదాకా ఉంటుందని శ్రీ వర్మ చెప్పారు.

చెరకు ఉత్పత్తికి అయ్యే ఖర్చు, లాభంలో హేతుబద్ధంగా కొంతభాగం, ఈ రెండు కలిపి ఆ ప్రాతిపదికపై చెరకు కనీస ధరను నిర్ణయించాలని శ్రీ వర్మ అన్నారు.

చెరకు కొనుగోలు పన్నును సాధారణ ఆదాయంలో భాగంగా రాష్ట్రాలు పరిశీలిస్తున్నాయని శ్రీ వర్మ అన్నారు.

ఈ పన్నులో వచ్చే ఆదాయంలో 50 శాతాన్ని చెరకు పరిశ్రమ అభివృద్ధికి ఖర్చు చేసే విషయాన్ని కొన్ని రాష్ట్రాలు ఇప్పుడు పరిశీలిస్తున్నాయని కూడా ఆయన చెప్పారు.

31 నుంచి రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, అక్టోబరు 26— ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఇంటర్‌మీడియెట్ పరీక్షలు అక్టోబరు 31 వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని నిన్న ఇక్కడ ఇంటర్‌మీడియెట్ బోర్డు ప్రకటించింది

సేలంలో స్టేట్ బ్యాంకిలో అక్టోబర్ 25 వ తేదీన పట్టపగలు దోపిడీ చేయడానికి ప్రయత్నించిన ఇద్దరిలో ఒకనిని పోలీసులు అరెస్టు చేశారు.

ఖమ్మం జిల్లా అంజనాపురం ప్రకాశం నగర్ లంబాడీ కాలనీకి రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

ఆంధ్ర ప్రాంతంలో పెక్కుచోట్ల విద్యార్థుల సమ్మెల

బందరులో సమ్మె ప్రారంభం

అంధ్ర జాతీయ కళాశాల విద్యార్థులు 1500 మంది, హిందూ కళాశాల విద్యార్థులు 1950 మంది, నోబుల్ కళాశాల విద్యార్థులు 1100 మంది నేడు ఇక్కడ నిరవధికంగా సమ్మె ప్రారంభించారు.

ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని కోరుతూ మోటారు వాహనాలను ఆపి వాటి మీద వ్రాశారు.

జిల్లాలో పలుచోట్ల సమ్మె ప్రశాంతంగా జరిగినట్టు ఇక్కడ పోలీసు కార్యాలయ వార్తలు అందాయి.

రాజమండ్రి

ముల్కీ నిబంధనలవల్ల సుప్రీంకోర్టు తీర్పునగా పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు నేడు జరిగితుటను బహిష్కరించారు. మునిసిపల్ హైస్కూళ్ళు, ప్రైవేటు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవింగ్ కాలేజి, ప్రభుత్వ దాలి కల పాఠశాల, రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల, సంస్కృత కళాశాలలు నేటి సమ్మెలో పాల్గొన్నాయి.

వి.టి. జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థులుగా నిన్న జరిగితుటను బహిష్కరించి, ఊరేగింపుగా లారీపై వెళ్ళి ఇతర విద్యా సంస్థలచే కూడా సమ్మె చేయించారు. స్థానిక ప్రభుత్వ కళాశాల. విద్యార్థులు కూడా నేటి మధ్యాహ్నంనుంచి సమ్మెలో చేరారు.

మంగళగిరిలో

విద్యార్థి సంఘాల ఆదేశానుసారం స్థానిక చింతక్రింద కనకయ్య సెకండరీ స్కూలు విద్యార్థులు సుమారు 1300 మంది ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నేడు సమ్మె జరిపారు.

భీమవరం

స్థానిక డి. ఎన్. ఆర్. కళాశాలకు చెందిన రెండు వేలమంది విద్యార్థులు నేడు సమ్మె జరిపారు. వారు వీధులలోకి ఊరేగింపుగా వెళ్ళి నినాదాలుచేస్తూ ప్రదర్శనలు జరిపారు. తర్వాత వారితో ఇతర సంస్థల విద్యార్థులు కూడా కలిశారు.

ఎటనీతి ప్రశాంతంగానేవుంది. కోర్కెలు ఆమోదించేవరకు విద్యార్థులు నిరవధిక సమ్మె చేస్తారని తెలుస్తున్నది.

జగ్గయ్యపేట

ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని కోరుతూ స్థానిక శ్రీమతి గంటేల కనకమ్మ కళాశాల విద్యార్థులు నిన్నటినుంచి సమ్మె ప్రారంభించారు.

గెంటేల వెంకటజగ్గయ్య పంతులు ఎరిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా నేడు సమ్మె ప్రారంభించారు. ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని వారు కోరుతున్నారు.

బొన్నూరులో దిష్టిబొమ్మ దహనం

ముల్కీ నిబంధనల అమలుకు నిరసనగా ఇక్కడి అన్ని కాలేజీలు, హైస్కూళ్ళు, ప్రాథమిక పాఠశాలలు నేటినుంచి సమ్మె ప్రారంభించాయి.

విద్యార్థులు నేడు ఊరేగింపు జరిపి, జి. టి. సి. సెంటర్ వద్ద ముఖ్యమంత్రి బొమ్మను తగలబెట్టారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు.

తొలుత విద్యార్థులు శ్రీ సుబ్బారాయుడు నేతృత్వంలో సమావేశమై రాజధానిలో ఉద్యోగాలకు సంబంధించి ఆంధ్రులకు జరుగుతున్న అన్యాయంపై విచారం వెలిబుచ్చుతూ తీర్మానం ఆమోదించారు.

విశాఖపట్నం

ముల్కీ నిబంధనలు సక్రమమేనంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా స్థానిక ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన సైన్సు, ఆర్ట్స్ కాలేజి, వి. ఎస్. కృష్ణ ఆర్ట్స్ కాలేజి, మిషెన్ ఎ వి. ఎస్. కాలేజీల విద్యార్థులు ఎనిమిది వేలమంది నేటి నుంచి సమ్మె ప్రారంభించారు.

గుంటూరు

ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విద్యాలయాల విద్యార్థుల నిలువుమేరకు గుంటూరు పట్టణంలోని అన్ని కళాశాలల విద్యార్థులు నేడు సమ్మె జరిపారు.

విద్యార్థులు లారీలో వినాదాలుచేస్తూ అన్ని కళాశాలలకు వెళ్ళి మూసివేయించారు.

కాకినాడ

కాకినాడ పి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా కొన్ని హైస్కూళ్ళ విద్యార్థులు కూడా సమ్మె ప్రారంభించారు.

ముల్కీ నిబంధనలు రాష్ట్ర సమైక్యతకు అర్థంకి అని విద్యార్థి నాయకులు అంటున్నారు.

ఈ సమస్యపై కేంద్రం జోక్యం చేసుకోవాలని వారు కోరారు.

ఏలూరులో ముఖ్యమంత్రి సమావేశానికి ఇక్కడి విద్యార్థి నాయకులు హాజరయ్యారు. సమ్మె చేయవద్దని సలహా ఇచ్చినప్పటికీ, నేటినుంచి వీరు సమ్మె ప్రారంభించారు.

ముఖ్యమంత్రి ప్రకటనదృష్ట్యా, సమ్మెను ఈ నెల 29 వ తేదీవరకు ప్రశాంతంగా కొనసాగించాలనని విద్యార్థి నాయకులు ప్రకటించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పీకింగ్ అక్టోబర్ 25— నాలుగు రోజులుగా పీకింగ్. అది తర నగరాలలో భూమి అడుగున షెల్టర్లు నిర్మించేపని రాత్రి పూర్తి అయింది.

అణుబాంబుతోగాని లేదా సంప్రదాయక యుద్ధ ఆయుధాలతోగాని మోరమైనదాడి జరిగినప్పుడు పట్టణాలలోని మొత్తం ప్రజానీకానికి ఈ షెల్టర్లు రక్షణ కల్పించగలవని చైనా అధికారులు ప్రకటించారు.

ప్రతి పాఠశాల, ఫ్యాక్టరీ, రెస్టారెంట్, సినిమాహాలు, నాటక మందిరాలు, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలకు ఈ భూగర్భ రక్షణ గృహాల ప్రవేశద్వారాలు వున్నాయి. అయితే, ఈ భూగర్భ గృహాలు ఎక్కడ వుంటాయో, వాటిని ఎలా ఉపయోగించాలో తెలిసిన రక్షణ పొందినవారు వుంటారు.

మందిగాలి వెలుతురుగల సొరంగాలకు ప్రవేశ ద్వారాలు అనుసంధింపబడి వుంటాయి. పీకింగ్, ఇంకా చైనాలోని అత్యంత జననిబిడ్డమైన నగరాలలో భూమికి ఎనిమిది మీటర్లు (సుమారు 24 అడుగులకు సమానం) దిగువన ఈ సొరంగాలు, భూగర్భ గృహాలు వుంటాయి.

చైనా అధికారులు రాయిటర్ విలేకరులను పీకింగ్‌లోని ఒక బస్టాండు కాణాకి తీసుకువెళ్ళారు. దానితో చైనీయులందరికీ ఆశ్చర్యం వేసింది. అక్కడ నుంచి వారిని అడుకాణంలో రహస్యంగా నిర్మించబడిన మెట్లమీద నుంచి దిగువన భూమిలోకి తీసుకొని వెళ్ళారు.

అనంతరం విలేకరులతో చైనా అధికారులు మాట్లాడారు. సొరంగాలలో విప్లవ సంగీతం సేవ్యంలో వినవచ్చింది. అక్కడ వున్నంత సేపు అధికారులు షెల్టర్ల రక్షణ గురించి చెప్పారు.

నిబంధన నిధికి

నరు. ప్రముఖ సినీనటుడు కించి విధంగా ప్రకటించారు:

"ఆంధ్రప్రదేశ్‌లో ఎలుచోట్ల పరిస్థితులు ఏర్పడిన సంగతి అందరికీ తెలిసినదే. ఉలస చిత్రకళాకారుడుమైన నేనును ప్రజలలో ఒకరమే కనుక సాటి ప్రజానీకానికి వాటిల్లిన కష్టంలో పాలుపంచుకొని, వారికి సహాయపడవలసిన బాధ్యత మాపై వున్నది. అందునిమిత్తం విజయవాడ, తెనాలి, గుంటూరు, రాజమండ్రి పట్టణాలలో, హైదరాబాద్ నగరంలో ఓపెన్ ప్రదర్శనలను ఇవ్వడానికి నిశ్చయించాము.

"ఈ ప్రదర్శనలకొరకు అమ్మే టిక్కెట్లను ఒరిజినల్ కొని కరవు బాధితులను ఆదుకోవలసినదిగా కోరి విక్రయిస్తున్నాను. ఈవిధంగా ప్రదర్శనలద్వారా వసూలయిన మొత్తాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ద్వారా కరవుకు గురైన పోదర ప్రజానీకానికి అందచేస్తాను."

ఈ కార్యక్రమాలు విజయవాడలో 28వ తేదీన ప్రారంభం అవుతాయి. కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జి కుమారస్వామిరెడ్డి విజయవాడలో జరిగే కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథిగా రాష్ట్రరవాణా శాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి వాల్గొంటారు. "పద్మశ్రీ" ఎన్. టి. రామారావు పథకం ప్రారంభిస్తారు.

ఓపెన్ కార్యక్రమాలలో నాతోపాటు సర్వశ్రీ ఎస్. వి. రంగారావు, గుమ్మడి, జగ్గయ్య, శోభన్‌బాబు, సావిత్రి, జమున, విజయనిర్మల, సరోజాదేవి, కాంచన, రాజనులోచన, రామకృష్ణ, కృష్ణంరాజు, పద్మనాభం, గీతాంజలి, ఎం.రేలంగి, ప్రభాకర రెడ్డి, సత్యనారాయణ, కాంతారావు, రాజబాబు, అల్లు రామలింగయ్య, నాగేశ్వరరావు, మిక్కిలినేని, రావుగోపాలరావు, జగ్గారావు, రమాప్రభ, సంధ్యారాణి, కిలారాణి, రాజాకుమారి మొదలయిన నటీ నటులంతా పాల్గొంటారు.

శ్రీ ఎస్. జగన్నాథ్ కాలధర్మం

విజయవాడ, అక్టోబర్ 25— తదనచిత్ర దర్శకుడు, రచయిత శ్రీ ఎస్. జగన్నాథ్ గత రాత్రి ఇక్కడి కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు.

శ్రీ జగన్నాథ్ తెలుగు చిత్ర రంగంలో దాని తొలిదశలోనే ప్రవేశించారు. శ్రీ బద్దిరి రాఘవ నటించిన "ద్రౌపది మాన సంరక్షణం" చిత్రానికి అయన దర్శకుడు. తర్వాత "తాడుమాలు" "భలే పెళ్ళి" "శ్రీకృష్ణ రాయబారం" మొదలైన తెలుగు చిత్రాలు; "అహాతి", "సంతజ్ఞానేశ్వర్" మొదలైన కొన్ని దక్షిణాది చిత్రాలను అయన తెలుగు తెరకు అందించారు. కొన్నితమిళ చిత్రాలకు కూడా అయన దర్శకత్వం వహించారు

ప్రముఖ కళా రచయిత్రి శ్రీమతి కల్యాణ సుందరి జగన్నాథ్ అయన భార్య.

బందరులో నిషేధాజ్ఞలు

బందరు, అక్టోబరు 25— కాలేజి విద్యార్థుల ఆందోళన దృష్ట్యా నేటి నుంచి నవంబరు రెండవ తేదీ వరకు పట్టణంలో ప్రదర్శనలు, ఊరేగింపులు నిషేధిస్తూ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. యు. పుల్లారెడ్డి ఉత్తర్వు జారీచేశారు.

అనుబంధ కళాశాలన్నీ సమ్మెలో పాల్గొన్నాయి.

నిన్నటినుంచి ఊరేగింపులు, ప్రదర్శనలు నిషేధిస్తూ విశాఖ మునిసిపల్ పరిధిలో 144 సెక్షన్ 30 విధించారు. మరల అదేకాలం వచ్చేవరకు ఈ ఉత్తర్వు అమలులో వుంటుంది.



డిమెక్రాన్ 100: మొక్కలలోని వివిధ భాగములకు వ్యాపించి పక్షము వలన కరిగి చేయబడదు. పేనుబంక, ఆకుముడత, పచ్చనల్లి వంటి కనము ఏర్పెడి పురుగులను శక్తివంతముగా నశింప జేయును. విమానముల ద్వారా స్ప్రేచేయుటకు తగినది.

సుపక్రాన్ 40: మొక్కలలోని వివిధ భాగములకు వ్యాపించును మరియు స్పర్శిక సంహారకశక్తి కలిగి యున్నది. పక్షములవలన కరిగి చేయ బడదు. కనము ఏర్పెడి పురుగులనే కాక వ్రత్తి కాయ తొలుచు పురుగులను, ఎఱ్ఱ నల్లరుగు కూడా అతిశక్తి వంతముగా నివారించును. కాయ తొలుచు పచ్చపురుగులను నివారించుటకు అవసరమైనచో డిడిటి సీబా 50% కలుప వలెను. విమానముల ద్వారా స్ప్రే చేయుటకు కూడా తగినది.

సీబా ఆఫ్ ఇండియా లిమిటెడ్
ఎగ్రో కెమికల్స్ డివిజన్,
పోస్ట్ బాక్స్ నం. 11014, బొంబాయి—20 (బి ఆర్)

సీబా
నివారించుటకన్న
వారించుట మేలు

లభించే స్థలం:

INTERPUB CIBA/C8/72 TE

డిస్ట్రిబ్యూటర్లు :
మెస్సర్స్ శ్రీ రాజేశ్వరి ట్రేడర్స్, రోడు నెం. 27-29-238, గోపాలరెడ్డిరోడ్, విజయవాడ-2. ★ మెస్సర్స్ జయ కెమికల్స్, పట్నంబజారు, గుంటూరు-3
★ మెస్సర్స్ టి. జి. లక్ష్మయ్యశెట్టి & సన్స్, పి. బి. నెం. 28, ఆదోని.
★ మెస్సర్స్ సేవా కార్పొరేషన్, 5-9-31/1, ఓల్డ్‌బస్తీ, హైదరాబాద్-29
★ మెస్సర్స్ కృషి కెమికల్ ఏజన్సీస్, మెయిన్ రోడ్, రాజమండ్రి.
★ శ్రీ రాజేశ్వరి ట్రేడర్స్, రెస్టుహౌస్ రోడ్, భీమవరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రహదార్లు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు, విశాఖపట్నం

టెండరు నోటీసు

నెం. 4/HD-72 తేదీ 11-10-72

నీలువేసిన టెండర్లు ఈ క్రింద తెలుపబడిన పనికి మొదటి, రెండవ మరియు మూడవతరగతికి చెందిన రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి శ్రీ విశాఖపట్టణం రహదార్లు భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసునందు 29-11-72 తేదీ బుధవారం మధ్యాహ్నం 3-00 గంటలవరకు తీసుకొనబడును. మరియు ఆదేరోజు మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము ఎవరి బాకాను కట్టవలసినది	టెండరు షెడ్యూల్ ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	కాంట్రాక్టు కాలము
1.	శ్రీకాకుళం జిల్లా పాలిటెక్నిక్‌కు 135 మంది విద్యార్థులు నివసించుటకుగాను హాస్టలు భవనం నిర్మించుట.	రు. 10,000/-	పైవుల్ బిల్డింగ్స్ డివిజన్ విశాఖపట్నం.	రు. 103-00	18 నెలలు

టెండరు షెడ్యూలు ఖరీదు III Other remittances' ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., ఆర్. & బి విశాఖపట్నం వారి కాతాకు జమకట్టిన చలానా జతపరచి 20-11-72 సాయంత్రం 5 గంటల లోపున శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. రహదార్లు, భవనముల శాఖ, విశాఖపట్నం—13 వారి పేర దరఖాస్తులు చేసుకోవలసినట్లు సంబంధపరచవలెను.

టెండరు షెడ్యూళ్ళు 22-11-72 నుండి 25-11-72 వరకు ఇవ్వబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. అందువలన కాంట్రాక్టర్లు షెడ్యూళ్ళను ఈ ఆఫీసునుండి తీసుకొనునట్లు ఏర్పాటు చేసుకొనవలెను.

(సం) ఎస్. హనుమంతరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
(ఆర్ అండ్ బి) విశాఖపట్నం—13.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, రహదార్లు, భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 1/HD/72. తేదీ 10-10-72

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లంపసమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు భవనముల శాఖ, స్టేటు సర్కిలు విశాఖపట్టణంవారిచే నీలు వేసిన టెండర్లు నవోదు చేయబడిన మొదటి రెండవ, మూడవ తరగతులకు చెందిన మరియు చేయ బొందిన కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. టెండర్లు తేదీ 10-11-72 సాయంత్రం 3-00 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు 3-30 గంటలకు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము ఎవరి బాకాను కట్ట వలసి యున్నది.	టెండరు షెడ్యూల్ ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	పని పూర్తి చేయు కాలము
	మెయిన్ పర్కు గాజువాక వంతెదర్ల విలమంచిలి రోడ్డులో కొత్తూరు గ్రామము దగ్గర కాలువ నదికి అడ్డుగా కాజువే నిర్మించుట				
1.	పట్టణము : ఎలమంచిలి, గాజువాకరోడ్డును, విజయవాడ విశాఖపట్టణం రోడ్డును కలుపుచు ఎలమంచిలి వద్ద బైపాసు రోడ్డును నిర్మించుటకు.	రు. 2,750/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. ఆర్. & బి. విశాఖపట్టణం.	రు. 51-60	6 మాసములు

టెండరు పత్రములకొరకు దరఖాస్తులను శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు, భవనముల శాఖ, స్టేటుసర్కిలు విశాఖపట్టణంవారికి పంపుచు వాటితోపాటు ఎలాను నిర్ణయింపబడిన మొత్తమును పి. డబ్ల్యు. డి. 111 అదర్ రిమిటెన్సు జమకు పైన పేర్కొనబడిన అడ్రసు తెలుపుతూ. అడ్వాన్సుడ్ ఇంజనీరువారికి జమచేసి దీనితో ఎనోదు చేయబడిన డ్రువపత్రమును సబలు పంపుచు తే. 1-11-72 సాయంత్రం 5 గంటల లోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు 4-11-72 నుండి 7-11-72 వరకు సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు, భవనములశాఖ, స్టేటుసర్కిలు, విశాఖపట్టణము వారినుండి పొంద వచ్చును.

శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణముచైనను తగిన నిరసుగా నిరూపించనవసరము లేకయే తమ యిష్టమును బట్టి ఏ టెండరునైనను, తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు.

పట్టి పరిస్థితులలోను టెండరు పత్రములొరకు జవచేసిన సొమ్ము వాపసు చేయబడదు. టెండరు పత్రములు పోస్టులో పంపబడవు.

(సం) ఎస్. హనుమంతరావు,
సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి),
రహదార్లు, భవనములశాఖ స్టేటుసర్కిలు, విశాఖపట్టణం-13.

నేపాలి భాషకు పరిగణన

పరిశీలించగలనని ప్రధాని హామీ

డార్జిలింగ్, అక్టోబర్ 28— నేపాలీ భాషకు రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూలులో చేర్చాలన్న సూచనను సానుకూలంగా పరిశీలించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

వివిధ పార్టీల ప్రతినిధివర్గాలు ప్రధానిని కలుసుకుని భాషా సమస్యపై మెమొరాండాలు సమర్పించారు.

సమస్య పరిష్కారానికి ఆందోళనా విధానాలను విడనాడవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది.

టైనో టైపిస్టు కావలెను

విద్యార్హతలు : ఎస్. ఎస్సెసి/మెట్రిక్యులేషన్

అనుభవము : పార్టహండ్‌లో నిమిషమునకు 100 మాటలు మరియు టైపింగ్‌లో నిమిషమునకు 50 మాటలు వేగము కలిగి 2 నుంచి 4 సంవత్సరములపాటు టైనో గ్రాఫర్‌గా పనిచేసి వుండాలి.

వయస్సు : 30 సంవత్సరముల లోపు.

దరఖాస్తులు బాక్స్ నెం. 1162, C/o. ఆంధ్రజ్యోతి, విజయవాడ-10 కు పంపవలెను.

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

14 వారాలు పండంటి కాపురం

పటమట — దుర్గామహాలో

127 వ రోజు

ఉషశ్రీ వారి

మానవుడు-దానవుడు

శోభన్‌బాబు, శారద

నేడే విడుదల!

గుంటూరు — సరస్వతీ పిక్చర్ ప్యాలెస్‌లో

చలం సమర్పించు శ్రీ రమణ చిత్ర

మట్టిలో మాణిక్యం

దర్శకత్వం : బి.వి. ప్రసాద్. చలం, భానుమతి, జమున.

నాక్షత్ర

Mohmeah's

డాక్టర్స్

టిపుల్ క్రౌన్

శుద్ధ ద్రాక్ష

బ్రాందీ

116 సంవత్సరాల అనుభవంతో పారిస్‌లో తయారు చేయబడిన మోహన్ మీకిన్స్ తయారుచేసిన నాణ్యమయిన ద్రాక్ష పళ్ళనుండి పరిమళంతో, ఉత్సాహాన్ని నేడిపి, అనుభూతిని ఇస్తుంది.

Mohmeah's

హౌస్

1855 నుంచీ సేవచేస్తూంది

DOCTOR'S TRIPLE CROWN PURE GRAPE BRANDY SINCE 1855

750ML

...పైగా గెలుపొందండి

...ప్యులారిటీ పోటీ

...రు బహుమతి పొందగలరు

మీరు చేయవలసినది ?

(నలుగు) నుంచి 19 (ఎంబైనిమిది) వరకుగల అంకెలను ప్రక్క ఖాళీ గడులలో నిండువుగా, అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా మొత్తం 43 (నలభై మూడు) వచ్చునట్లు పూరించవలయును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

మొదటి బహుమతి : ఒక మోటారు సైకిలు లేదా ఒక టెలివిజన్ సెట్ 2వ బహుమతి : (500 లేక అంతైన) నేషనల్ లిట్స్ 3 బ్యాండ్ ఆల్ వరల్డు కాంటి బహుమతి మోడల్ (రూపొందిన) ధర రు 270/- 3 వ బహుమతి : (750 లేక అంతైన) 3 బ్యాండ్ ఆల్ వరల్డు నేషనల్ (రూపొందిన) ధర రు. 250/-. 4 వ బహుమతి : (10) కిలో లైము పిపులు.

ఆఖరిపోస్టింగ్ తేదీ: 6-11-72 ఫలితం తేదీ: 8-11-72

బహుమతుల కొరకు 42 మొత్తముగల నమూనా

8	14	10	15
17	8	12	5
10	9	14	4
6	11	7	18

పోటీకి నిబంధనలు: (1) సాదా కాగితము ఉపయోగించాలి. (2) మా (రూపొందించిన) అమ్మకపు వృద్ధికి యీ పోటీ ఉద్దేశింపబడుతుంది (3) ఒకే కుటుంబం నుంచి ఒకటి కంటె ఎక్కువ ఎంట్రీలు పంపకూడదు (4) సవరణలు, దిద్దుబాటు అంగీకరింపబడవు (5) పరమోత్తమ తీర్మానము మేరకు నిర్ణయము న్యాయమైనది. ఇది ఒక ముఖ్యమైన పరిక్ష (6) ఎంట్రీలు సక్రమము అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో పటిపోల్చి ఖచ్చితముగా చూసిన దాపిదివ్వబడును. 3 లేక 4 బహుమతి నగదుగా యివ్వబడదు (7) మొదటి బహుమతి (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు తమగోసిన దానికి యివ్వబడును. ('A', (8) రెండవ బహుమతి: అఫిషియల్ సీల్డు సొల్యూషన్ ('B')లో సక్రమముగా వున్నదానికి 500 లేక అంతైన బహుమతులు యివ్వబడును. (9) మూడవ బహుమతి: 750 లేక అంతైన అఫిషియల్ సీల్డ్సు 'A' & 'B' లలో ఏ మరియలోనైనా సంఖ్యలో సమానముగా వున్నా దానికి ఇవ్వబడును. (10) నాల్గవ బహుమతి: (10) బహుమతి రెండు లేక అంతైన బహుమతులు పొందలేనివారు, లక్కీ డ్రాలో వారు పాల్గొనుటకు యివ్వబడును. (11) గెలుపొందినవారు ఎవరు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, పాకింగ్, రైలు చెల్లింపు వీరు చెల్లించాలి. రైలు చెల్లింపు అయిదుమైలు పంపుటకు ముందుగా తెలియపర్చబడును. (12) 3 మరియు 4 బహుమతులు పొందిన వారు కూడా పైన తెల్పిన విధులతో కూడి (రూపొందిన) ఖరీదులో పగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు, పరిక్షలకు లోబడి వుండాలి. (13) పరిక్షలు ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పంపుటకు 45 రి॥ స్టాంపులతో పంపవలయును. (14) మా చిరునామా ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయాలి. (15) కవరింగ్ లేక నిబంధనల కాపీ అవసరమైతే ఉపయోగించుకోండి. (16) ఎంట్రీలు ఎంట్రీలు (మొదటి బహుమతికి) ఒక దానికంటే ఎక్కువ వచ్చినట్లయితే బహుమతి వస్తువు వేలము పాటముగా ఎంచబడును. (17) బహుమతుల డిస్ట్రిబ్యూటర్ ఇండియన్ కంగ్రెస్సు పద్ధతి ప్రకారం అప్పుడుగా పరిగణించబడును. (18) ఎలిక్షను ప్రకటించిన 30 రోజుల తర్వాత—ఎంట్రీల విషయంలో క్లెయిములు ఎదురింపబడవు.

Director—Contest Department

SARASWATI AGENCIES, Post Box No. 2191, Delhi-7.

...పాడ బి, ...చిత్రానికి ...మం వినండి.

అక్టోబరు ... తంపెటహారు. ఆంధ్రప్రదేశ్ ...టర్ ట్యాడ్మింటన్ చాంపియన్ షిప్ టోర్నమెంట్సును రాష్ట్రబ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి లో వచ్చినెల తొమ్మిది నుంచి 12 వ తేదీవరకు నిర్వహించడానికి సన్నాహాలను చేసున్నారు.

ఈ నెల 23 తో ఎంట్రీలు చేరవలసిన తేదీ అయిపోతుంది.

ఎంట్రీలకు-అహ్మద్ హుస్సేన్, గౌరవ

ఆకాశవాణి

శనివారం, అక్టోబర్ 28

విజయవాడ

ఉ॥ 8.20 వి. నాగరత్నమ్మ-వీణ (తిరిగి మ॥ 2-10కి కూడా ఈ కార్యక్రమాన్ని వినవచ్చు) మ॥ 2.05 చెంబై వైద్యనాథ్ భాగవతార్, సా॥ 7.15 దాల్వాయి రంగనాథ మిశ్ర ప్రవచనం. 8-00 యువవాణి-"యూత్ ఈ-విడింగ్ ఎట్ ది పారిస్ సూదెంట్స్ వర్డ్ యింగ్ ఎట్ ఆంధ్ర యూనివర్శిటీ"-సమర్పణ: ఎ ప్రసన్నకుమార్. 8.15 "బొంగు దున్నాడు జాగ్రత్త"-నాటిక. రచన: పూపాటి సంపత్ కుమారాచార్య. 8-30 అఖిల భారత సంగీత కార్యక్రమం-కీర్తనలు ఉస్తాద్ అల్లాఉద్దీన్ ఖాన్ రికార్డింగ్‌నుంచి కొన్ని పట్టాలు.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 ఎస్. వెంకటరామన్. (తిరిగి మ॥ 1.30 కి కూడా) మ॥ 12.40 కార్మికుల కార్యక్రమంలో "అక్కుపు అప్పుతో ఇండ్లనిర్మాణం"పై సంభాషణ. సా॥ 5.45 నిహాద్. అక్కుడాబార్య లలితసంగీతం. 8-30 "ప్రాస్పెక్ట్స్ ఫర్ గ్రాండ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ ఇన్ తెలంగాణా" ప్రసంగం: వి. ఎల్. ఎన్. రేమశంకరం.

హైదరాబాద్—బి

ఉ॥ 6.40 ఈశ్వర్ అల్లా తేరేనాం-సి. టి. శ్రీనివాస్, ఎస్. ఆనంద్. కాయ్ మోహన్‌సింగ్ రగి. చోటే నవాబ్ మహమ్మద్ ఆజాద్ ఖాన్. 9-00 ఎస్. రాజం-పద్మిని మ॥ 2.00 ఎస్. రాయన్న: కారి నెట్. (తిరిగి రాత్రి 8.05, 9.30లకు కూడా) సా॥ 6.10 "రెండు రెళ్ళు ఆరు" నాటిక. రచన: గొల్లపూడి మారుతీరావు. సమర్పణ: హైదరాబాద్ డి. ఎం. ఆర్. లాస్ కల్చరల్ అసోసియేషన్. 7.40 సాహిత్య పరిషత్తు:

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-1. Editor: Narla Venkateswara Rao